నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
బుధవారం | 9 ఆగస్టు 2017 | విజయవాడ
సంపుటి 10 | సంచిక 280
పేజీలు 12+12+12 | వెల: రూ. 5.00
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ హేవళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్ష రుతువు, శ్రావణ మాసం, బహుళ, తిథి : విదియ రా. 11.52 నక్షత్రం : శతభిషం పూర్తి, వర్జ్యం మ. 12.42 నుంచి 2.21 వరకు
రాహుకాలం: మ. 12.00 నుంచి 1.30 వరకు; దుర్మహూర్తం: ఉ. 11.42 నుంచి 12.33 వరకు, సూర్యోదయం: ఉ. 6.01 గం; సూర్యాస్తమయం: సా. 6.42 గం.

గుజరాత్ రాజ్యసభ కౌంటింగ్ టెన్షన్



• కాంగ్రెస్ రెబల్ ఎమ్మెల్యేల ఓట్లు చెల్లవు • కీలక నిర్ణయాన్ని ప్రకటించిన ఎన్నికల కమిషన్ • అర్ధరాత్రి వరకూ హై డ్రామా • ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకున్న కాంగ్రెస్, బీజేపీ • అహ్మద్ పటేల్ గెలుపునకు అవకాశం • మంగళవారం సాయంత్రం 6 గంటలకు కాంగ్రెస్ ఫిర్యాదుతో నిలిచిపోయిన గుజరాత్ రాజ్యసభ ఎన్నికల కౌంటింగ్ • కాంగ్రెస్, బీజేపీ నేతల హడావుడి సమావేశాలు

11లో

కాస్త దూరంగా మసీదు

బాబ్రీ వివాదంపై సుప్రీంలో షియా బోర్డు కీలక వాదన

• ముస్లింలకు దక్కాల్సిన స్థలంలో సగ భాగం తమదేనన్న షియా బోర్డు • ఎన్నో సంవత్సరాల తరువాత కీలక దశకు చేరిన విచారణ • ఒకే చోట మసీదు, మందిరం ఉంటే భవిష్యత్తులోనూ ఇబ్బందులు వస్తాయన్న షియా బోర్డు న్యాయవాది • కేసు విచారణను 11కు వాయిదా వేసిన అత్యున్నత న్యాయస్థానం



11లో

తీరని ఆవేదనతోనే..

చంద్రబాబును అలా అన్నా : ఈసితో జగన్

• నంద్యాల సభలో చంద్రబాబును కాల్చి చంపాలని వ్యాఖ్యానించిన వైఎస్ఆర్‌సిపి అధినేత
• టిడీపీ ఫిర్యాదుతో నోటీసులు ఇచ్చిన ఎన్నికల కమిషన్ • వివరణ పంపిన వైఎస్ జగన్



అమరావతి, మేజర్‌న్యూస్ : నంద్యాల సభలో చంద్రబాబుపై తాను చేసిన వ్యాఖ్యలపై జగన్ ఈసీకి వివరణ ఇచ్చారు. కేవలం ఎన్నికల హామీలను చంద్రబాబు అమలు చేయనుందునే ఆవేదనతో అలా మాట్లాడాల్సివచ్చిందని వివరణ ఇచ్చారు. ఆ వ్యాఖ్యల్లో ఎలాంటి దురుద్దేశం లేదని స్పష్టం చేశారు. నంద్యాల ఎన్నికల ప్రచారసభలో సీఎం చంద్రబాబును నడిరోడ్డుపై కాల్చినా తప్పులేందంటూ జగన్ తీవ్ర విమర్శలు చేశారు. ఈ వ్యాఖ్యలపై రాష్ట్ర వ్యాప్తంగా పెనుదుమారం రేగింది. జగన్ వ్యాఖ్యలపై టీడీపీ నేతలు ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించారు. దీంతో తన వ్యాఖ్యలపై 48 గంటల్లోగా వివరణ ఇవ్వాలంటూ జగన్‌కు నోటీసులు పంపింది. ఈసీ ఆదేశం మేరకు మంగళవారం జగన్ వివరణ ఇచ్చారు.

చంద్రబాబుపై తాను చేసిన వ్యాఖ్యల్లో ఎలాంటి దురుద్దేశం లేదని అన్నారు. హామీల అమలులో చంద్రబాబు వైఫల్యం చెందారని, ఈ కారణం గానే మనస్తాపం చెంది చంద్రబాబుపై అలాంటి వ్యాఖ్యలు చేయాల్సి వచ్చిందన్నారు. రైతు రుణమాఫీ, డ్వాక్రా రుణాల మాఫీ, నిరుద్యోగ భృతి, స్వాతంత్ర్య వేడుకల్లో ఇచ్చిన హామీలు నేరవేర్చలేదన్నారు

జగన్‌ది ఉన్మాదం

2019 ఎన్నికల్లో వైసిపికి 30 సీట్లే : చంద్రబాబు

• తన పదవికి జగన్ ఎసరు తెస్తాడనే వైఎస్ హైదరాబాద్‌లో ఉండనివ్వలేదు • నంద్యాల ఉప ఎన్నికలో విజయం తథ్యం • పార్టీ కార్యకర్తలు సంయమనంతో ఉండాలి
• అమరావతిలో పత్రికా యాజమాన్యాలకు స్థలాలు • జర్నలిస్టులకు ట్రిపుల్ బెడ్‌రూమ్ గృహాలు • రాజధానితో పాటు జిల్లాల్లో విలేకర్లకూ స్థలాలు • సిఎం చంద్రబాబు

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం తథ్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ధీమా వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ నేతలతో మంగళవారం ఆయన టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు చేరువ చేసే బాధ్యత పార్టీ నేతలదేనని పేర్కొన్నారు. 2019 ఎన్నికలకు ప్రతి ఒక్కరూ ఇప్పట్నుంచే సమాయత్తం కావాలని సూచించారు. ప్రతిపక్ష నేతలు చేసే రెచ్చగొట్టే వ్యాఖ్యలకు కార్యకర్తలెవరూ స్పందించవద్దని. వారి సంగతి ప్రజలే చూసుకుంటారన్నారు. జగన్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడే ఉన్మాదిలా ప్రవర్తిస్తుంటే. అధికారంలోకి వస్తే ఎలా ఉంటాడో ప్రజలే బేరీజు వేసుకోవాలన్నారు. సీఎంను చెప్పుతో కొట్టాలి, నడిరోడ్డుపై కాల్చి చంపాలి, కలెక్టర్‌ను జైలుకు పంపిస్తా, పోలీస్ కమిషనర్ పింఛన్ ఆపేస్తా అంటూ వ్యాఖ్యలు చేయడం ఉన్మాదం కాక మరేమిటని

మిగతా 6లో





మా సహనం నశించింది : చైనా

• సహనానికి చివరి అంచు ఇదే
• ముందడుగేస్తే యుద్ధమే
• హెచ్చరించిన చైనా • 1962 యుద్ధానికి కారణం నెహ్రూ
• చైనా మీడియా హెచ్చరిక


బీజింగ్ : చైనాతో యుద్ధం వచ్చే అవకాశాలు ఎంత మాత్రమూ లేవని, ఆ దేశం మాటల దేశమే తప్ప చేతల దేశం కాదని భారత రక్షణ శాఖ అధికారి వ్యాఖ్యానించిన వేళ చైనా స్పందించింది. తాము సహనానికి చివరి అంచున ఉన్నామని, మరొక్క అడుగు ముందుకు వేస్తే జరిగేది యుద్ధమేనని హెచ్చరించింది. ఈ మేరకు చైనా అధికార 'గ్లోబల్ టైమ్స్' ఓ ప్రత్యేక కథనాన్ని ప్రచురిస్తూ, యుద్ధం వస్తే ఏమి జరుగుతుందో ఇండియాకు బాగా తెలుసునని వ్యాఖ్యానించింది. ఆర్థిక వ్యవస్థపరంగా ఇండియా చాలా బలహీనమైన

మిగతా 6లో

సూర్య వెబ్‌సైట్

అంతర్ రాష్ట్ర బదలీలకు లైన్ క్లియర్

మార్గదర్శకాలు విడుదల చేసిన ఏపీ, తెలంగాణ సీఎస్‌లు



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: ఉమ్మడి రాష్ట్రం విడిపోయి రెండు తెలుగు రాష్ట్రాలు ఏర్పడ్డ అనంతరం ఏపీ, తెలంగాణా ప్రాంతానికి చెందిన ఉద్యోగులు వేర్వేరు రాష్ట్రాల్లో పనిచేస్తున్నారు. దీంతో స్వరాష్ట్రానికి బదిలీ చేయాలంటూ గత మూడేళ్లుగా ప్రభుత్వాలకు మొరపెట్టుకుంటున్నారు. ఈ విషయంపై పలుమార్లు రెండు రాష్ట్ర ప్రభుత్వాల ప్రదాన కార్యదర్శులు సమావేశాలు నిర్వహించారు. ఏపీ తెలంగాణాల్లో అంతర్ రాష్ట్ర బదిలీలకు లైన్ క్లియర్ అయింది. దీనికి సంబంధించి మార్గదర్శకాలను ఏపీ, తెలంగాణ సీఎస్‌లు విడుదల చేశారు. స్థానిక జిల్లా, జోనల్, మల్టీ జోనల్, కేడర్ వారిగా బదిలీలు ఉంటాయని, స్థానికత ఆధారంగా స్పౌజ్ కేసుల్లో బదిలీలకు అవకాశాలు కల్పించారు. రెండు నెలల్లో ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వాలు భావించాయి.



'సదావర్తి' మళ్లీ వేలం

• ఉమ్మడి హైకోర్టు కీలక తీర్పు • వేలంలో కూడా ఆళ్ల రామకృష్ణారెడ్డి పాల్గొనవచ్చు • ఎవరు ఎక్కువ పాడుకుంటే వాళ్లకు భూములు • స్పష్టం చేసిన కోర్టు

6లో

10న ఢిల్లీకి కేసీఆర్

• ఉపరాష్ట్రపతిగా వెంకయ్య ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరు కానున్న ముఖ్యమంత్రి • 11న వెంకయ్య ప్రమాణం • అరుణ్ జైట్లీతో భేటీ కానున్న కేసీఆర్ • సాగునీటి ప్రాజెక్టులపై చర్చ?

సూర్య ఈ - పేపర్

చట్ట సభల్లో బీసీల బిల్లు

• బీసీలకు రిజర్వేషన్లకై కృషి చేస్తాం
• ఇద్దరు కేంద్ర మంత్రుల వెల్లడి
• నాలుగు రోజులుగా అఖిల భారత బీసీ సంక్షేమ సంఘం ఆందోళనలు
• నిరసనకారులతో మాట్లాడిన బండారు దత్తాత్రేయ, రాందాస్ అథావలే • రిజర్వేషన్లు కల్పించేందుకు యూపీఏ కృషి చేస్తోంది • బండారు దత్తాత్రేయ వెల్లడి



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి : చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలంటూ గత నాలుగు రోజులుగా ఢిల్లీలో అఖిలభారత బీసీ సంక్షేమ సంఘం నిరసనలు, ఆందోళనలు కొనసాగిస్తున్నది. ఇందులో భాగంగా మంగళవారంనాడు బీసీ సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు ర్యాగ కృష్ణయ్య ఆధ్వర్యంలో ఏపీ భవన్‌లో అంబేద్కర్ ఆడిటోరియంలో జరిగిన బీసీల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్ర మంత్రులు బండారు దత్తాత్రేయ, రాందాస్ ఆలవాలే పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలకు చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్లు కృషిచేస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ మాట్లాడుతూ బీసీల అభివృద్ధికి ప్రధాన మంత్రి చర్యలు తీసుకుంటుంటే ప్రతిపక్షాలు అడ్డుతగులుతున్నాయని విమర్శించారు. జాతీయ బీసీ కమిషన్‌కు రాజ్యాంగబద్ధమైన హోదాకల్పిస్తే రాజ్యసభలో కాంగ్రెస్‌పార్టీ అడ్డుతగిలి

మిగతా 6లో

అంతే ఇంతే!



వామ్మో ఓటేయలేదన్న ఆవేదనతో నన్ను కాల్చేస్తాడేమో!

కంభంపాటికి ప్రమోషన్?

• కేంద్ర కేబినెట్‌లోకి హరిబాబు ?
• కేంద్రప్రభుత్వ పథకాల ఆమలుపై దృష్టి
• ప్రజల్లోకి సమర్థంగా తీసుకు వెళ్లగలరనే వాదన
• ఏపీకి విస్తరణలో బెర్త్ దక్కుతుందని విశ్వాసం
• ఉత్తరాంధ్ర నుంచే భర్తీ చేసే అవకాశం
• ఏపీలో సొంతంగా పోటీ చేయాలన్న ఆలోచన
• 2019 ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా అడుగులు

అమరావతి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్‌కు మరో కేంద్ర మంత్రి పదవి దక్కే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్న ముప్పవరపు వెంకయ్య నాయుడు ప్రస్తుతం ఉప రాష్ట్రపతిగా ఎన్నికవడంతో పాటు కొన్ని మంత్రి పదవులను భర్తీ చేయాలని ప్రధాని నరేంద్ర మోడీ భావిస్తున్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ నుంచి అశోక్ గజపతిరాజు, సుజనా చౌదరి ఇద్దరూ కేంద్ర మంత్రివర్గంలో ఉండగా కొత్తగా మరో మంత్రి పదవి



ఇచ్చేందుకు ప్రధాని కూడా సుముఖంగా ఉన్నట్లు సమాచారం. దీంతో ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా ఉన్న కంభంపాటి హరిబాబుకు ఆ పదవి దక్కవచ్చని అంటున్నారు. త్వరలో కేంద్ర మంత్రివర్గ విస్తరణ జరగబోతోంది. ఈసారి ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ నుంచి ఒకరికి బెర్తు లభిస్తుందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ఆ అర్హత పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు కంభంపాటి హరిబాబుకే ఉందని పార్టీ శ్రేణులు అభిప్రాయపడుతున్నాయి. కేంద్ర మంత్రివర్గంలో మూడు సీట్లు ఖాళీ అయ్యాయి. రక్షణ శాఖ మంత్రిగా వ్యవహరించిన మనోహర్ పరీకర్ గోవా ముఖ్యమంత్రిగా వెళ్లారు. పర్యావరణ శాఖా మంత్రిగా పనిచేసిన అనిల్ మాధవ్‌దేవ్ అకాల మరణం చెందారు. పట్టణాభివృద్ధి శాఖా మంత్రి వెంకయ్యనాయుడు ఉప రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు. వెంకయ్య నాయుడు నాలుగు శాఖలు నిర్వహించారు. ఇప్పుడు వాటిని విభజించి పలు వురికి కేటాయించే అవకాశం వుంది. కేంద్ర మంత్రి వర్గంలో ఉత్తరాది వారే అధికంగా వున్నారు. కొత్తగా అక్కడి వారినే తీసుకునే అవకాశాలు లేవని పార్టీ శ్రేణులు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో

మిగతా 6లో

వెంకయ్యకు సన్మానం

స్వగ్రామం చవటపాలెంలో సత్కారం



నెల్లూరు, సూర్య ప్రధాన ప్రతినిధి: ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన ముప్పవరపు వెంకయ్యనాయుడుకు స్వగ్రామైన నెల్లూరు జిల్లా చవటపాలెంలో మంగళవారం ఆత్మీయ సత్కారం జరిగింది. వెంకయ్య నాయుడును సత్కరించిన

మిగతా 6లో

ఉద్యమ వ్యూహాలకు స్ఫూర్తినిచ్చే క్విట్ ఇండియా ఉద్యమం

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : దేశ స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో క్విట్ ఇండియా ఉద్యమం పతాక సన్నివేశమని, జాతికి స్ఫూర్తినిచ్చిన ఉజ్వల ఘటమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారాచంద్ర బాబు నాయుడు అన్నారు. మహాత్ముని పిలుపుతో 1942 ఆగస్టు 9న క్విట్ ఇండియా ఉద్యమం ఆరంభమైందని, నాయకులు జైళ్లలో ఉన్నా ఉద్యమాన్ని ప్రజలే ముందుకుతీసుకెళ్లారని ముఖ్యమంత్రి అన్నారు. శత్రువు పద్మవ్యూహంలో చిక్కుకున్నప్పుడు డిమాండ్ సాధనకు ఒత్తిడి పెంచాలన్న వ్యూహాన్ని మహాత్ముడు అనుసరించారని, అందుకు నిదర్శనమే క్విట్ ఇండియా ఉద్యమమని ముఖ్యమంత్రి చంద్రబాబు అభివర్ణించారు. 1939 రెండో ప్రపంచ యుద్ధ నేపథ్యంలో గవర్నర్ జనరల్ లిన్‌లితిగో మన అనుమతి లేకుండా భారత్ యుద్ధంలో పాల్గొంటుందంటూ ప్రకటించడంతో దేశం యావత్తు ఆగ్రహంతో రగిలిపోయిందని గుర్తు చేశారు. చావో, రేవో అంటూ మహాత్ముడిచ్చిన పిలుపుతో దేశంలో ఉద్యమాలు వెల్లువెత్తి బ్రిటిష్ వాళ్లు గడగడలాడారని, స్వాతంత్ర్యం ఇస్తామంటూ రాయబారాలు పంపారని చెప్పారు. ఆగ్నేయ ఆసియాలో యూరోపియన్ శక్తుల ఓటమి బ్రిటన్ ప్రతిష్ఠ మసకబారిందన్నారు.అదే సమయంలో బెంగాల్ మహా కరవుతో దేశంలో ఆహారధాన్యాల కొరత ఏర్పడిందన్నారు. దేశం అప్పుడిప్పుడే కోలుకోదన్న తరుణంలో మహాత్మాగాంధీ బ్రిటిష్ వాళ్లు దేశం వదలి పెట్టి వెళ్లాలని ఆగస్టు 8న డూ ఆర్ డై అంటూ ముంబైలో పిలుపునిచ్చారన్నారు.



అధికార పార్టీ మెడకు నేరెళ్ల ఘటన

- పోలీసుల అత్యుత్సాహమే కారణం
- అనుమానితులపై కేసులు నమోదు చేసి ఉంటే సరిపోయేది
- కానీ థర్డ్ డిగ్రీ ప్రయోగించి కుళ్లబొడిచారు
- దళితులకు దన్నుగా నిలిచిన విపక్షాలు
- ఆత్మరక్షణలో అధికార పార్టీ నాయకత్వం

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : నేరెళ్ల ఘటన అధికారపార్టీని ఆత్మరక్షణలో పడేసింది. అధికార టీఆర్‌ఎస్‌ను ఇరుకున పెట్టేందుకు ప్రతిపక్షాలకు ఈఘటన బలమైన ఆయుధంగా మారింది. నేరెళ్ల ఘటనతో ఇప్పటికే ఉక్కిరి, బిక్కిరవుతున్న అధికారపార్టీ నాయకత్వాన్ని చావుదెబ్బతీసేందుకు పథకరచన చేస్తున్నాయి. నేరెళ్లలో దళితులపై పోలీసులు థర్డ్‌డిగ్రీ ప్రయోగించిన వైనాన్ని కాంగ్రెస్ ఎంపీలు జాతీయ మానవహక్కుల కమిషన్ దృష్టికి తీసుకువెళ్లారు. కాంగ్రెస్ ఎంపీల ఫిర్యాదుపై జాతీయ మానవహక్కుల కమిషన్ వెంటనే స్పందించింది. నేరెళ్లకు ఒక బృందాన్ని పంపించి, దళితులపై జరిగిన దాడుల గురించి ఆరాతీస్తామని కమిషన్ చైర్మన్ దత్తు, కాంగ్రెస్ ఎంపీలకు హామీ ఇచ్చారు. సిరిసిల్ల రాజన్న జిల్లా నేరెళ్లలో ఇటీవల చోటు చేసుకున్న లారీ దహనఘటనలో పోలీసులు అనుమానితులుగా దళితులు, బీసీ యువకులను అదుపులోకి తీసుకున్నారు. వారిపై లారీ దహన ఘటనకు సంబంధించిన కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపర్చి ఉంటే అసలు సమస్యే ఉండేది కాదు. కానీ స్థానిక పోలీసులు అత్యుత్సాహాన్ని ప్రదర్శించారు. దళిత, బీసీ యువకులపై థర్డ్‌డిగ్రీ ప్రయోగించి కుళ్లబొడిచారు. దళిత యువకులపై పోలీసులు థర్డ్‌డిగ్రీ ప్రయోగించిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చినప్పటికీ, ప్రతిపక్షాలు వేగంగా స్పందించాయి. ముఖ్యమంగా ప్రధానప్రతిపక్షమైన కాంగ్రెస్‌పార్టీ నాయకత్వం, నేరెళ్ల బాధితులకు తొలుత దన్నుగా నిలిచింది. ఛలో సిరిసిల్ల కార్యక్రమం పేరుతో నేరెళ్ల దళితులపై జరిగిన అమానుషదాడిని ఎలుగెత్తి చాటే ప్రయత్నాన్ని చేసింది.

కాంగ్రెస్ దూకుడును చూసి బీజేపీ, టీడీపీలు సైతం నేరెళ్ల బాధితులకు తాము అండగా ఉన్నామంటూ బస్సుయాత్ర చేశాయి. బాధిత దళితుల కుటుంబాలకు దన్నుగా విపక్షాలన్నీ నేరెళ్లకు చేరుకుని వారిని పరామర్శించి, టీఆర్‌ఎస్ ప్రభుత్వ వైఖరిని తూర్పారబట్టాయి. దీంతో ఆత్మరక్షణలో పడిన అధికారపార్టీ నాయకత్వం, నేరెళ్లలో అసలేమి జరిగిందో ప్రజలకు వివరించాలంటూ మంత్రులకు, పార్టీ ప్రజాప్రతినిధులకు మార్గనిర్దేశం చేసింది. మంత్రులు, అధికార పార్టీ ప్రజాప్రతినిధులు మీడియా ముందుకు వచ్చి నేరెళ్ల ఘటనను ప్రజలకు వివరించే ప్రయత్నాన్ని చేశారు. నేరెళ్లలో లారీ ప్రమాదంలో ఒక దళిత వ్యక్తి మృతి చెందిన విషయం వాస్తవమే అయినప్పటికీ, కొంతమంది యువకులు చట్టాన్ని చేతుల్లోకి తీసుకునేవిధంగా లారీ దహనానికి పాల్పడడంతో పాటు, గ్రామంలోకి ఫైరింజన్‌రాకుండా అడ్డుకున్నారని అధికారపార్టీ నేతలు వివరించారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకున్న వారిపై పోలీసులు కేసులు నమోదు చేసి



కోర్టుకు తరలించి ఉంటే అసలు సమస్యే వచ్చి ఉండేది కాదన్న విషయాన్ని వారు పరోక్షంగా అంగీకరించారు. కానీ పోలీసులిక్కడే ఇసుకమాఫియా మెప్పు కోసం ప్రయత్నించారని విపక్షాలు విమర్శిస్తున్నాయి. లారీ దహనఘటనలో అనుమానితులుగా దళిత, బీసీ యువకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు థర్డ్‌డిగ్రీ ప్రయోగించడమే కాకుండా, ఈవిషయాన్ని ఎవరికైన చెబితే బ్రోతల్ కేసులు పెడుతామంటూ వారి కుటుంబసభ్యులను బెదిరించడాన్ని తప్పుపడుతున్నారు. ఇదెక్కడి ప్రజాస్వామ్యమని విపక్ష నేతలు ప్రశ్నిస్తున్నారు. ఒక చిన్న ఘటనలో పోలీసులు ప్రదర్శించిన అత్యుత్సాహం అధికారపార్టీ మెడకు చుట్టుకుంది.

పొన్నం దీక్షభగ్నం రాష్ట్రంలో నిర్బంధకాండకు నిదర్శనం



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః కరీంనగర్ మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రజాస్వామ్య పద్ధతిలో గత నాలుగు రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ దీక్షను పోలీసులు భగ్నం చేయడం, రాష్ట్రంలో కొనసాగుతున్న నిర్బంద కాండకు నిదర్శనమని టీ-పీసీసీ అధ్యక్షులు ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. ప్రజల న్యాయమైన డిమాండ్ కోసం, ముఖ్యమంత్రి గతంలో ప్రకటించిన విధంగా మెడికల్ కాలేజీని ఏర్పాటు చేయాలని పొన్నం ప్రభాకర్ అమరణ దీక్ష చేస్తున్నారన్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రశ్నిస్తుంటే అంరెస్టు చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. సిరిసిల్లలో పోలీసుల దాష్టికానికి బలైన దళిత కుటుంబాలను పరామర్శించి వారికి భరోసా కల్పించేందుకు లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్ వస్తే ఆమె సభకు అనుమతి ఇవ్వకుండా వేలాదిమంది పోలీసులతో నిర్బందం అమలు చేశారన్న ఆయన, ఇప్పుడేమో పొన్నం ప్రభాకర్ దీక్షచేసేందుకు అనుమతి అడిగితే నిరాకరించారన్నారు. తన మద్దతుదారులతో కలిసి ఆయన తన ఇంటి వద్ద దీక్ష చేస్తుంటే బలవంతంగా అరెస్టు చేసి దీక్ష భగ్నం చేయడం ఈ ప్రభుత్వ నిర్బందకాండకు పరాకాష్టని ఉత్తమ్ విమర్శించారు. ప్రభుత్వం మెడికల్ కాలేజీ విషయంలో ఎలాంటి వివరణ ఇవ్వకుండా, ప్రజలకు హామీ ఇవ్వకుండా ఎలా అరెస్టు చేస్తారని ప్రశ్నించారు. తెలంగాణలో ప్రజాస్వామ్యం లేకుండా పోయిందని, కేవలం నిర్బంధమే కొనసాగుతుందని ఆయన విమర్శించారు. పోలీసుల చేత పాలన సాగిస్తున్నారని గతంలో ఎన్నడు లేనంతగా రాష్ట్రంలో నిర్బంధం కొనసాగు తుందని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి ప్రగతిభవన్‌లో, ఫాంహౌజ్‌లో ఉంటున్నారని, ప్రజల మధ్యకు రావడం లేదని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో పోలీసులు రాజ్యమేలుతున్నారని ఆయన ఆరోపించారు.

మా అభ్యంతరాలను కేంద్రం పట్టించుకోలేదు

మంత్రి ఈటల రాజేందర్



నిజామాబాద్: జీఎస్టీ హక్కులు హరించకుండా చూడాలని జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో చెప్పినప్పటికీ కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదని తెలంగాణ ఆర్థికశాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. నిజామాబాద్‌లోని ఆర్ అండ్ బీ అతిథిగృహంలో మంగళవారం ఉదయం ఆయన మీడియాతో మాట్లాడారు. సంక్షేమ కార్యక్రమాలకు ఆటంకం లేకుండా ఉండాలని, పేదలపై పన్ను భారం లేకుండా చూడాలనిదాదావు 33 అంశాలపై ఇచ్చిన అభ్యంతరాలను కేంద్రం పట్టించుకోలేదన్నారు. రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగితే సహించేది లేదని... ప్రాజెక్టులపై పన్ను 5శాతానికి తగ్గించకుంటే న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు.

కోటి ఎకరాలకి నీరు కోసం భగీరథ ప్రయత్నం: పోచారం

లక్షా యాభై వేల కోట్ల రూపాయలతో రాష్ట్రంలో కోటి ఎకరాలకు నీరందించటానికి సీఎం కేసీఆర్ భగీరథ ప్రయత్నం చేస్తున్నారని మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాల హయాంలో ఈ కార్యక్రమాలు చేసి ఉంటే రాష్ట్రంలో అసలు కరువు, ఆత్మహత్యలు ఉండేవి కావన్నారు. బోధన్ నియోజకవర్గ టీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో మంత్రి పోచారం మాట్లాడుతూ..భవిష్యత్ తరాల కోసమే సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం జరుగుతున్నదని వెల్లడించారు. జెండా పట్టుకుని, బండెనక బండి కట్టుకొని పోచంపాడు బహిరంగ సభకు భారీ ఎత్తున రైతులు తరలిరావాలని పిలుపునిచ్చారు. రైతులు కాలు మీద కాలు వేసుకొని పొలం దగ్గర కూర్చుంటే నీళ్లు వచ్చే విదంగా ప్రాజెక్టుల నిర్మాణం సాగుతున్నదన్నారు. ప్రపంచంలోనే మొదటి సాగు నీటి ప్రాజెక్టు నిజాంసాగర్ అని పోచారం తెలిపారు. 1932లో నిజాం ప్రభుత్వం మంజీరా నదిపై నిజాంసాగర్ ప్రాజెక్టు నిర్మించింది. ఏటా రెండు పంటలుపుష్కలంగా పండేవి. నేడు నిజాంసాగర్ ప్రాజెక్టు క్రింద రైతుల పరిస్థితి అధోగతి అయింది. 1976 లో సింగూర్ ప్రాజెక్టు కట్టినప్పుడు నిజాంసాగర్ ఆయకట్టు రైతుల ప్రయోజనాలను నాటి కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. ఆ తర్వాత మంజీర నదిపై ఎగువ రాష్ట్రాలు 40 ప్రాజెక్టులు నిర్మించాయి. వర్షాలు బాగా కురిసి వరదలు వస్తే తప్ప నిజాంసాగర్ ప్రాజెక్టులోకి నీళ్ళు వచ్చే పరిస్థితి లేదని పోచారం అన్నారు. గత ప్రభుత్వాల హయాంలో రూ. 9వేల కోట్లతో ప్రాణహిత-చెవేళ్ళ ప్రాజెక్టు ప్రారంభించారు. రూ. 8 వేల కోట్లు ఖర్చయింది, కాంట్రాక్టర్ల జేబులు నిండాయి, కానీ ఎకరానికి కూడా నీళ్ళు పారలేదన్నారు. నీళ్ళు లేని ప్రాంతంలో ప్రాజెక్టు డిజైన్ చేశారు. తెలంగాణ వచ్చాక సీఎం కేసీఆర్ హెలికాప్టర్ల ద్వారా సర్వే చేయించి నీళ్ళు పుష్కలంగా లభించే ప్రాణహిత నది ద్వారా నీటిని మళ్లించి తెలంగాణను సస్యశ్యామలం చేయడానికి ప్రాజెక్టులను రీడిజైన్ చేశారని పోచారం అన్నారు. రూ.వేల కోట్లతో ప్రాజెక్టు పనులను ప్రారంబించి నిత్యం పర్యవేక్షణ ద్వారా శరవేగంగా పనులు జరిపిస్తున్నారని పోచారం వెల్లడించారు. మల్లన్నసాగర్ నుండి గోదావరి జలాలు హల్దీ వాగు ద్వారా మళ్లించి నిజాంసాగర్ ఆయకట్టులోని ప్రతీ ఎకరాకు ఏటా రెండు పంటలకు నీరందిస్తామని పోచారం తెలిపారు. ఈ కార్యక్రమంలో పోచారంతోపాటు మంత్రి ఈటల రాజేందర్, ఎమ్మెల్యే షకీల్, జెడ్పీ చైర్మన్ ధఫేదార్ రాజు, ఎమ్మెల్సీ విజీ గౌడ, డీసీసీబీ ఛైర్మన్ గంగాధర్ పట్వారీ తదితరులు పాల్గొన్నారు. పనులు తుదిదశకు చేరుకున్నాయి.

మహానీయులపై కులం ముద్ర సరికాదు : పవన్ కల్యాణ్



విజయవాడ, మేజర్‌న్యూస్ః దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన నేతలపై కుల ముద్ర వేయడం మానుకోవాలని రాజకీయ నేతలకు జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ హితవు పలికారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కులాలపై చాలా ఘాటుగా స్పందించారు. కులపిచ్చి నేతలపై విరుచుకుపడ్డారు. ఈ దేశ స్వాతంత్ర్యానికి కారకులు మహాత్మాగాంధీ వైశ్య కులస్తుడని, గిరిజనులతో కలిసి పోరాడిన అల్లూరి సీతారామరాజు క్షత్రియ కులస్తుడని, ఇక అంబేద్కర్‌ను అయితే ఓ సామాజిక వర్గానికి నేత అని చాలా మంది రాజకీయనేతలు మాట్లాడడం చాలా దారుణమన్నారు. వారు తమ ఆలోచన విధానం మార్చుకోవాలని అన్నారు. గరగపర్రు సంఘటనే తీసుకుంటే నేతలలోని ఈ రకమైన ఆలోచనలు వెల్లువెత్తుతున్నప్పుడు సామాన్యులు ఎంత? అమాయకులైన వారి ఆలోచనలను కలుషితం చేస్తోంది రాజకీయ నేతలేనని పవన్ దుయ్యబట్టారు. ఇటీవల భీమవరంలో తన కటౌట్లను కొందరు కావాలనే ధ్వంసం చేశారని, ఆ సమయంలో తాను అక్కడికి వెళ్లి ఉంటే ఆ అంశం ఖచ్చితంగా కులం మలుపు తిరిగేదని, అలా తిప్పడానికి, రెచ్చగొట్టదానికే కొందరు ఇలా చేశారని పవన్ విశ్లేషించారు. రాజకీయ నేతలు తమ ఆలోచనలలో సంస్కారయుతమైన ఆధునిక ధోరణి అలవర్చుకోకపోతే ఇలాంటి సంఘటనలే జరుగుతాయని, మనసులో నుంచి కులం అనే ఫీలింగ్‌ను తుడిచిపెట్టాలని పవన్ పిలువు ఇచ్చారు.

మంత్రి కేటీఆర్‌కు మరో అంతర్జాతీయ ఆహ్వానం

- యూఎస్ ఇండియా బిజినెస్ కౌన్సిల్
- సారథ్యంలోని గ్లోబల్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ సమ్మిట్‌లో పాల్గొనండి
- సెప్టెంబర్ 12న వాషింగ్టన్ డీసీలో జరగనున్న సదస్సు

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కే తారకరామారావుకు మరో ప్రత్యేక ఆహ్వానం అందింది. యూఎస్ ఇండియా బిజినెస్ కౌన్సిల్ సారథ్యంలోని గ్లోబల్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ సమ్మిట్‌లో ప్రసంగించాలని మంత్రి కేటీఆర్‌ను నిర్వాహకులు కోరారు.

ఈ ఏడాది సెప్టెంబర్ 12న అమెరికాలోని వాషింగ్టన్ డీసీలో ఈ సదస్సు జరగనుంది. ఈ సమ్మిట్‌లో ప్రసంగించాలని కోరుతూ యూఎస్ ఇండియా బిజినెస్ కౌన్సిల్ లీగల్ పాలసీ కౌన్సిల్ ఉపాధ్యక్షులు ఎమి హరియాని మంత్రి కేటీఆర్‌కు ఆహ్వానం పంపించారు.అమెరికాతో సహా భారతదేశానికి చెందిన అత్యున్నత స్థానంలోని వ్యక్తులు పాల్గొని ప్రసంగించడంతో పాటుగా బృంద చర్చల్లో పాల్గొని అమెరికా-భారతదేశాల మధ్య వాణిజ్యం మెరుగుపడే అంశాలపై చర్చించనున్నారు.

రెండు దేశాల వ్యాపారాలను ప్రభావితం చేసే ఈ అత్యున్నత స్థాయి సమావేశంలో మీ అభిప్రాయాలను తెలుసుకోవాలని భావిస్తున్నాం. ఈ సమావేశంలో అమెరికా ప్రభుత్వ కార్యదర్శి రెక్స్ టిల్లర్‌సన్, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూతురు ఇవాంకా ట్రంప్ కూడా ప్రసంగించనున్నారని నిర్వహకులు పేర్కొన్నారు. తమ ఆహ్వానాన్ని గౌరవించి ఈ సమ్మిట్‌కు హాజరవుతారని భావిస్తున్నట్లు నిర్వాహకులు విశ్వాసం వ్యక్తం చేశారు.



ధరలు కొండెక్కుతుంటే బాబుకు పట్టదా?

ఎన్.రఘువీరారెడ్డి



విజయవాడ, మేజర్‌న్యూస్ః రాజధాని ప్రాంతమైన విజయవాడలో రైతు బజార్లను ఏపీ పీసీసీ అధ్యక్షులు ఎన్.రఘువీరారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కూరగాయల ధరల గురించి ఆరా తీశారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నాణ్యత లేని కూరగాయలను రైతు బజార్లలో విక్రయిస్తున్నా ప్రభుత్వం, అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. రైతుబజార్లలో కనీస సౌకర్యాలు లేకున్నా లాభాలు వస్తున్నాయని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. కూరగాయల ధరలు కొండెక్కుతుంటే వాటిని నియంత్రించాలన్న ఊసే చంద్రబాబుకు పట్టడం లేదన్నారు. ఉల్లి, టమాటా ధరలు సామాన్యులకు అందుబాటులో లేవన్నారు. మహారాష్ట్ర, కర్నూలులో ఉల్లి బాగా ఉన్నా ఇక్కడ్ ఎందుకు సరఫరా లేదని ప్రశ్నించారు. దళారీలతో ప్రభుత్వం చేతులు కలిపి రైతుబజార్లను నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. స్వచ్ఛ భారత్ అనే ప్రతి ఒక్కరూ రైతుబజారుకు వస్తే ఇక్కడి పరిస్థితి అర్థం అవుతుందన్నారు. రైతుబజార్ లో తాగునీరు, మరుగుదొడ్లు లేక స్టాళ్ళ యజమానులు, వినియోగదారులు అల్లాడిపో తున్నారన్నారు. రైతుల కన్నా బినామీలే ఎక్కువగా ఉన్నారని, బినామీలను నియంత్రించకపోవడం దారుణమని అన్నారు.

2019 ఎన్నికల్లో పార్టీల రథసారథులెవ్వరు?

- టీడీపీకి చంద్రబాబు, నారా లోకేష్ ?
- వైసీపీకి జగనే అన్నీ
- రంగంలోకి జగన్ తల్లి, చెల్లి ?
- ఏపీ కాంగ్రెస్‌కు ఎన్. రఘువీరారెడ్డి లేక పోతే నాదెండ్లానా ?
- హరిబాబు కేంద్ర కేబినెట్‌లోకి వెళ్లితే బీజేపీ రథసారథి సోము వీర్రాజా ?
- జనసేనకు పవన్
- వామపక్షాలకు ఇప్పడున్న కార్యదర్శులే రథసారథులవుతారా ?

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః వచ్చే 2019 సాధారణ ఎన్నికల్లో అన్ని పార్టీలు తమ భవిత్వాన్ని పరీక్షించుకొంటున్న నేపథ్యంలో ఈ ఎన్నికల్లో పార్టీలను విజయపథంలో నడిపించే రథసారథులు ఎవరు అన్న చర్చ కూడా అంతే కీలకంగా మారుతోంది. వచ్చే ఎన్నికల్లో అన్ని పార్టీలకు గెలిచే గెలుపు గుర్రాలు ఎంత ముఖ్యమో పార్టీని విజయపథంలో నడిపించేందుకు పార్టీ రథసారథి అంతే ముఖ్యం. ఈ నేపథ్యంలో ఎవరి నాయకత్వంలో ఆయా పార్టీలకు ఉన్న భవిష్యత్తు ఎంతా...? ఈ రథసారథుల ఎంపికలో ఆయా పార్టీల అధినాయకత్వాల వైఖరి ఎలా ఉందన్నది ప్రస్తుతం చర్చాంశనీయంగా మారుతోంది. ప్రాంతీయ పార్టీలకు ఈ సమస్య పెద్దగా లేకపోయినా జాతీయ పార్టీలుగా ఉన్న పార్టీలకు మాత్రం ఎన్నికల రథసారథుల అంశం కీలకంగా మారింది. ఇప్పటినుంచే ఈ రథసారథుల ఎంపికపై జాతీయ పార్టీలు సమాలోచనలు చేస్తుంటే ప్రాంతీయ పార్టీలకు ఇప్పటికే ఉన్న అధ్యక్షులతోపాటు పార్టీలో నెంబర్ టూగా ఉన్న వారు చేదోడు వాదోడు రథసారథులుగా మారే అవకాశముందని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ రథసారథి వస్తే ఆయా పార్టీలకు ఎంతటి ఆదరణ ప్రజల్లో లభిస్తుంది, ప్రజల్లో పార్టీని వారు ఎలా తీసుకెళ్తారు అన్న చర్చ ప్రస్తుతం కొనసాగుతోంది. గత ఎన్నికల్లో సర్వం కోల్పోయిన కాంగ్రెస్‌తోపాటు వామపక్ష పార్టీలు ఈ సారి చట్టసభల్లో కాలు మోపేందుకు పకడ్బందీ కార్యాచరణతో ముందుకెళ్తున్నారు. ఇందుకోసం ఇప్పటికే ప్రజా సమస్యలపై ఆందోళనలకు దిగుతున్న ఆయా పార్టీలు తమ ఎన్నికల రథసారథులను ఎంపిక చేసుకొనే ప్రక్రియలోనూ తలమునకలయ్యాయి.



కౌన్‌బనేగా రథసారథి....?

వచ్చే 2019 సాధారణ ఎన్నికల్లో రాష్ట్రంలోని పార్టీలకు ఎవరు రథసారథులు అవుతారు అన్నది ప్రస్తుతం ప్రాముఖ్యతను సంతరించుకొంటోంది. రాష్ట్రంలో అధికార పార్టీగా ఉన్న టీడీపీకి ఇప్పటికీ చంద్రబాబు నాయుడే ప్రధాన ఆకర్షణ. ఆయన తరువాత నెంబర్ టూగా ఆయన తనయుడు నారా లోకేష్ ఉన్నా ఆయన ఇప్పుడిప్పుడే పూర్తిస్థాయిలో నాయకత్వ బాధ్యతలు తీసుకొనే అవకాశాలు కనిపించడంలేదని ఆ పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. కానీ చంద్రబాబుకు ఆయన సహాయ రథసారథిగా మాత్రం జనంలోకి దూసుకెళ్లే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని చెబుతున్నారు. ప్రస్తుతం పాలన వ్యవహారాలలో చంద్రబాబు పూర్తి దృష్టిసారిస్తుంటే పార్టీ వ్యవహారాలపై నారా లోకేష్ పట్టుసాధించే క్రమంలో ఉన్నారని టీడీపీ వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే ఈ పట్టుసాధించే ప్రక్రియలో నారా లోకేష్ ముందుకెళ్తున్నా వచ్చే ఎన్నికలకు రథసారథిగా వ్యవహరించేందుకు అవకాశాలు లేకపోవచ్చుని, చంద్రబాబు నాయుడే వచ్చే ఎన్నికల్లోనూ ప్రధాన రథసారథి అని ఆ పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో ఆదరణ వచ్చిందంటేనే వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అన్నది ఆ పార్టీ నేతలు గుర్తుచేస్తున్నారు. గతంలోను ఇప్పుడు, ఎన్నికల నాటికి కూడా వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డియే తమ పార్టీ రథసారథి అని ఆ పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే ప్రచార బాధ్యతలు జగన్మోహన్‌రెడ్డి తల్లి విజయమ్మ, చెల్లెలు షర్మిళ కూడా భుజాన వేసుకొనే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని ఆ పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. జగన్ తరువాత ఆదరణ ఉన్న విజయమ్మ, షర్మిళకు సైతం ఎన్నికల ప్రచారం సంమయంలో తగిన గుర్తింపు ఉంటుందని వారు చెబుతున్నారు. ఇక హస్తం పార్టీ విషయానికి వస్తే ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఎన్.రఘువీరారెడ్డి నాయకత్వంపై ఏఐసిసి నాయకత్వం సంతృప్తిగా ఉన్నట్లు సమాచారం. వాస్తవానికి ఏపీ పీసీసీ అధ్యక్షుడిగా ఎన్.రఘువీరారెడ్డి రెండేళ్ల పదవీ కాలం పూర్తయినా ఆయనే అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. కొత్తగా రాష్ట్రాల అధ్యక్షుల ఎంపిక ప్రక్రియను కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం చేపట్టలేదు. అయితే ప్రస్తుతం ఎన్.రఘువీరారెడ్డి నాయకత్వంపై ఏఐసిసి సంతృప్తితో ఉన్నా వచ్చే ఎన్నికల నాటికి ఆయనే ఎన్నికల రథసారథిగా కొనసాగుతారా లేదా అన్నది ఉత్కంఠగా మారింది. ఏఐసీసీ అధ్యక్షురాలిగా తిరిగి సోనియాగాంధీయే కొనసాగితే వచ్చే ఎన్నికల్లో ఏపీలో కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల రథసారథిగా ఎన్.రఘువీరారెడ్డియే కొనసాగే అవకాశముంటుందని సమాచారం. అలా కాకుండా రాహుల్‌గాంధీ ఏఐసీసీ పగ్గాలు చేపడితే మాత్రం ఏపీ కాంగ్రెస్ ఎన్నికల రథసారథి మారే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని తెలుస్తోంది. ఇదే జరిగితే కాంగ్రెస్ పార్టీ హయాంలో స్పీకర్‌గా పనిచేసిన వ్యక్తిగానీ లేక కిరణ్‌కుమార్‌రెడ్డి మంత్రివర్గంలో మంత్రిగా కొనసాగిన దళిత నేత గాని ఎన్నికల రథసారథి అయ్యే అవకాశాలు ఉన్నాయని సమాచారం. ఇక జనసేన పార్టీ తరపున పవన్ కళ్యాణ్ ప్రధాన రథసారథిగా ఉంటారన్న దానికి మరో సందేహం అక్కర్లేదని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. మరోవైపు బీజేపీ విషయానికి వస్తే ప్రస్తుతం ఏపీ కమలం పార్టీకి ఎంపీ కె.హరిబాబు అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడి వల్ల ఏర్పడ్డిన కేంద్ర కేబినెట్‌లోని ఒక్క ఖాళీ ఏపీ నుంచి భర్తీచేస్తే ఆ ఛాన్స్ ఎంపి కె.హరిబాబుకు వరించే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఇదే జరిగితే ఎమ్మెల్సీగా ఉన్న సోము వీర్రాజుకు ఏపీ బీజేపీ పగ్గాలు అందించే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఏపీలో దూకుడు ఉన్న నేతగా సోము వీర్రాజుకు గుర్తింపు ఉంది. ఆయన నాయకత్వంలో వచ్చే ఎన్నికల్లో పార్టీని నడిపిస్తే బాగుంటుందన్న ఆలోచన బీజేపీ జాతీయ నాయకత్వంలో కూడా ఉన్నట్లు సమాచారం. ఇక సీపీఎం పార్టీకి రాష్ట్ర కార్యదర్శిగా పి.మధు కొనసాగుతున్నారు. ఆయన నాయకత్వంపై ఆ పార్టీ జాతీయ నాయకత్వం సంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. కాబట్టి ఆయనే వచ్చే ఎన్నికల్లో సీపీఎంకు ఎన్నికల రథసారథిగా వ్యవహరించే అవకాశాలు పుష్కలంగా కనిపిస్తున్నాయి. ఇక సీపీఐ రాష్ట్ర సమితి కార్యదర్శిగా కె.రామకృష్ణ కొనసాగుతున్నారు. గతానికి భిన్నంగా ఏపీలో సీపీఐ పార్టీని పలు ప్రజాసమస్యలపై పోరాడే విషయంలో కె.రామకృష్ణ వినూత్న పంథాను చేపడుతున్నారు. ఇది సీపీఐకి కొంత ఇమేజ్‌ను తీసుకోస్తోందని ఆ పార్టీ నేతలు పేర్కొంటున్నారు. దీంతో ఆయనే వచ్చే ఎన్నికల్లో సీపీఐ పార్టీ ఎన్నికల రథసారథిగా కొనసాగే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి.

తాగేందుకు నీరు విడుదల చేయండి



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః తెలంగాణాలో తాగునీటికి తీవ్ర ఇబ్బంది ఎదురవుతున్నదని, ఉన్న జలాయశాలు అడుగంటిపోయాయని, తాగునీటి అవసరాల కోసం కృష్ణా జలాలు విడుదల చేయాలని తెలంగాణ ప్రభుత్వం కర్ణాటక ప్రభుత్వాన్ని కోరింది. కర్ణాటక నీటిపారుదల శాఖ మంత్రి బి.బి.పాటిల్‌కు మంత్రి హరీష్ రావు లేఖ రాశారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు కృష్ణా జలాల నుంచి తాగునీటిని అందిస్తున్నామని, ప్రస్తుతం జలాయశాల్లో తగినంత నీటినిల్వ లేదని లేఖలో పేర్కొన్నారు. దీంతో మానవతాదృక్పదంతో 15 టీఎంసీల నీటిని తెలంగాణాకు విడుదల చేయాలని లేఖలో విజ్ఞప్తి చేశారు.

లోకేష్‌కు ఆస్ట్రేలియా కాన్సులేట్ ఆహ్వానం

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ ఐ.టి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి నారా లోకేశ్‌ను తమ దేశంలో పర్యటించాలని ఆస్ట్రేలియన్ కాన్సులేట్ జనరల్ ఫర్ సౌత్ ఇండియా సీన్ కెల్లీ ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రోన్ టెక్నాలజీ ద్వారా గ్రామాల నుంచి సేకరిస్తున్న డేటాలో ఇమేజ్ రికగ్నేషన్‌లో సాంకేతిక సహకారం అందించాలని లోకేశ్ కోరినట్లు తెలిపారు. వాటర్‌గ్రిడ్ ప్రాజెక్ట్‌లో తాగునీటి నాణ్యత తెలుసుకునేందుకు సెన్సార్స్ ఏర్పాట్లలో సహకారం ఇవ్వాలని లోకేష్ కోరారని చెప్పారు.

ప్రతిపక్షం ఓ డ్రామా కంపెనీలా మారింది



అమరావతి,సూర్యప్రతినిధి: నంద్యాల ఉప ఎన్నిక ఎఫెక్ట్.. ఆంధ్రా రాజకీయం రసవత్తరంగా మారింది. అధికార ప్రతిపక్ష పార్టీల నేతలు హద్దులుమీరి ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో వ్యక్తిగత దూషణకు దిగుతున్నారు. నంద్యాల ఎన్నికల ప్రచారం సందర్భంగా సీఎం చంద్రబాబుపై వైఎస్ జగన్ చేసిన సంచలన వ్యాఖ్యలతో ప్రారంభమైన టీడీపీ, వైసీపీ కురుక్షేత్రం.. వైసీపీ ఎమ్మెల్యే రోజా.. మంత్రి అఖిల ప్రియ వస్త్రధారణపై చేసిన వ్యాఖ్యలతో తారాస్థాయికి చేరుకుంది. అటు జగన్, ఇటు రోజా వ్యాఖ్యలపై రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ శ్రేణులు దుమ్మెత్తిపోస్తున్నారు. టీడీపీ ఎమ్మెల్యే బుద్దా వెంకన్న మరో అడుగు ముందుకేసి రోజాపై సంచలన కామెంట్స్ చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడిన ఆయన ప్రతిపక్ష పార్టీ ఓ డ్రామా కంపెనీలా మారిందని విరుచుకుపడ్డారు. వైసీపీ డ్రామా కంపెనీలో రోజాది చింతామణి క్యారెక్టర్ అని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అఖిలప్రియ డ్రెస్ గురించి రోజా మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. సభల్లో పాల్గొనేటప్పుడు రోజాకు ఆల్కహాల్ టెస్ట్ జరిపించాలని వ్యాఖ్యానించారు. మద్రాసులో చెల్లని చెక్కుల కేసుల్లో రోజా ఎన్నోసార్లు కోర్టు మెట్లు ఎక్కారన్నారు. అలాంటి వ్యక్తికి టీడీపీ నేతలను విమర్శించే స్థాయి లేదన్నారు. చంద్రబాబుపై జగన్ చేసిన వ్యాఖ్యల కారణంగా టీడీపీకి లక్ష మెజార్టీ పెరిగినట్లేనన్నారు.

కోటి ఎకరాల మాగాణమే కేసీఆర్ లక్ష్యం

- లక్షా యాభై వేల కోట్లతో ప్రాజెక్టుల నిర్మాణం
- భవిష్యత్తు తరాల కోసమే ప్రాజెక్టులు
- పోచంపాడు బహిరంగ సభకు రైతులు భారీగా తరలిరావాలి
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : లక్షా యాభై వేల కోట్ల రూపాయలతో రాష్ట్రంలో కోటి ఎకరాలకు నీరందించటానికి ముఖ్యమంత్రి కేసీఆర్ భగీరథ ప్రయత్నం చేస్తున్నారని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కోటి ఎకరాల మాగణమే కేసీఆర్ లక్ష్యమని ఆయన చెప్పారు. కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాల హయాంలో ఈ కార్యక్రమాలు చేసి ఉంటే రాష్ట్రంలో అసలు కరువు, రైతు ఆత్మహత్యలు ఉండేవి కావన్నారు. బోధన్ నియోజకవర్గ టీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో మంత్రి పోచారం మాట్లాడుతూ భవిష్యత్ తరాల కోసమే సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం జరుగుతున్నదని వెల్లడించారు. జెండా పట్టుకుని, బండెనక బండి కట్టుకొని పోచంపాడు బహిరంగ సభకు భారీ ఎత్తున రైతులు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. రైతులు కాలు మీద కాలు వేసుకొని పొలం దగ్గర కూర్చుంటే నీళ్లు వచ్చే విదంగా ప్రాజెక్టుల నిర్మాణం సాగుతున్నదన్నారు.

ప్రపంచంలోనే మొదటి సాగు నీటి ప్రాజెక్టు నిజాంసాగర్ అన్న పోచారం, 1932లో నిజాం ప్రభుత్వం మంజీరా నదిపై నిజాంసాగర్ ప్రాజెక్టు నిర్మించారన్నారు. ఏటా రెండు పంటలుపుష్కలంగా పండేవని, నేడు నిజాంసాగర్ ప్రాజెక్టు క్రింద రైతుల పరిస్థితి అధోగతి పాలయిందన్నారు. 1976 లో సింగూర్ ప్రాజెక్టు కట్టినప్పుడు నిజాంసాగర్ ఆయకట్టు రైతుల ప్రయోజనాలను నాటి కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. ఆ తర్వాత మంజీర నదిపై ఎగువ రాష్ట్రాలు 40 ప్రాజెక్టులు నిర్మించాయన్నారు. వర్షాలు బాగా కురిసి వరదలు వస్తే తప్ప నిజాంసాగర్ ప్రాజెక్టులోకి నీళ్ళు వచ్చే పరిస్థితి లేదని పోచారం ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాల హయాంలో రూ.9వేల కోట్లతో ప్రాణహిత-చేవెళ్ళ ప్రాజెక్టు ప్రారంభించారన్నారు. రూ.8 వేల కోట్లు ఖర్చయిందని కానీ, కాంట్రాక్టర్ల జేబులు నిండాయి తప్పిస్తే ఒక్క ఎకరానికి కూడా నీరందలేన్నారు. నీళ్ళు లేని ప్రాంతంలో ప్రాజెక్టు డిజైన్ చేసి



ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని పోచారం ఆరోపించారు. టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి పైసా సద్వినియోగం కావాలన్న లక్ష్యంతో ప్రాజెక్టుల నిర్మాణాన్ని చేపడుతున్నట్లు చెప్పారు.

జీఎస్టీ లాభనష్టాలపై పరస్పరం భిన్నమైన ప్రకటనలా?



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : జీఎస్టీ అమలుపై రాష్ట్ర ఆర్థిక మంత్రి ఈటెల రాజేందర్, ముఖ్యమంత్రి కేసీఆర్ పరస్పర విరుద్ధమైన ప్రకటనలు చేస్తున్నారని టీ-పీసీసీ ప్రధాన కార్యదర్శి దాసోజు శ్రవణ్ కుమార్ విమర్శించారు. జీఎస్టీతో రాష్ట్రానికి మూడు వేల కోట్ల రూపాయల నష్టం వస్తుందని మంత్రి ఈటెల చెబుతుంటే, ముఖ్యమంత్రి కేసీఆర్ దానికి భిన్నంగా రెండు వేల కోట్ల లాభం వస్తుందంటున్నారని, ఇందులో ఏది నిజమని ప్రశ్నించారు. జీఎస్టీ కౌన్సిల్ సమావేశానికి ఆర్థికమంత్రి ఈటల రాజేందర్ హాజరుకావాల్సి ఉండగా, మున్సిపల్, ఐటీశాఖల మంత్రి కేటీఆర్ హాజరుకావడం వెనుక అంతర్యమేమిటని ప్రశ్నించారు. ఆర్థిక మంత్రుల సమావేశానికి కేటీఆర్ హాజరుకావడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ తుగ్లక్ పాలన చేస్తున్నారని ఆయన మండపడ్డారు. టీఆర్ఎస్ ఎంపీలు దద్దమ్మలని, విభజన హామీలను సాధించలేకపోయారని శ్రవణ్ అపహాస్యం చేశారు.

వినియోగదారుల ఫోరం కేసులు పరిష్కరిస్తాం

ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రతిపాటి పుల్లారావు

విజయవాడ, సూర్య బ్యూరో : వినియోగదారుల ఫోరంలో అపరిష్కృత కేసులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. మంగళవారం నాడు విజయవాడ పౌరసరఫరాల శాఖ కమిషనర్ కార్యాలయంలో అన్ని జిల్లాల వినియోగదారుల ఫోరం ప్రతినిధులతో మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వినియోగదారుల ప్రతినిధులు కొన్ని విషయాలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. సెలెక్ట్ ఛానల్ పేరుతో ఒకే వస్తువుకు రెండు రకలైన ధరలు లేకుండా, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ల వ్యవస్థను బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. నకిలీ విత్తనాలు, కల్తీలతో వినియోగదారులను మోసం చేయడానికి ప్రయత్నించే వారి పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలన్నారు. ఎమ్మార్పీ ధరల పట్ల ప్రజలలో అవగాహన తీసుకురావాలన్నారు. కొత్త సినిమాలు రిలీజ్ రోజున థియేటర్లలో అమ్మే అధిక టిక్కెట్ల ధరలను నియంత్రించాలని మంత్రి పుల్లారావును కోరారు. జనరిక్ మందులను షాపులలో కొనుగోలు చేసి గ్రామాలలో డాక్టర్లు అధిక ధరలకు అమ్ముతున్నారని ఫోరం ప్రతినిధులు మంత్రి దృష్టికి తెచ్చారు. రైల్వేస్టేషన్‌లో



మాదిరిగా బస్టాండ్లలో రాయితీతో కూడిన వాటర్ బాటిల్‌ను 15 రూపాయలకు అందించాలని కోరాగా ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి తప్పకుండా అమలయ్యేలా కృషి చేస్తానన్నారు. గ్యాస్, కారం మరియు నిత్యావసర వస్తువుల తూకంలో తేడాలు, కల్తీలు లేకుండా చేయాలన్నారు. ఫిలింగ్ స్టేషన్ దగ్గరే తనిఖీలు నిర్వహిస్తే బాగుంటుందన్నారు. రేషన్ షాపులు ఉన్న ప్రతి ఏరియాలో వినియోగదారుల ఇన్ఫర్మేషన్ సెంటర్లను, ప్రతి జిల్లాలో ఫుడ్ టెస్టింగ్ లాబ్స్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వినియోగదారుల స్వచ్ఛంద సంస్థల వారి సాధక బాధకములు చర్చించి పరిష్కారం కనుక్కోవడం కోసం ఈ సమావేశము ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తీసివేయబడిన 60 వేల రేషన్ కార్డుదారులకు వచ్చే నెల నుంచి రేషన్ ఇవ్వడం జరుగుతుందని మంత్రి పుల్లారావు ఈ సందర్భంగా తెలిపారు. సినిమా హాల్స్ లోపలికి బయట వాటర్ బాటిల్స్‌ను తీసుకేళ్ళే విషయంపై థియేటర్ల యాజమాన్యాలకు ఒక సర్క్యులేషన్ ఇస్తామన్నారు. ఐరిస్, వేలిముద్రలు పడకపోతే ఫోటోతో రేషన్ ఇచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అంగీకారం తెలిపారని ఇక నుంచి వేలిముద్రలు పడనివారికి కూడా ఫోటో తీసుకొని రేషన్ సరుకులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఉప్పులో అయోడిన్ ఉండటం లేదని ఫోరం ప్రతినిధులు తెలపగా తమిళనాడు నుంచి అయోడిన్ కలిగిన నాణ్యమైన ఉప్పును దిగుమతి చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి పుల్లారావు తెలిపారు. వెయ్యి కార్డుదారులు కలిగిన రేషన్ షాపును రెండు రేషన్ షాపులుగా విభజించాలని ఫోరం ప్రతినిధులు కోరగా మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు స్పందిస్తూ ఈ విషయంలో అధికారులకు వెంటనే ఆదేశాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే వినియోగదారుల అవగాహన పైన విస్తృతమైన ప్రచారం చేసే ఏర్పాటు చేస్తున్నామని, వారికి అవార్డులు ఇవ్వడానికి కూడా ప్రయత్నం చేస్తున్నట్లు మంత్రి పుల్లారావు తెలిపారు.

హవ్వా దొంగచాటుగా బాధితులకు పరామర్శా?



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః సిరిసిల్ల లో దళితులపై పోలీసులు దాడులు థర్డ్ డిగ్రీ ప్రయోగించి చిత్రహింసలకు గురిచేస్తే, హైదరాబాద్‌లో పోలీసులకు మద్దతు ఇచ్చిన మంత్రి కేటీఆర్ మంగళవారం వేములవాడలో దొంగచాటుగా బాధిత దళితులను పరామర్శించి నక్క వినయాలు ప్రదర్శిస్తున్నారని టిపిసిసి ఉపాధ్యక్షులు మల్లు రవి విమర్శించారు. దొంగలు పడ్డాక ఆరు నెలలకు అన్న చందంగా దళితులపై దాడులు జరిగి వారిపై చిత్రహింసలకు గురి చేశాక ఇప్పుడు వచ్చి వారిని న్యాయం చేస్తానని కేటీఆర్ మొసలి కన్నీరు కార్చడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పోలీసులు దళితలను అక్రమంగా నిర్భందించి చితక బాధి, వారి కిడ్నీలు కుళ్లబొడ్చి, వారి భార్యలను నానా రకాల మాటలు అన్న తరువాత పోలీసులపైన చర్యలు తీసుకోకుండా ఇప్పుడు న్యాయం చేస్తామనడంలో అర్థం ఏమిటని ప్రశ్నించారు. తనకు ఓట్లు వేసి గెలిపించిన ప్రజల కంటే, అక్రమ ఇసుక సంపాదనకు ప్రాధాన్యతనిచ్చిన కేటీఆర్ ఇప్పుడు పోలీసులు బందోబస్తు పెట్టుకొని వారిని పరామర్శించి దొంగ ఏడుపులు ఏడుస్తున్నారని మల్లురవి విమర్శించారు. కేటీఆర్ ఎప్పటికైనా ఇసుక మాఫియా వైపే ఉంటారనే విషయం ప్రజలకు అర్థం అయిందని ఆయన అన్నారు. కేటీఆర్ దొంగ నాటకాలకు ప్రజలు విశ్వసించరని, ఇప్పటికైనా దళితులను అక్రమంగా నిర్బంధించి చిత్ర హింసలకు గురి చేసిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

చిన్న వ్యాపారుల సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయం

నంద్యాల,సూర్యప్రతినిధి: రాష్ట్ర వ్యాప్తంగా చిన్న వ్యాపారుల సంక్షేమమే లక్ష్యంగా టీడీపీ ప్రభుత్వం పని చేస్తున్నదని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి భూమా అఖిలప్రియ అన్నారు. మంగళవారం మంత్రి మాట్లాడుతూ స్థానిక మధుమణి నర్సింగ్ హోమ్ ఫంక్షన్ హాల్‌లో చిన్న వ్యాపారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అఖిల ప్రియ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో చిన్నవ్యాపారులను గుర్తించి వారికి తగిన విధంగా వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం వీధి, చిన్న వ్యాపారులను గుర్తించి వారికి గుర్తింపు కార్డులు ఇస్తున్నారని, ఆర్థికంగా ఆదుకోవ డానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మంత్రి కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా చిన్న వ్యాపారులను గుర్తించి వారి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. నంద్యాల బహిరంగ సభలో వైసీపీ నాయకుడు జగన్ మాట్లాడుతూ సీఎంను కాల్చి పారేయాలని అనడం బాధాకరమ న్నారు. టీడీపీకి ఓట్లు వేయాల్సిన అవసరం ఉందన్నారు.

రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి భూమా అఖిల ప్రయ

ఆత్మగౌరవం దెబ్బ తీసేలా

ప్రజల, మహిళల ఆత్మగౌరవం కించపరిచే విధంగా శిల్పా చక్రపాణిరెడ్డి మాట్లాడటం సభ్య సమాజం తలవంచుకొనే విధంగా ఉందని ఎమ్మెల్సీ ఎన్ఎండీ ఫరూక్ అన్నారు. వైసీపీ బహిరంగసభలో ముస్లింలు, ఆర్యవైశ్యులనుద్దేశించి నవాబులు, శెట్టి గారని పలకడం ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరిచే విధంగా ఉందన్నారు. శిల్పాకు ప్రజలు బుద్ధి చెప్తారన్నారు. శిల్పా రోడ్డుపై ప్రచారం చేస్తుంటే డ్రైనేజీతో దెబ్బతిన్న రోడ్లు నవ్వుతున్నాయని శిల్పా అవినీతి వలన రోడ్లు దెబ్బతిన్నాయన్నారు. వరద రక్షణ గోడల నిర్మాణం నిలిచిపోవడంతో శిల్పాను చూసి మొండి గోడలు చూసి ఏడుస్తున్నాయని అన్నారు. అవినీతి, అక్రమాల రోడ్డుపై ప్రచారం చేస్తు న్న శిల్పాను చూసి జనం నవ్వుతున్నారన్నారు. శిల్పాకు బుద్ధి చెప్పే అవకాశం వచ్చిందన్న విషయం ప్రతి



ఓటరూ గుర్తించాలన్నారు. శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ చిన్నవ్యాపారుల సమస్యలను, ఆర్థిక ఇబ్బందులను గుర్తించి ఎంపీ ఎస్పీవై రెడ్డి పన్ను రద్దు చేశారని పేర్కొన్నారు.

నంద్యాలలో న్యాయం గెలిచింది

వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్ రెడ్డి



నంద్యాల, మేజర్‌న్యూస్ః నంద్యాలలో న్యాయం గెలిచిందని వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్ రెడ్డి అన్నారు. కుట్రలు, కుతంత్రాలతో టీడీపీ విష ప్రచారం చేసిందని ఆయన మండిపడ్డారు. కాగా టీడీపీ ఎన్ని అభ్యంతరాలు, కుట్రలు చేసినప్పటికీ శిల్పా మోహన్ రెడ్డి నామినేషన్‌ను ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆమోదించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా శిల్పా మోహన్ రెడ్డి మాట్లాడుతూ స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే కుట్రలను ప్రోత్సహిస్తున్నారు. బూత్‌ల వారీగా మంత్రులు అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. ప్రలోభాలకు గురి చేస్తూ కోట్ల రూపాయలు కుమ్మరిస్తున్నారని మండిపడ్డారు.

డ్రగ్స్ మహమ్మారిని తరిమికొడదాం



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః మాదకద్రవ్యాల మహమ్మారి నుంచి సమాజాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందని ఐకాస ఛైర్మన్ కోదండరామ్ అన్నారు. హైదరాబాద్ మరో ఉడ్తా పంజాబ్ కాకుండా కాపాడాలని హితవు పలికారు. డ్రగ్స్ కేసు విచారణ పారదర్శకంగా జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలని సూచించారు. మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా దిల్‌సుఖ్‌నగర్‌లో విద్యార్థులు నిర్వహించిన ర్యాలీలో కోదండరామ్ పాల్గొన్నారు. విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత కళాశాలలపైనే ఉందన్నారు. డ్రగ్స్ మాఫియాలు విద్యాసంస్థల దరిదాపుల్లోకి రాకుండా యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఓటమి భయంతోనే అభివృద్ధి మంత్రం

అంబటి రాంబాబు



నంద్యాల, మేజర్‌న్యూస్ః ఉప ఎన్నికలో ఓడిపోతామనే భయంతోనే సీఎం చంద్రబాబు అభివృద్ధి మంత్రం జపిస్తున్నారని వైసీపీ అధికార ప్రతినిధి అంబటి రాంబాబు విమర్శించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ. మూడేళ్ల పాలనలో చంద్రబాబు నంద్యాల ముఖం కూడా చూడలేదన్నారు. నంద్యాల అభివృద్ధిని కోరుకునేది శిల్పా మోహన్‌రెడ్డి, వైసీపీ మాత్రమేనని పేర్కొన్నారు. రోడ్ల వెడల్పు చేయమని గతంలో శిల్పా మోహన్ రెడ్డి కోరితే నిధులు ఎక్కడున్నాయని చంద్రబాబు అవహేళన చేశారని గుర్తు చేశారు. దీనికి సంబంధించిన వీడియో క్లిప్పింగ్‌ను మీడియా ముందు ప్రదర్శించారు. ఇప్పుడు ఉప ఎన్నిక రాగానే అభివృద్ధి పేరుతో చంద్రబాబు రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. నంద్యాలలో ఇన్నేళ్లు రోడ్డు విస్తరణ ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. చంద్రబాబుకు ఓటమి భయం పట్టుకుందని, అందుకే శిల్పా మోహన్‌రెడ్డిపై కుట్రలు చేశారని ఆరోపించారు. 2014లో శిల్పా మోహన్‌రెడ్డి నామినేషన్‌పై ఏ లాయర్ సంతకం చేశారో, ఇప్పుడు అదే న్యాయవాది సంతకం చేశారని వెల్లడించారు. గెలవమనే భయంతో నామినేషన్‌పై నానా యాగీ చేశారని విమర్శించారు.

అమరావతికి అంతర్జాతీయ ఖ్యాతి

యుఎస్, ఐరోపా దేశాల్లో మన చారిత్రక విశేషాలు

వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : అమరావతి పేరు మరోమారు అంతర్జాతీయ స్థాయిలో మార్మోగబోతోంది. అమెరికా సంయుక్త రాష్ట్రాలు, ఐరోపా దేశాలలో త్వరలో జరగబోయే అంతర్జాతీయ బౌద్ధ విశేషాల ప్రదర్శనలో అమరావతి, ఆంధ్రదేశం అంశాలపై ప్రత్యేక గ్యాలరీని ఏర్పాటు చేయనున్నారు. మెట్రో పాలిటన్ మ్యూజియం ఆఫ్ ఆర్ట్ ఏర్పడి 150 వసంతాలు పూర్తయిన సందర్భంగా ఈ ప్రదర్శన నిర్వహిస్తున్నట్టు సంస్థ ఆసియా ప్రతినిధి జాన్ గయ్ తెలిపారు. ఈ అంశంపై ఆయన మంగళవారం సచివాలయంలో ప్రభుత్వ సలహాదారు డాక్టర్ పరకాల ప్రభాకర్‌తో సమావేశమై వివరాలు అందించారు. నవంబరులో మరో మారు అమరావతి సందర్శించి ముఖ్యమంత్రి సహా, ప్రముఖులకు ప్రదర్శనకు రావాల్సిందిగా ఆహ్వానాలు అందిస్తామని చెప్పారు. ప్రపంచ



వ్యాప్తంగా ఉన్న అన్ని మ్యూజియాలలో ఉన్న అమరావతి, ఆంధ్రదేశానికి సంబంధించిన బౌద్ధ సంబంధిత విశేషాలు, కళాఖండాలు, చారిత్రక వస్తువులను సేకరించి ఈ అంతర్జాతీయ ప్రదర్శనలో ఉంచబోతున్నట్టు జాన్ గయ్ చెప్పారు. దీని ద్వారా ఆంధ్రదేశ నూతన రాజధాని ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు వచ్చి అంతర్జాతీయ బౌద్ధ పర్యాటక నగరంగా విలసిల్లుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. 9 మాసాల పాటు ఈ ప్రదర్శన జరుగుతుందని, ఎప్పుడు నిర్వహించేది త్వరలో ప్రకటిస్తామని చెప్పారు. ఈ ప్రదర్శనలో మన చారిత్రక విశేషాలు, పురాతన శాస నాలు, ప్రాచీన వారసత్వాన్ని అందు బాటులో ఉంచడమే కాకుండా వాటిని పరిరక్షించడానికి తీసుకోవాల్సిన చర్యలపై పురావస్తు నిపుణులకు అవసరమైన తర్ఫీదును ఇస్తామని ప్రకటించారు. ప్రపంచ వ్యాప్తంగావున్న మ్యూజియాలన్నింటితో అవగాహన ఒప్పందాలు చేసుకుని పరస్పర సహకార పద్ధతిలో వస్తువులు సేకరించి భవిష్య త్తులో ప్రదర్శనలు నిర్వహించేందుకు తాము చేస్తు న్న ఈ కృషి దోహదపడగలదన్నారు. ఈ కార్య క్రమానికి సహాయ సహకారాలు అంది ంచడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంటుందని ప్రభుత్వ సలహాదారు డాక్టర్ పరకాల ప్రభాకర్ చెప్పారు. సమావేశంలో స్థపతి ఈమని శివనా గిరెడ్డి, చరిత్రకారుడు, కవి సాయి పాపినేని పాల్గొన్నారు.

నంద్యాలలో టీడీపీ గెలుపు ఖాయం


అనంతపురం ఎంపీ జేసీ దివాకర్ రెడ్డి



కర్నూలు,సూర్యప్రతినిధి: నంద్యాలలో టీడీపీ గెలుపు ఖాయమని ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం నంద్యాల ఉపఎన్నిక ప్రచారంలో పాల్గొన్న ఆయన మీడియాతో మాట్లాడుతూ టీడీపీ గెలుపు ఖాయమైనప్పటికీ మెజారిటీ మాత్రం తక్కువ వస్తుందని తెలిపారు. ప్రభుత్వంపై ప్రజల్లో కొంత వ్యతిరేకత ఉంటుందని అన్నారు. అభివృద్ధి పనులు ప్రత్యేకంగా చేయడం లేదని ఎంపీ పేర్కొన్నారు. జగన్ సభ తర్వాత వైసీపీ గబ్బు పట్టిందని వ్యాఖ్యానించారు. బీజేపీ జగన్‌తో కలవదు మోదీకి కొన్ని విలువలున్నాయని ఆయన అన్నారు. 2019లో టీడీపీ-బీజేపీ కలిసే పోటీ చేస్తాయని స్పష్టం చేశారు. అసెంబ్లీ సీట్లు పెరిగే అవకాశం లేదని ఎంపీ జేసీ వెల్లడించారు.

తెలుగుజాతికి అరుదైన గౌరవం : రామోజీరావు

హైదరాబాద్, సూర్య ప్రత్యేక ప్రతినిధి : భారత ఉప రాష్ట్రపతిగా దేశానికి సేవలందించే భాగ్యం వెంకయ్యనాయుడుకు దక్కడం ఆయనకే కాదని, తెలుగు ప్రజలకు లభించిన అరుదైన గౌరవంగా భావిస్తున్నట్టు రామోజీ గ్రూప్ సంస్థల ఛైర్మన్ రామోజీరావు అన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం జీవితాంతం కట్టుబడిన అరుదైన వ్యక్తి వెంకయ్యనాయుడు అని కొనియాడారు. వెంకయ్య చేసిన ప్రసంగాలు, రచనలు, ఉపన్యాసాల సంకలనంతో 'అలుపెరుగని గళం - విరామమెరుగని పయనం' పేరుతో రూపొందించిన గ్రంథాల ఆవిష్కరణ కార్యక్రమానికి రామోజీరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకయ్య రచనల సంకలన గ్రంథాలను ఆవిష్కరించే అవకాశం తనకు రావడం అదృష్టంగా భావిస్తున్నట్టు చెప్పారు. దేశ రాజకీయాల్లో వెంకయ్య నాయుడు అరుదైన అగ్రస్థానానికి చేరారన్నారు. క్రియాశీల రాజకీయాల్లో ఆయన పయనానికి విరామం ఉండదని నమ్మినవాళ్లలో తాను కూడా ఒకరినన్నారు. సభికులను అలరించేలా మాట్లాడటం అంత సులువేమీ కాదని, తెలుగులో మాట్లాడినంత అనర్గళంగానే హిందీ, ఆంగ్లంలో మాట్లాడే వ్యక్తి వెంకయ్య అని కొనియాడారు. ప్రవాహంలా సాగే ఆయన వాగ్ధాటిని విని ఆనందించే భాగ్యం దేశ ప్రజలకు ఇక అరుదుగానే లభిస్తుందన్నారు. ఇప్పటివరకు ఆయన నిర్వహించిన బాధ్యతలన్నింటికీ వన్నె తెచ్చారన్నారు. ఉపరాష్ట్రపతిగా ఆయన అందరి మన్ననలు పొందుతారని నమ్ముతున్నట్టు చెప్పారు. రాజ్యసభ ఛైర్మన్ బాధ్యతల్ని హుందాగా నిర్వహిస్తూ తన ప్రతిభాపాటవాలను చాటుతారని ఆశిస్తున్నానన్నారు. ఆయన ఎంతటి ఉన్నత పదవులను అధిష్ఠించినా తెలుగువారి



మనస్సులకెప్పుడూ దగ్గరగానే ఉంటారన్నారు. నిజాయతీ, చొరవ, నిబద్ధత, కార్యదక్షత కల్గిన వెంకయ్యనాయుడు భారత రాష్ట్రపతిగా కూడా దేశానికి సేవలందిస్తారని ఆశిస్తున్నానన్నారు.

వెంకయ్య ప్రసంగాలంటే ఎంతో ఇష్టం... ఏపీ స్పీకర్ కోడెల

30 ఏళ్లుగా వివిధ కోణాల్లో హోదాల్లో వెంకయ్య నాయుడును చూశానని ఏపీ శాసన సభాపతి కోడెల శివప్రసాదరావు అన్నారు.

పదవీవిరమణ వయస్సు 60కి పెంచాలి

తెలంగాణ ఉద్యోగ సంఘాల నేతలు



హైదరాబాద్, సూర్యప్రధాన ప్రతినిధిః తెలంగాణ ఉద్య మంలో కీలకభూమిక పోషించిన ఉద్యోగులు తమ పదవీ కాలాన్ని 60ఏళ్లకు పెంచాలంటూ ప్రభు త్వాన్ని కోరుతున్నారు. ఉమ్మడి రాష్ట్రం విడిపోయి తెలంగాణా రాష్ట్రంగా ఏర్పాటు అయినా ఇప్ప టి వరకు ప్రభుత్వ శాఖల్లో కీలక పదవుల్లో తెలంగాణేతరులు కొనసాగుతూ, తెలంగాణ ఉద్యోగులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కీలకపదవుల్లో నియామకం, పదోన్నతులు రాకుండా అడ్డుకున్నారని వారు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ డాక్టర్ల రిటైర్మెంట్‌ను 60ఏళ్ల నుంచి 63ఏళ్లకు పొడిగించారు. ఉమ్మడి రాష్ట్రం నుంచి విడిపోయిన ఏపీలో ఉద్యోగుల పదవీవిరమణ వయస్సును 60ఏళ్లవరకు పొడిగించారని, అయితే పోరాటం చేసి సాధించుకున్న తెలంగాణాలో ఉద్యోగుల పదవీవిరమణ వయ స్సును పెంచడంలేదని ఉద్యోగులు మధనపడుతున్నారు. తెలంగాణాలోని నిరు పేద కుటుంబంలో పుట్టిన వేలాదిమంది ఉద్యోగుల తల్లీతండ్రులు చదువురాని కారణంగా పాఠశాలల్లో చేరే సమయంలో అధిక వయస్సు నమోదు చేశారని, దీంతో తీవ్ర అన్యాయం జరుగుతున్నదని తెలంగాణ స్టేట్ పంచాయితీరాజ్ సివిల్ ఇంజనీర్స్ అసోషియేషన్ అధ్యక్షుడు కోదాటి శ్యాంసుందర్, పీహెచ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.శ్రీశైలం ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కోరారు. ముఖ్యమంత్రి ఉద్యోగుల డిమాండ్‌ను సానుకూలంగా పరిశీలించి ఉద్యోగ విరమణ వయస్సును 60ఏళ్లకు పొడిగించాలని, దీంతో తెలంగాణాలో 3.5లక్షలమంది ఉద్యోగులకు మేలు కలుగుతుందన్నారు.

సంపాదకీయం

editpage@suryaa.com

"అవినీతి ఆరోపణపై ప్రభుత్వ ఉన్నతాధికారి ఒకరిని దోషిగా నిర్ధారించడం విచారణ ప్రక్రియకు సారథ్యం వహించిన సుప్రీం కోర్టు న్యాయమూర్తుల పరంగా గణనీయ రీతిలో ఆవేదనకు దారి తీసినట్లు కనిపిస్తోంది. అవినీతికి, ఆశ్రిత పక్షపాతానికి స్వస్తి పలికించడం ఈ ప్రభుత్వానికి అగ్ర ప్రాథమ్య అంశాలుగా పేర్కొన్న సుప్రీం కోర్టు న్యాయమూర్తులలో ఒకరు అవినీతి నిర్మూలనకు నిరంతరం పాటుపడుతున్నా ఆ జాడ్యం మనను ఇంకా వెన్నంటి ఉండడం విచారకరమని వ్యాఖ్యానించారు. అవి శ్లాఘించదగిన అభిప్రాయాలే. కాని వాస్తవమేమంటే అవినీతిని, ఆశ్రిత పక్షపాతాన్ని నిర్మూలిం చడమనేది చెప్పడం ఎంత తేలికో ఆచరణ అంత కష్టం కావడం. ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీకే గుత్త హక్కుగా భావించిన ఆనువంశిక రాజకీయాలు ఇప్పుడు పలు రాజకీయ పార్టీలలో పాతుకుపోయి కనిపిస్తున్నాయి. ఒక నేత సన్నిహిత బంధువుకు ఆయన 'వారసత్వాన్ని' స్వీకరించడం దాదాపు హక్కు భుక్తంగా మారిపోయింది. ప్రజా జీవితానికి అంటే రాజకీయ జీవితానికి ఎటువంటి అర్హతలు లేని బంధువులు రకరకాల కారణాలతో పదవిలో కొనసాగలేని నేతల కోసం పీఠాన్ని రిజర్వ్ చేస్తుండేవారు."

అవినీతిపై పోరు ఇదేనా?

అవినీతి ఆరోపణపై ప్రభుత్వ ఉన్నతాధికారి ఒకరిని దోషిగా నిర్ధారించడం విచారణ ప్రక్రియకు సారథ్యం వహించిన సుప్రీం కోర్టు న్యాయమూర్తుల పరంగా గణనీయ రీతిలో ఆవేదనకు దారి తీసినట్లు కనిపిస్తోంది. అవినీతికి, ఆశ్రిత పక్షపాతానికి స్వస్తి పలికించడం ఈ ప్రభుత్వానికి అగ్ర ప్రాథమ్య అంశాలుగా పేర్కొన్న సుప్రీం కోర్టు న్యాయమూర్తులలో ఒకరు అవినీతి నిర్మూలనకు నిరంతరం పాటుపడుతున్నా ఆ జాడ్యం మనను ఇంకా వెన్నంటి ఉండడం విచారకరమని వ్యాఖ్యానించారు. అవి శ్లాఘించదగిన అభిప్రాయాలే. కాని వాస్తవమేమంటే అవినీతిని, ఆశ్రిత పక్షపాతాన్ని నిర్మూలించడమనేది చెప్పడం ఎంత తేలికో ఆచరణ అంత కష్టం కావడం. ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీకే గుత్త హక్కుగా భావించిన ఆనువంశిక రాజకీయాలు ఇప్పుడు పలు రాజకీయ పార్టీలలో పాతుకుపోయి కనిపిస్తున్నాయి. ఒక నేత సన్నిహిత బంధువుకు ఆయన 'వారసత్వాన్ని' స్వీకరించడం దాదాపు హక్కు భుక్తంగా మారిపోయింది. ప్రజా జీవితానికి అంటే రాజకీయ జీవితానికి ఎటువంటి అర్హతలు లేని బంధువులు రకరకాల కారణాలతో పదవిలో కొనసాగలేని నేతల కోసం పీఠాన్ని రిజర్వ్ చేస్తుండేవారు. ఆ కారణాలలో చాలా వరకు చట్టపరమైనవే. ఇక అవినీతికి సంబంధించి ఒక ఎన్‌జిఒ తాజా నివేదికను పరిగణనలోకి తీసుకోవలసిన అవసరం ఉంది. బీహార్‌లో జనతా దళ్ (యునైటెడ్) అధినేత నితీశ్ కుమార్ సారథ్యంలో కొత్తగా ఏర్పాటైన సంకీర్ణ మంత్రివర్గంలోని 29 మంది మంత్రులలో 22 మంది అంటే 76 శాతం మంది క్రిమినల్ అభియోగాలను ఎదుర్కొంటున్నవారని అసోసియేషన్ ఫర్ డెమోక్రాటిక్ రిఫార్మ్స్ (ఎడిఆర్) అనే స్వచ్ఛంద సంస్థ తన తాజా నివేదికలో వెల్లడించింది. రాష్ట్రీయ జనతా దళ్ (ఆర్‌జెడి), కాంగ్రెస్ పార్టీలతో కలసి నితీశ్ కుమార్ ఇంతకు ముందు ఏర్పాటు చేసిన 'మహాఘట్‌బంధన్' ప్రభుత్వంలో ఇటువంటి అభియోగాలు ఎదుర్కొన్న మంత్రుల సంఖ్య కన్నా ఇది అధికం. ఆ ప్రభుత్వంలోని 29 మంది మంత్రులలో 19 మంది అంటే 69 శాతం మంది కళంకితులనే ఆరోపణలు వచ్చాయి. తన మిత్ర పక్షాల సభ్యుల అవినీతిని తాను సహించజాలనని చెబుతూ నితీశ్ కుమార్ ఆ కూటమి నుంచి నిష్క్రమించిన విషయం ఈ సందర్భంగా ప్రస్తావనార్హం. ఈ ఆరోపణలు కూడా అల్పమైనవేమీ కావు. హత్య, హత్యా యత్నం, దోపిడీ, దొంగతనం, మోసం నుంచి మహిళలపై అత్యాచారాల వరకు ఈ ఆరోపణలు నమోదై ఉన్నాయి. ఆర్‌జెడి అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ కుమారుడు, ఉప ముఖ్యమంత్రి తేజస్వి ప్రతాప్ యాదవ్‌పై వచ్చిన అవినీతి ఆరోపణలను కారణంగా ఉటంకిస్తూ నితీశ్ కుమార్ జూలై 26న ఆ మహా కూటమి నుంచి బయటపడిన విషయం విదితమే. నితీశ్ ఆనాడు తన రాజీనామాకు కారణాలు ఉటంకిస్తూ, పలు అవినీతి ఆరోపణలు వచ్చిన దృష్ట్యా వివరణ తేజస్వి వివరణ ఇస్తారని తాను ఆశించానని, అది సమంజసమని తేలినట్లయితే, పదవిలో ఆయన కొనసాగేందుకు ఆధారం దొరికి ఉండేదని చెప్పారు. ఏదన్నా మార్గాంతరం లభిస్తుందేమోనని నిరీక్షించానని, కాని అటువంటిదేమీ చోటు చేసుకోలేదని ఆయన చెప్పారు. అంతే కాదు ఆరోపణలు వచ్చినవి ప్రభుత్వంలోని ఒక సభ్యునిపైన అని, తానేమీ చేయలేని పరిస్థితిలో ఉన్నానని, సర్వత్రా దీనిపైనే చర్చ జరుగుతోందని నితీశ్ తెలిపారు. ఇటువంటి పరిస్థితిలో తన అంతరాత్మ ప్రబోధానుసారం రాజీనామాకు నిశ్చయించానని నితీశ్ వివరించారు. తాను రాజీనామా కోసం గవర్నర్ వద్దకు వెళ్లే ముందు లాలూ ప్రసాద్‌కు, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, బీహార్ వ్యవహారాల ఇన్‌చార్జి సిపి జోషికి, జెడి (యు) శాసనసభా పక్షానికి తన నిర్ణయాన్ని చెప్పినట్లు నితీశ్ తెలిపారు. తన రాజీనామా లేఖను పాట్నా రాజ్ భవన్‌లో గవర్నర్ త్రిపాఠికి అందజేసిన అనంతరం మీడియాతో మాట్లాడిన సందర్భంలో సత్పరిపాలనను అందించేందుకు తాను శక్తి వంచన లేకుండా ప్రయత్నించానని, కాని తన వంటి వ్యక్తి అధికారంలో కొనసాగేందుకు అనువు కాని పరిస్థితులు నెలకొన్నాయని ఆయన చెప్పారు. అందుకే తాను గవర్నర్ వద్దకు వెళ్లి తన రాజీనామా లేఖను ఇచ్చానని నితీశ్ తెలిపారు. నితీశ్ రాజీనామాతో 20 నెలలుగా బీహార్‌లో సాగుతున్న మహాకూటమి ప్రభుత్వానికి తెర పడినట్లు అయింది. నితీశ్ తాజాగా రాజీనామా చేసిన జూలై 26 నాటి రాత్రి ఆయన బిజెపి సారథ్యంలోని ఎన్‌డిఎ మద్దతుతో తిరిగి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు కదా! కొత్త మంత్రులు జూలై 29న ప్రమాణ స్వీకారం చేశారు. కొత్త మంత్రివర్గంలోని 22 మంది కళంకిత మంత్రులలో తొమ్మిది మంది తమపై తీవ్రమైన క్రిమినల్ కేసులు ఉన్నాయని ఎన్నికలకు ముందు దాఖలు చేసిన అఫిడవిట్లలో తెలియజేశారు. ఇక నితీశ్ పార్టీ జెడి (యు) మంత్రులు ఇద్దరు ఏకంగా ఐపిసి 307 కింద హత్యాభియోగాలు ఎదుర్కొంటున్నారు. ఇతర మంత్రులు అనేక మంది దోపిడీ, దొంగతనం, వంచన, అత్యాచారాల కేసులు ఎదుర్కొంటున్నారు.

అవినీతిని ఏమాత్రం సహించలేని వైఖరిని రాజకీయ పార్టీలు అనుసరించినప్పుడే పరిస్థితులు మెరుగుపడగలవు. తరువాత్తరువాత న్యాయపరమైన సమస్యలు తలెత్తి సతమతం అయ్యే బదులు ఆరోపణలు వచ్చినవారికి ఆదిలోనే టిక్కెట్‌లు ఇవ్వకపోవడం శ్రేయస్కరం. అంతర్గత ప్రజాస్వామ్యం ఏ రూపంలోనైనా ఉన్న రాజకీయ పార్టీలు కొన్నే ఉన్నాయి. ఆశ్రిత పక్షపాతం విలసిల్లడానికి అది ఒక ప్రధాన కారణం. ఆరోపణల నుంచి విముక్తం అయ్యేంత వరకు పదవిలో నుంచి తప్పుకోవలసిందిగా తమ ఎంఎల్‌ఎను లేదా ఎంపిని పార్టీ కేంద్ర నాయకత్వం కోరవలసిన అగత్యం ఉన్నది.


అయితే, ప్రస్తుతం ఎటువంటి వాదన వినవస్తున్నదంటే అభియోగాలు ఎదుర్కొంటున్న వ్యక్తికి దోషిగా రుజువయ్యేంత వరకు పదవిలో కొనసాగే హక్కు ఉన్నదని. ఇది చట్టం ప్రకారం సబబే. కాని తాము అపప్రథకు ఏమాత్రం ఆస్కారం ఇవ్వబోమని చెప్పి రాజకీయ పార్టీలు ఒక సత్సంప్రదాయాన్ని నెలకొల్పాలి. అత్యంత స్వల్ప నేరాలకు సంవత్సరాల తరబడి కారాగారంలో జనం మగ్గుతుండే దేశంలో ప్రజా జీవితంలో రుజువర్తనకు సంబంధించి స్వచ్ఛమైన బంగారం వంటివారమనే విధంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు వ్యవహరించవలసి ఉంటుంది. అవినీతిపరులతో ఏమాత్రం సంబంధం ఉండని పార్టీగా ఎన్‌డిఎ అధికారంలోకి వచ్చింది. ఎన్‌డిఎ ధ్యేయం నిజంగా అదే అయినట్లయితే సుప్రీం కోర్టు నిర్దేశించిన ప్రకారం అవినీతికి అవకాశం లేని విధంగా పాలన సాగించవలసి ఉంటుంది.

జాతీయ స్థాయి నుంచి రాష్ట్రానికి దిగజారిన నితీష్

చందుపట్ల రమణ కుమార్ రెడ్డి.: 9440449392

- నితీష్ నిర్ణయం చారిత్రక తప్పిదమా ?
- మృత్యుబేహారీ అన్న మోడీతో ఎలా కలిసారు?
- ఓటర్లకు నితీష్ సమాధానం చెప్పాలి
- చరమాంకంలో పదవి కోసం రాజకీయం
- బలమైన అధికార పక్షం బలహీనమైన ప్రతిపక్షం

అవకాశాలను అందిపుచ్చుకునేవారే విజేతలవుతారు, ఇది చరిత్ర చెప్పిన నగ్నసత్యం. బలమైన పాలక పక్షం, బలహీనమైన ప్రతిపక్షంతో నేడు భారత ప్రజాస్వామ్యం సంధికాలంలో ఉన్నది అనేది వాస్తవం. ప్రపంచంలోనే అతిపెద్దదైన భారత ప్రజాస్వామ్యం సుదీర్ఘ కాలం సురక్షితంగా ప్రయాణించాలి అంటే బలమైన పాలకునితో పాటు అంతేబలమైన ప్రతిపక్షం కూడా ఎంతో అవసరం. ముఖ్యంగా కేంద్ర, రాష్ట్ర సంబంధాలలో సమాఖ్య స్ఫూర్తి పారదర్శకంగా ఉండాలి అంటే బలమైన, క్రియాశీలమైన ప్రతిపక్షం ఉన్నప్పుడే అది సాధ్యం. ఏకపక్షంగా సాగిన ఏ వ్యవస్థ కూడా ఎక్కువ కాలం కొనసాగినట్లు చరిత్రలో లేదు, అటువంటి దుస్థితి భారత ప్రజాస్వామ్యానికి రాకూడదు అంటే నరేంద్ర మోడీ లాంటి నాయకునితోపాటే అంతే బలమైన ప్రతిపక్ష నాయకుడు కూడా మనకు అవసరం. సమకాలీన రాజకీయాలను గాలింపు వేసి చుస్తే ప్రధాన ప్రతిపక్షం నాయకత్వ లేమితో బాదపడుతుంటే, కమ్యూనిస్టులు గుర్తింపు కాపాడుకోవడం కోసమే కొట్టు మిట్టాడుతున్నారు. రాష్ట్రాల్లో చుస్తే స్వాతంత్ర్య కాలం నాటి పరిస్థితులను తలపించేలా దేశంలో ప్రాంతీయ పార్టీలు, ప్రాంతీయ నాయకత్వాలు ఆయా ప్రాంతాలకే పరిమితమై అధికారం కోసం ఎత్తులు పై ఎత్తులు వేసుకుంటూ జాతీయ రాజకీయాల్లో తమ పాత్రను కేవలం ప్రేక్షకపాత్రకే పరిమితం చేసుకుంటున్నాయి. అవినీతి మరకలతో మాయావతి తన పాత్రను ఉత్తరప్రదేశ్ కే పరిమితం చేసుకుంటే, ఫైర్ బ్రాండ్ మమతా బెనర్జీ బెంగాల్ దాటి రాలేని సమస్యలతో కొట్టు మిట్టాడుతుంది, అవినీతిని ఊడిచేస్తాడనుకున్న కేజ్రీవాల్ తన ఇంటి అవినీతికి సమాదానం చెప్పుకునే పనిలో ఉన్నాడు, ఇటువంటి తరుణంలో దేశంలోని ప్రజాస్వామ్య వాదుల దృష్టంతా నితీష్ కుమార్ వైపు మరలింది అనేది నివురు గప్పిన నిప్పులాంటి నిజం. లోక్ నాయక్ జయప్రకాష్ నారాయణ అనుంగు శిష్యునిగా, నాలుగు దాశాబ్దాల సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న సోషలిస్టు నాయకునిగా, దశాబ్ద కాలానికి పైగా కేంద్రమంత్రి, ముఖ్యమంత్రిగా అనుభవం గడించిన పరిపాలనా అధ్యక్షునిగా, అనేక సందర్భాలలో, సంక్షోభాలలో ప్రతిపక్ష కూటములకు నాయకత్వం వహించి, మార్గదర్శనం చేసి ప్రభుత్వలమీద ఒత్తిడి తెచ్చిన అపర చాణుక్యునిగా నితీశ్ కుమార్ జాతీయ నాయకుడు అనేది నాలుగు దశాబ్దాల రాజకీయాలపై అవగాహన ఉన్న ఎవరైనా ఒప్పుకోవలసిన విషయమే. జాతీయస్థాయి నాయకత్వ లేమితో బాదపడుతున్న ప్రతిపక్షాలకు



నాయకత్వం వహించగలిగే అవకాశం, వహించాల్సిన గురుతర భాద్యత నితీష్ కుమార్ మీద ఎంతైనా ఉన్నది. విలువలే ఆదారంగా రాజకీయాలు నడిపిన నాటి తరానికి, పదవులే ఆలంబనగా రాజకీయాలు నడిపిస్తున్న నేటి తరానికి మద్య వారదిగా అది వారి నైతికభాద్యత.

సమాఖ్య స్ఫూర్తికి సవాళ్లు ఎదురవుతున్న నేటి తరుణంలో, కమ్ముకొస్తున్న యుద్ధ మేఘాలు, దారితప్పుతున్న వితండవాదాలు జాతిని కలవరపెడుతున్న సమయంలో క్రియాశీలకంగా వ్యవహరించాల్సింది పోయి నితీష్ కుమార్ రాజీపడిపోవటం శోచనీయం. అయినా నెలల తరబడి దానా స్కాం లో జైలు జీవితం గడిపిన లాలు ప్రసాద్ యాదవ్ తో పొత్తులు కుదుర్చుకున్నప్పుడు కానరాని అవినీతి, లాలూ తో కలిసి ఒకేవేదికపై మోడీ వ్యతిరేక ప్రచారం చేసినప్పుడు కానరాని అవినీతి, ఆర్.జే.డీ.తో పొత్తుల ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పుడు అగుపడని అవినీతి, కేవలం సి.బీ.ఐ. చార్జిషీట్ దాఖలు చేయగానే అగుపించిందా, అలా చెబితే నమ్మేంత వెర్రిమాలోకాల ప్రజలు. బ్లాక్ మెయిల్ రాజకీయాలను ఎదుర్కోవాల్సింది పోయి పోరాట పంథానే వదిలేయటం ఎంతవరకు సమంజసం? విలువలతో కూడిన రాజకీయాలు కొనసాగించాల్సిన పరిణతి చెందిన నాయకుడు కూడా పదవులే లక్ష్యంగా రాజకీయాలు చేయటం ప్రజాస్వామ్యవాదులకు ఆశనిపాతమే. మహాత్మా గాంధీ, జయప్రకాష్ నారాయణ, దీన దయాళ్ ఉపాధ్యాయ, అటల్ బిహారీ వాజ్పాయ్, సర్దార్ పటేల్, అంబేద్కర్ లాంటి ఎందరో మహానుభావులు పదవులకోసం కాకుండా, బలమైన ప్రభుత్వాల కోసం, రాజకీయ విలువల పరిరక్షణ లక్ష్యంగా తమ రాజకీయ ప్రస్తానాన్ని కొనసాగించారు, వారి అడుగుజాడల్లో నడచిన నాటితరం యువ నాయకుడు నితీష్ కుమార్ రాజకీయజీవిత చరమాంకంలో పదవీ రాజకీయాలు చేయడం బాదాకరం. నాటి మృత్యు బేహారీ నేడు మిత్రుడేలా అయ్యాడో ప్రతిపక్షానికి, ప్రజాస్వామ్య వాదులకు కాకపోయినా బిజేపీ కి వ్యతిరేకంగా తనకు అనుకూలంగా ఓట్లేసిన ప్రజానీకానికి చెప్పాల్సిన భాద్యత నితీష్ కుమార్ మీద ఉన్నది. వారికి బీ.జే.పీ తో స్నేహం నల్లేరుమీద నడక ఎంతమాత్రం కాదు. జనతా దళ్ జాతీయ అధ్యక్షునిగా కాశ్మీర్ అంశం, పశువద నిషేధం, అయోధ్య రామాలయ నిర్మాణం, వివిధ రాష్ట్రాల్లో జరుగుతున్న అనైతిక సమీకరణాలు, అధికార కేంద్రీకరణ లాంటి అనేక విషయాల్లో అధికార పార్టీని సమర్తించడం ఆషామాషీ వ్యవహారం కాదు. స్వయంక్రుతాపరాదం తో నితీష్ కుమార్ తన స్తాయిని జాతీయ స్థాయి నుండి రాష్ట్ర స్థాయికే పరిమితం చేసుకున్నాడా అనేది భవిష్యత్తే తెలుస్తుంది. ఏది ఏమైనా వారి నిర్ణయం ప్రజాస్వామ్యానికి అపశకునమే .

చరిత్రలో ఈరోజు

ఆగస్టు 9

జననాలు

1889: చిలుకూరి నారాయణరావు, భాషావేత్త, చరిత్రకారుడు
1754 : పియరి చార్లెస్ లీ ఎన్ఫెంట్ సివిల్ ఇంజనీరు, ఆర్కిటెక్ట్.
1910: రేలంగి వెంకట్రామయ్య, పద్మశ్రీ అవార్డు పొందిన మొదటి హాస్యనటుడు.
1932: జాలాది రాజారావు, ప్రముఖ తెలుగు రచయిత.
1970: రావు రమేష్, భారతీయ సిని, టీవి నటుడు.
1975: మహేష్ బాబు, తెలుగు సినిమా నటుడు.

మరణాలు

1948: యల్లాప్రగడ సుబ్బారావు, భారతీయ వైద్య శాస్త్రజ్ఞుడు.

చిలుకూరి నారాయణరావు


చిలుకూరి నారాయణరావు (ఆగస్టు 9, 1889–జూన్ 22, 1951) భాషావేత్త, చరిత్రకారుడు మరియు సంస్కృతాంధ్ర పండితుడు. పద కొండవ శతాబ్దం నాటి ఆంధ్ర భాష గురించి పరిశోధన చేసి డాక్టరేట్ పట్టా పొందాడు. ఉత్తర సర్కారు జిల్లాలలో ఇంగ్లీషు బోధన విధానం ప్రచారం చేయటానికి జె.ఎ.యేట్స్తో కలిసి కొంతకాలం పాఠశాల పరీక్షకుడుగా పనిచేశాడు. తరువాత అనంతపురం దత్తమండల కళాశాల (తరువాతి కాలంలో గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజీ)లో ఆంధ్రోపన్యాసకుడిగా చాలా కాలం పనిచేశాడు. ఈయన ఆంధ్ర విశ్వకళా పరిషత్తుచే 'కళా ప్రపూర్ణ' బిరుదును, కాశీ సంస్కృత విద్యాపీఠంచే 'మహోపా ధ్యాయ' బిరుదును పొందాడు. 'ఆంధ్ర బెర్నార్డ్ షా' అనే బిరుదుకూడ ఇతనికి ఉంది.

జాలాది



జాలాదిగా ప్రసిద్ధుడైన జాలాది రాజారావు (ఆగస్టు 9, 1932 – అక్టోబరు 14, 2011) ప్రముఖ తెలుగు రచయిత. ఈయన 275 సినిమాలకు 1500 పైగా పాటలు రచించాడు. 1932, ఆగస్టు 9 న కృష్ణాజిల్లా దొండపాడులో జన్మించారు. నల్లగా ఉండటంతో వివక్షను ఎదుర్కొన్నానని చెప్పేవారు. ఈయన పలు సాంఘిక నాటకాలు రచిం చాడు. 1000 దాకా కవితలు రాశారు. కనులు తెరిస్తే ఉయ్యాల కనులు మూస్తే మొయ్యాల అని జీవిత సారాన్ని ఒక్క వాక్యంలో చెప్పిన కవి. ప్రజాదరణ పొందిన పాటలు: పల్లెసీమ (1977) – సూరట్టుకు జారతాదీ సిటుక్కు సిటుక్కు వానచుక్కా; దేవుడే గెలిచాడు–ఈ కాలం పది కాలాలు బతకాలనీ; ప్రాణం ఖరీదు (1978) – యాతమేసి తోడినా ఏరు ఎండదు .. పొగిలి పొగిలి ఏడ్చినా పొంత నిండదు.

యల్లాప్రగడ సుబ్బారావు



యల్లాప్రగడ సుబ్బారావు (జనవరి 12, 1895 – ఆగస్టు 9, 1948) భారత దేశానికి చెందిన వైద్య శాస్త్రజ్ఞులలో చాలా ప్రసిద్ధి చెందిన వ్యక్తి. లెడర్లీ ప్రయోగశాలలో వైద్యబృందం నాయకులుగా ఫోలిక్ ఆమ్లం యొక్క నిజస్వరూపాన్ని కనుగొన్నాడు. అందులోని బంగారు వన్నె భస్మం స్ప్రూ వ్యాధి, మక్రోసైటిక్ అనీమియా అను రక్తహీనత వల్ల కలిగే వ్యాధి నిర్మూలనకు అసమానమైన, అద్భుతమైన మందుగా నిర్ణ యింపబడింది. క్షయరోగ నివారణియగు బసోనికోటి నికాసిడ్, హైడ్రాక్సైడ్ మందులను కనుగొన్నారు. బోదకాలు, టైఫాయిడ్, పాండురోగం మున్నగు వ్యాధులకు పూర్తిగా నిర్మూలింపగల మం దులను కనుగొన్నాడు. హార్వర్డ్ స్కూల్ ఆఫ్ ట్రాపికల్ మెడిసిన్ నుండి డిప్లొమా పొందిన తర్వాత, హార్వర్డ్‌లో తనకు ఆచార్య పదవి తిరస్క రించడము వలన ఈయన లెడర్లీ ప్రయోగశాలలో చేరాడు. ఈయన రూపొందించిన హెట్రజాన్ అను డ్రగ్ ప్రపంచ ఆరోగ్య సంస్థచే ఫైలేరి యాసిస్ నివారణకు ఉపయోగించబడింది. సుబ్బారావు పర్యవేక్షణలో బెంజమిన్ డుగ్గర్ 1945లో ప్రపంచములోనే మొట్టమొదటి టెట్రాసైక్లిన్ యాంటీబయాటిక్ అయిన ఆరియోమైసిన్ను కనుగొనెను.

ఆదివాసీ గిరిజన అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం



– డా. సిలువేరు హరినాథ్

- ఆగస్టు 9, ప్రపంచ ఆదివాసీ దినోత్సవం
- తెలంగాణాలో 32 తెగలతో జనాభా 32.87 లక్షలు
- 10.59 శాతం జనాభా పట్టణాల్లో నివసిస్తున్నారు
- బడ్జెట్‌లో 8165.87 కోట్లు కేటాయించింది
- 6 నుండి 10 శాతం రిజర్వేషన్లు పెంపుకు అసెంబ్లీ తీర్మానం

కొండ కోనలు.. దట్టమైన అడవి.. వాగులు వంకల నడుమ జీవించే ఆదివాసి గిరిజనులు ఆత్యధికంగా నాగరిక సమాజానికి దూరంగానే ఉంటున్నారు. అడవినే నమ్ముకొని బ్రతికే వీరికి ఉమ్మడి రాష్ట్రంలో అన్నింటా అన్యాయమే జరిగింది. ఆదివాసి గిరిజన సమగ్ర అభివృద్ధిపై గతంలో బి.ఎన్. లోకూర్, డా" బాల్ చంద్ర ముంగేకర్ మరియు దిలీప్‌సింగ్ భూరియా కమిషన్లు అనేక సంస్కరణలు చేయాలని సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. తెలంగాణ ప్రాంతంలో 32 తెగలతో అల్లుకున్న వీరి జనాభా 32.87 లక్షలు. రాష్ట్ర జనాభాలో వీరు 9.08 శాతం పురుషుల జనాభా 50.5 శాతం కాగా స్త్రీల జనాభా 49.5 శాతం. ఆదివాసి గిరిజనుల్లో అనేక జాతులు అంతరించి పోతుండగా కొన్ని జాతుల జనాభా గణనీయంగా పెరుగుతూ వస్తుంది. ముఖ్యంగా లంబాడ జనాభా 20.46 లక్షలు ఉండగా కోయ 4.86 లక్షల మంది గోండు 2.98 లక్షలు అలాగే ఎరుకల 1.44 లక్షల మంది ఉన్నారు. అంతరించిపోతున్న తెగలల్లో కోలమ్ 44805 మంది జనాభాతో, చెంచులు 16,912, కొండరెడ్డి 7997 అలాగే తోటి 4811 మంది జనాభాతో చివరి స్థానాలల్లో ఉన్నాయి. అత్యధికంగా అంటే 89.41 శాతం ఆదివాసి గిరిజనులు గ్రామీణ ప్రాంతాల్లోనే జీవిస్తున్నారు. మిగతా 10.59 శాతం జనాభా పట్టణ ప్రాంతంలో నివసిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలల్లో జీవించే ఆదివాసీ గిరిజనులకు వ్యవసాయం మీదనే ఆధారపడి జీవిస్తున్నారు. ఎక్కువశాతం మహిళలు వ్యవసాయ కూలీలుగా పనిచేయడం వల్ల అనేమియ వ్యాధితో భాదపడుతున్న వారు 68.5 శాతం మంది ఉన్నారు. వీరికి సరైన ఆహార పదార్థాలు దొరకకపోవడం వల్ల వీరికి పుట్టిన పిల్లలు సుమారూ 35.8 శాతం మంది సంవత్సరం దాటకముందే మరణిస్తున్నారు. వీరికి పేదరికం కూడా తోడవడంతో పుట్టిన బిడ్డలను అంగడిలో సరుకులా అమ్ముతూనే ఉన్నారు. రాష్ట్రంలో సుమారు 45.3 శాతం మంది ఆదివాసీ గిరిజనులు అర్ధఆకలితో పేదరికంలో మగ్గుతున్నారు. ఈ పేదరికాన్ని రూపుమాపేందుకు తెలంగాణ ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తుందని చెప్పవచ్చు. కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు గారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక ఆదివాసి గిరిజన అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ వస్తున్నారు. ముఖ్యంగా విద్యా, వైద్య, ఉద్యోగ రంగాలల్లో అభి వృద్ధికి బాటలు వేస్తున్నారు. వీరి అభివృద్ధి కోసం 2017–18 ఆర్థిక బడ్జెట్‌లో 8165.87 కోట్లు కేటాయించింది.

దేశ అభివృద్ధిలో విద్యారంగ అభివృద్ధి ఎంతో కీలకమైనది. అందువల్ల ఈనాడు ఆదివాసి గిరిజన విద్యాసంస్థలను బలోపేతం చేస్తున్నది ప్రభుత్వం. మారుమూల తండాలల్లో ఉంటూ ఏళ్ళ తరబడి విద్య విజ్ఞానానికి దూరంగా ఉన్న వీరి పట్ల ప్రభుత్వం వీరు చదువుకునే విద్యాలయాల అభివృద్ధిపై దృష్టి సారించింది. అందువల్ల ఈనాడు విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు వస్తున్నాయి.

ఆదివాసీ గిరిజన ప్రాంతాలల్లో 1342 ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 27,345 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఈ పాఠశాలలు అభివృద్ధి కోసం రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ నిధుల కింద 1681 లక్షల రూపాయలు ఈ ఆర్థిక సంవత్సరంలో కేటాయించింది. అలాగే సర్వశిక్ష అభియాన్ నిధుల కింద 12925 లక్షలు కేటాయించింది. అంతేకాదు ప్రస్తుతం 145 గిరిజన సంక్షేమ పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 34,176 మంది విద్యార్థులు 2016–17 విద్యాసంవత్సరంలో చేరారు. వీటి అభివృద్ధి కోసం విద్యార్థులకు అత్యున్నత విద్యా సౌకర్యాల కోసం 24519.31 లక్షలు కేటాయించింది. ఈ విద్యార్థులు మధ్యలో చదువు మానేయకుండా ఉన్నత శిఖరాలకు చేరుకునేందుకు వీలుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ విద్యాసంవత్సరంలో 15 మహిళా రెసిడెన్షియల్ డిగ్రి కళాశాలలు మరియు 7 బాలుర రెసిడెన్షియల్ డిగ్రి కళాశాలలు ప్రారంభించి తన చిత్తశుద్ధిని నిరూపించుకుంది ప్రభుత్వం. దీనివల్ల ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ఎంతో ఉపయోగం కానుంది. అలాగే ఆదివాసి గిరిజన విద్యార్థులను ఉన్నత విద్యారంగంలో ప్రోత్సహించేందుకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓవర్‌సిస్ విద్యానిధిని ఏర్పాటుచేసి విదేశాల్లో చదువుకునేందుకు అర్హులైన ప్రతి విద్యార్థికి 20 లక్షల మేర ఆర్థికసహాయం చేస్తుంది.





ఆదివాసీ గిరిజన ప్రాంతాలల్లో చినుకుపడితే చాలు విషజ్వరాలు విజృంభిస్తుంటాయి. ప్రజలు అనారోగ్యం పాలౌతారు. ధవఖానాలకు వెళ్ళాలంటే కిలోమీటర్ల కొద్ది నడవాల్సిందే. ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స చేయించుకొని ఆర్థికంగా నష్టపోవాల్సిందే. అందువల్ల ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలల్లో ఉంటే టువంటి ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధికి శ్రీకారం చుట్టింది. అత్యున్నత సౌకర్యాలు కల్పిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తుంది. ప్రభుత్వ ఆసుపత్రులల్లోనే ప్రసవం జరిగేలా ప్రోత్సహిస్తుంది. రాష్ట్రంలోని ఆదివాసీ గిరిజన ప్రాంతాలల్లో ప్రైమరీ హెల్త్ సెంటర్లు 63.69 శాతం అందుబాటులో ఉండగా సబ్‌సెంటర్లు 71.29 శాతం ఉన్నాయి. అలాగే కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు 63.88 శాతం ప్రజలు సౌకర్యార్థం పనిచేస్తున్నాయి. వీటిని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. అలాగే జనాభాకు తగ్గట్లు ఆసుపత్రులు నిర్మించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది.

ఆదివాసీ గిరిజనులు అత్యవసర సమయాల్లో పట్టణాలకు వచ్చేందుకు సరైన రోడ్డు లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులకు గురౌతున్నారు. దీనివల్ల రవాణా సౌకర్యం ఇబ్బందిగా మారుతుంది. ఇక ఆ పరిస్థితి ఉండకపోవచ్చు. ఆదివాసీ గిరిజనులు నివసించే గ్రామపంచాయితీలు, నివాసప్రాంతాలు రవాణా సౌకర్యం కల్పించనుంది ప్రభుత్వం. అందులో భాగంగానే రాష్ట్రంలోని 17 జిల్లాల పరిధిలోని ఆదివాసీ గిరిజన తండాలకు 352.32 కిలోమీటర్ల మేర 212 రోడ్ల నిర్మాణం కోసం ఈ ఆర్థిక బడ్జెట్‌లో పేర్కొన్నట్లుగా 203.12 కోట్ల రూపాయలు మంజూరు చేసింది ప్రభుత్వం. దీని ద్వారా తండాల నుండి ప్రధాన రహదారులకు రవణా సౌకర్యం మెరుగుపడే అవకాశం ఉంది. ప్రజల కష్టాలు తీరనున్నాయి. అంతేకాదు గత 2016–17 ఆర్థిక బడ్జెట్‌లో 250 కోట్లు కేటాయించి 3953.59 కిలోమీటర్ల పరిధిలో కూడా రోడ్ల సౌకర్యం చేపట్టింది ప్రభుత్వం.

ఆదివాసీ గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం 225.92 కోట్ల రూపాయలతో ఆమోదం కూడా తెలిపింది. గిరిజన సహకార ఆర్థిక సంస్థ ఆధ్వర్యంలో వీటిని అమలు చేయనుంది. ఐ.టి.డి.ఎ మైధాన ప్రాంతాల నుండి ప్రతిపాదనలు పరిశీలించి కార్యచరణ కూడా రూపొందించారు. దీనిద్వారా సుమారు 19934 మందికి లబ్ది చేకూరనుంది. ప్రభుత్వం ఆమోదించిన మొత్తం నిధులల్లో కేంద్ర ప్రభుత్వ వాటా 40.50 కోట్లు కాగా ప్రత్యేక ప్రాజెక్టు కింద 1.72 కోట్లు ఉన్నాయి. ఎన్నో ఏళ్ళుగా తండాలల్లో తమ రాజ్యం కోసం పోరాడుతున్న ఆదివాసీ గిరిజనులకు గ్రామ స్వరాజ్య పాలనలో రాజ్యాధికారం దక్కనుండి. ఆ దిశగా ప్రభుత్వం ప్రస్తుతం 1750 ఆదివాసీ గిరిజన తండాలను గూడేలను గ్రామపంచాయితీలుగా మార్చేందుకు కసర త్తులు వేగవంతం చేస్తుంది. దీనిద్వారా ఆదివాసి గిరిజన ప్రాంతాలల్లో నూతన నాయకత్వం రానుంది.

అలాగే రాష్ట్రంలో ఆదివాసీ గిరిజన జనాభా పెరిగిన నేపథ్యంలో వారికి 6 నుండి 10 శాతం వరకు రిజర్వేషన్లు పెంచేందుకు ఇటీవల అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వం ఆమోదానికి పంపిన విషయం తెలిసిందే ! ఆదివాసీ గిరిజన సంస్కృతి సంప్రదాయాలకు కూడా పెద్దపీట వేస్తుంది ప్రభుత్వం.

రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను నేరవేరుస్తున్న సందర్భంలో ఆ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆదివాసీ గిరిజనులు అభివృద్ధి బాటలో నడుస్తారని ప్రభుత్వానికి బాసటగా నిలుస్తారని ఆశిద్దాం.

మీ లేఖలు, వ్యాసాలు పంపవలసిన చిరునామా:
Editor, Surya, Surya Soudha,
Plot.No.185, MCH no. 258/1/185, Siddi vinayk nagar,
Opp:Hi-Tech City, Hyd-57
Mail: e d i t p a g e @



స్మార్ట్ ఫోన్ వ్యసనం భవిష్యత్ తరాలకు ముప్పు: పరిశోధన

న్యూఢిల్లీ: స్మార్ట్ ఫోన్ వ్యసనం భవిష్యత్ తరాలకు పెను ముప్పుగా మారనుందని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. దాని వివరాల్లోకి వెళ్తే, ట్వెంజ్ అనే అమెరికా పరిశోధకురాలు స్మార్ట్ ఫోన్ వినియోగం-సమాజంలో చోటుచేసుకుంటున్న మార్పులు అంశంపై పరిశోధనలు చేశారు. ఇందులో గత 25 ఏళ్లుగా తరాల వారీగా సమాజంలో చోటుచేసుకున్న మార్పులను ఆమె వివరించారు. ప్రస్తుత యువతరానికి స్మార్ట్ ఫోన్ వ్యసనంగా మారిపోయిందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వ్యసనం వారిని పనికిరానివారిగా తయారు చేస్తూ, వారి విలువైన సమయాన్ని తినేస్తోందని తెలిపారు. ప్రస్తుత యువతరం ముందు తరాల ప్రజల్లా సంతృప్తికరమైన జీవన విధానాన్ని ఆస్వాదించడం లేదని ఆమె పేర్కొన్నారు. 2000-2015 మధ్య కాలంలో స్మార్ట్ ఫోన్ కారణంగా స్నేహితులతో గడిపే వారి సంఖ్య 40 శాతానికి పడిపోయిందని ఆమె తన పరిశోధనలో వెల్లడైనట్టు తెలిపారు. దీని కారణంగా ఒంటరితనం అనుభవిస్తున్నారని, తద్వారా స్మార్ట్ ఫోన్ మైకంలో పడిపోతున్నారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్ లో ఇది తీవ్రమైన దుష్పరిణామాలకు కారణమని ఆమె తెలిపారు.

బిజినెస్

331 డొల్ల కంపెనీలపై సెబీ కొరడా

● కంపెనీల లావాదేవీలను నిలిపివేయాలని ఆదేశం ● జాబితాను విడుదల చేసిన కార్పొరేట్ మంత్రిత్వ శాఖ ● బీఎస్ఈ, ఎన్ఎస్ఈ, మెట్రోపాలిటన్ స్టాక్ ఎక్స్ఛేంజీలకు అందిన ఆదేశాలు ● ఫలితంగా భారీగా నష్టపోయిన స్టాక్ మార్కెట్ ● రూ. 9 వేల కోట్ల ఇన్వెస్టర్ల సంపద బ్లాక్ లిస్టులోకి

ముంబై: మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ 331 డొల్ల కంపెనీలపై కొరడా ఝుళిపించింది. సదరు కంపెనీల లావాదేవీలను నెలపాటు నిలిపివేయాలని స్టాక్ ఎక్స్ఛేంజీలకు సూచించింది. 331 కంపెనీలు డొల్ల కంపెనీలుగా అనుమానిస్తూ కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ జాబితాను విడుదల చేసిన నేపథ్యంలో సెబీ ఈ చర్యలు చేపట్టింది. ఈ మేరకు బీఎస్ఈ, ఎన్ఎస్ఈ, మెట్రోపాలిటన్ స్టాక్ ఎక్స్ఛేంజీలకు ఆదేశాలిచ్చింది. ఆయా డొల్ల కంపెనీలను స్టేజ్-4 గ్రేడెడ్ సర్వేలెన్స్ మెజర్ (జీఎస్ఎం)లో ఉంచాలని సూచించింది. స్టేజ్-4 పరిధిలో ఉన్న కంపెనీలకు నెలకు ఒక్కసారి మాత్రమే ట్రేడింగ్‌కు అవకాశం ఉంటుంది. వీటిపై ఆడిట్ నిర్వహించాలని, అవసరమైతే ఫోరెన్సిక్ ఆడిట్‌ను నిర్వహించాలని సూచించింది.

సెబీ చర్యలతో మార్కెట్‌లపై ప్రభావం పడింది. దీంతో బీఎస్ఈ సెన్సెక్స్ , నిఫ్టీ-50 షేర్లు పడిపోయాయి. అయితే, సెబీ చర్యల వల్లే మార్కెట్ పడిపోలేదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఆయిల్ అండ్ గ్యాస్, బ్యాంకింగ్ రంగాల్లో లాభాల స్వీకరణకు మొగ్గు చూపడం వల్లే మార్కెట్‌లు నష్టాలు చవిచూశాయని అంటున్నారు.



40 లక్షలకు పైగా పన్ను ఎగవేసిన భారతీ సిమెంట్స్: 2012 నుంచి 2015-16 ఆర్థిక సంవత్సరాల మధ్య వివిధ కంపెనీల ఆదాయపు పన్ను చెల్లింపు వివరాలపై రూపొందించిన నివేదికను పార్లమెంటుకు కాగ్ సమర్పించింది. భారీగా ఆదాయం ఉండే కంపెనీలకు అందిస్తున్న ప్రోత్సాహకాలను అడ్డం పెట్టుకుని కొన్ని కంపెనీలు అవకతవకలకు పాల్పడుతున్నాయని, ఆదాయపు పన్నును ఎగవేస్తున్నాయని ఈ సందర్భంగా కాగ్ తన నివేదికలో పేర్కొంది. ఇలాంటి కంపెనీల లిస్ట్ లో ఇరు తెలుగు రాష్ట్రాలకు చెందిన కంపెనీలు ఉన్నాయి. వీటిలో వైసీపీ అధినేత జగన్‌కు చెందిన భారతి సిమెంట్ కూడా ఉండటం చర్చనీయాంశంగా మారింది.


తమ సంస్థకు చెందిన కొన్ని ఆస్తులు చట్టపరమైన చిక్కుల్లో ఉన్నాయంటూ భారతీ సిమెంట్ కొంత ఆదాయాన్ని తన లాభాల్లో చూపించలేదు. తద్వారా రూ. 40.63 లక్షల ఇన్‌కమ్ ట్యాక్స్‌ను చెల్లించలేదని కాగ్ తెలిపింది. ఇదే తరహాలో సోమా ఎంటర్ ప్రైజెస్ రూ. 98.24 కోట్లను సబ్ కాంట్రాక్టర్‌కు చెల్లించకుండానే, చెల్లించినట్టు చూపెడుతూ రూ. 20.05 కోట్ల పన్నును ఎగవేసింది. డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ కూడా రూ. 20.31 కోట్లను చెల్లించలేదు.

8-8-2017 ... మార్కెట్ సమాచారం

సెన్సెక్స్	
ఆరంభం	32,187.25
గరిష్ఠం	32,494.61
కనిష్ఠం	32,121.63
ముగింపు	**32,014.19**
మార్పు (పా)	-259.48
మార్పు (శా)	-0.73

నిఫ్టీ	
ఆరంభం	10,068.35
గరిష్ఠం	10,083.80
కనిష్ఠం	9,947.00
ముగింపు	**9,978.55**
మార్పు (పా)	-78.85
మార్పు (శా)	-0.78

ఎన్ఎస్ఈ ఇండియా మార్కెట్ గ్రాఫ్



సెక్టోరల్ ఇండెక్స్‌లు

ఇండెక్స్	ప్రస్తుతం	మార్పు (పా)	మార్పు (శా)
S&P BSE SENSEX 50	10,360.01	-87.85	-0.84
S&P BSE SENSEX Next 50	34,016.69	-390.36	-1.13
S&P BSE 100	10,369.81	-92.94	-0.89
S&P BSE MidCap	15,413.15	-187.12	-1.20

అత్యధిక లాభాల్లో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
PCJEWELLER	291.15	+20.20	+7.46
DBL	577.65	+39.70	+7.38
JUBLFOOD	1333.25	+68.30	+5.40
MRPL	138.95	+7.05	+5.34
CENTURYTEX	1282.90	+59.10	+4.83

భారీ నష్టంలో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
HDIL	56.35	-13.00	-18.75
SINTEX	31.75	-4.40	-12.17
JPASSOCIAT	26.15	-2.85	-9.83
UNITECH	8.06	-0.79	-8.93
DLF	178.50	-12.95	-6.76

టాప్ టర్నోవర్

కంపెనీ (కోడ్)	ధర (రూ)	టర్నోవర్	వాల్యూమ్
INFRATEL	382.05	3421.08	89766314
INDUSINDBK	1637.00	93.51	571166
TATASTEEL	615.75	91.29	1474285
IBREALEST	253.45	65.03	2532640
CENTURYTEX	1282.90	64.63	512718

రూపాయి మారకపు విలువ

కరెన్సీ	మారకపు విలువ	కరెన్సీ	మారకపు విలువ
డాలర్	63.7382	యూరో	75.2876
యన్	57.6300	పౌండ్	83.1465

ఉద్యోగులకు హెచ్1బీ ఇబ్బందులు

● భారత ఐటీ ఉద్యోగులపైనే పెను ప్రభావం ● ఏటా 20 వేల వీసాల కట్ ● అత్యున్నత డిగ్రీ కలిగి ఉంటే మాత్రమే ● చట్టాలను సవరించిన అమెరికా ప్రభుత్వం



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాలనలో వచ్చిన కొత్త వీసా నియమాలు భారతీయ ఐటీ ఉద్యోగులకు కొత్త ఇబ్బందులు తెచ్చిపెడుతున్నాయి. అమెరికా ఐటీ రంగంలో 15 శాతం మంది ఉద్యోగులు భారత్కు చెందిన వారే కావడంతో ఇది పెద్ద సమస్యగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రతి ఏడాది జారీ చేసే 65 వేల హెచ్1బీ వీసాల్లో 20 వేలకి పైగా వీసాలు అత్యున్నత డిగ్రీ ఉన్న విదేశీయులకే జారీ చేస్తున్నారు.

ఈ వీసా ద్వారా అమెరికా ఇమ్మిగ్రేషన్ అండ్ నేషనాలిటీ చట్టం, సెక్షన్ 101(1)(ఎ)(17)(హెచ్) ప్రకారం అమెరికా కంపెనీలు తమ దగ్గర పనిచేసే విదేశీ ఉద్యోగులకు అమెరికాలో నివాసం ఏర్పాటు చేసే అవకాశం కలుగుతుంది. ముఖ్యంగా ఐటీ కంపెనీల్లో అత్యంత నైపుణ్యాలు కలిగిన ఉద్యోగులకు ఈ వీసాలు జారీ చేస్తారు. ట్రంప్ పాలన వచ్చాక ఉద్యోగాల విషయంలో అమెరికన్లకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశాలు రావడంతో, వాటి నుంచి తప్పించుకోవడానికి తక్కువ జీతానికి పనిచేసే విదేశీ ఉద్యోగులను ఐటీ కంపెనీలు ఔట్సోర్సింగ్ విధానం ద్వారా తీసుకున్నాయి. దీంతో హెచ్1బీ వీసాల నియమాలను ట్రంప్ ప్రభుత్వం సవరించింది. కొత్త నిబంధనల ప్రకారం హెచ్1బీ కోసం దరఖాస్తు చేసుకునే వారు తమ వృత్తిగత సంబంధ ధ్రువపత్రాలన్నీ జతచేయాల్సి ఉంటుంది. అలాగే తమ కళాశాల విద్య పత్రాలను కూడా అందించాలి. ఆ తర్వాత జారీ అయిన హెచ్1బీ వీసాతో మూడేళ్లపాటు అమెరికాలో ఉద్యోగం చేసుకోవచ్చు. దాన్ని మరో మూడేళ్లకు పొడిగించుకునే అవకాశం కూడా ఉంటుంది. అలాగే ఈ నిబంధనల ప్రకారం కంపెనీ ముందుగా తమ అవసరాలకు తగిన అమెరికన్ లభించకపోతేనే విదేశీ ఉద్యోగిని నియమించుకోవాల్సి ఉంటుంది. అంతేకాకుండా హెచ్1బీ వీసా ద్వారా నియమించుకున్న విదేశీ ఉద్యోగి తనకు నచ్చిన విధంగా కంపెనీలు మారడానికి వీల్లేదు. ఈ కొత్త నిబంధనల నేపథ్యంలో హెచ్1బీ వీసాకు దరఖాస్తు చేసుకునే వారి సంఖ్య కూడా తగ్గుతున్నట్లు ఓ సర్వేలో తేలింది. భవిష్యత్తులో మరింత తగ్గే అవకాశం ఉన్నట్లు సర్వే పేర్కొంది.

డ్యూరోఫ్లెక్స్ 'ఎనర్జైజ్' శ్రేణి ఆవిష్కరణ



హైదరాబాద్: భారతదేశంలోనే అతిపెద్ద స్లీప్, కంఫర్ట్ ఉత్పత్తిదారు డ్యూరోఫ్లెక్స్ భారత క్రికెట్ జట్టు మాజీ ప్రధాన కోచ్ అనిల్ కుంబ్లేతో కలిసి డిజైనర్ మ్యాట్రెసెస్ ఎనర్జైజ్ శ్రేణిని ఆవిష్కరించింది. దేశవ్యాప్తంగా ఉన్న 700లకు పైగా పంపిణీదారులు, డీలర్లకు వీటిని అందించింది. ఈ సందర్భంగా అనిల్‌కుంబ్లే మాట్లాడుతూ ఒక క్రీడాకారుడిగా, నిద్ర ప్రాముఖ్యత గురించి నాకు తెలుసు. అలసట నుండి తిరిగి కోలుకునేందుకు మంచి నిద్ర అవసరం. నిద్ర వలన రీఛార్జ్ అయ్యామనే భావన కలుగుతుంది. ఇది సౌకర్యవంతమైన మాట్రెసెస్‌పై ఆధారపడి ఉంటుంది. నిద్ర అవసరాలను తీర్చడంలో డ్యూరోఫ్లెక్స్ ఛాంపియన్ అయినందుకు నాకు సంతోషంగా ఉందన్నారు.

నైపుణ్యాల శిక్షణ దిశగా టాప్‌మీ

విశాఖపట్టణం: జాదూ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన టాప్ మీ దేశంలో నూతన ఉద్యోగ అవకాశాల కల్పనకు అనుగుణంగా యువతకు వివిధ నైపుణ్యాలలో శిక్షణ అందించనున్నట్లు వెల్లడించింది. ఈ సందర్భంగా టాప్ మీ సహ భాగస్వామి స్నేహాంశు గాంధీ మాట్లాడుతూ మేము ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహాన్ని అందించాలనుకుంటున్నాం. దీనిలో భాగంగా యువతకు వివిధ రంగాల్లో నిపుణత సాధించేందుకు శిక్షణ ఇవ్వాలని భావిస్తున్నాం. ఇందుకోసం పలు సంస్థలతో భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకుని ముందుకు సాగుతున్నామన్నారు. దీనిలో భాగంగా వివిధ భాషలతో కూడిని సాఫ్ట్‌వేర్‌ను రూపొందించాలని భావిస్తున్నాం. అలాగే ప్రత్యేక మొబైల్ యాప్‌ను కూడా త్వరలో తీసుకురానున్నామని తెలిపారు.

యుఎస్ మార్కెట్‌లోకి టైటాన్

హైదరాబాద్: ప్రముఖ ఈ కామర్స్ దిగ్గజం అమెజాన్ తాజాగా ఇండియన్ లైఫ్ స్టయిల్ బ్రాండ్ టైటాన్‌తో భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకుంది. దీని ద్వారా టైటాన్ బ్రాండ్ 30కి పైగా దేశాల్లో ప్రాచుర్యం పొందనుంది. అలాగే అమెజాన్ సాయంతో యుఎస్ మార్కెట్‌లోకి కాలుమోపడం ద్వారా అక్కడి వినియోగదారులకు అందుబాటులోకి రానుంది. అమెజాన్‌కు యుఎస్‌లో విస్తృతమైన మార్కెట్ ఉంది. ఈ నేపథ్యంలో ఈ భాగస్వామ్యం టైటాన్‌కు వ్యాపార విస్తరణకు దోహదపడనుంది. ఈ సందర్భంగా టైటాన్ కంపెనీ లిమిటెడ్ సిఇఓ రవికాంత్ మాట్లాడుతూ ప్రతీ మూడు సెకెన్లకు ఒక టైటాన్ ఉత్పత్తి విక్రయమవుతోంది. ఈ నేపథ్యంలో యుఎస్‌లో కాలు మోపడం ద్వారా మరింత ప్రయోజనం చేకూరుతుందని భావిస్తున్నామన్నారు.

జీఎస్టీ పన్ను రేట్లలో అవకతవకలు

20 వస్తువులపై తగ్గనున్న రేటు

న్యూఢిల్లీ: ప్రజలు నిత్యమూ వాడే 20 రకాల వస్తువులపై జీఎస్టీ (గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్) తగ్గనుంది. ఈ వస్తువుల పన్ను రేట్లను నిర్ణయించిన వేళ, కొన్ని అవకతవకలు జరిగాయని తేల్చిన ఫిట్ మెంట్ కమిటీ, వాటిని సరిదిద్దాలని వస్తు సేవల పన్ను మండలికి సూచించగా, దీనిపై వచ్చే నెల 9న హైదరాబాద్ లో జరిగే సమావేశంలో తుది నిర్ణయం తీసుకునే అవకాశాలు ఉన్నాయి. కాగా, ప్రస్తుతం బ్రాండెడ్ ఆహార ఉత్పత్తులపై 5 శాతం పన్ను ఉండగా, అన్ బ్రాండెడ్ వస్తువులపై పన్ను లేదన్న సంగతి తెలిసిందే. దీంతో పన్ను భారాన్ని తప్పించుకునేందుకు తమ ప్రొడక్టులను బ్రాండెడ్ జాబితా నుంచి పలు కంపెనీలు ఉపసంహరించుకుంటున్నాయి. ఇదే విషయమై ఆలోచనలో పడ్డ కేంద్రం మే 15 నాటికి ఏ ఆహార ఉత్పత్తులైతే బ్రాండెడ్ జాబితాలో ఉంటాయో వాటన్నింటిపైనా 5 శాతం పన్ను కొనసాగేలా నిర్ణయం వెలువడే అవకాశాలు ఉన్నట్టు తెలుస్తోంది.

హృతిక్ రోషన్‌కు రూ.100 కోట్ల భారీ డీల్

న్యూఢిల్లీ: క్యూర్.ఫిట్ అనే హెల్త్ అండ్ వెల్నెస్ స్టార్టప్ సంస్థకు బ్రాండ్ అంబాసిడర్గా వ్యవహరించడం కోసం బాలీవుడ్ నటుడు హృతిక్ రోషన్ రూ. 100 కోట్ల ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఓ స్టార్టప్ సంస్థ ఇంత పెద్ద మొత్తం ఆఫర్ చేయడం ఇదే తొలిసారని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఆ సంస్థతో కలిసి సదరు బాలీవుడ్ హీరో ఐదేళ్లు పనిచేయనున్నాడు. తమ సంస్థలో భాగస్వామ్యం, పెట్టుబడి వంటి తదితర రూపాల్లో హృతిక్కి ఇంత మొత్తాన్ని ఆ సంస్థ అందించనుంది. ఆ కంపెనీ కోసం హతిక్ రోషన్ తన సొంత సంస్థ హెచ్ఆర్ఎక్స్ స్పెషలైజ్డ్ వర్క్అవుట్ ప్రణాళికను డిజైన్ చేశారు.

లెక్సస్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ప్రారంభం



న్యూఢిల్లీ: విలాసవంతమైన వాహన తయారీసంస్థ లెక్సస్ దేశంలో తన నాలుగో షోరూమ్‌ను ప్రారంభించింది. లెక్సస్ గెస్ట్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ (జీఈసీ)లు ఇప్పుడు న్యూఢిల్లీ, గురుగావ్, ముంబైతో పాటు నూతనంగా బెంగళూరులో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా లెక్సస్ ఇండియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అకితొషి తకెమురా మాట్లాడుతూ మా వాహనాల ద్వారా బ్రాండ్ ప్యాషన్‌ను అనుభూతి చెందాలని, ఏదేని లెక్సస్ గెస్ట్ ఎక్స్‌పీరియెన్స్ సెంటర్‌లో లెక్సస్‌కు మాత్రమే పరిమితమైన అతిథి అనుభూతిని పొందాలని మేము కోరుకుంటున్నాం. అలాగే ఏ రెండు లెక్సస్ గెస్ట్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్లు కూడా ఒకేలా ఉండవు. ప్రతీ ఒక్కటి కూడా స్థానిక అభిరుచులకు అనుగుణంగా విభిన్నంగా డిజైన్ చేయబడి ఉంటుంది. అతిథులకు ప్రత్యేకమైన అనుభూతులను అందిస్తుందన్నారు.

బాష్ హై ప్రెషర్ వాషర్ శ్రేణి



హైదరాబాద్: నిర్మాణ రంగం, ఉడ్‌వర్కింగ్, మెటల్ వర్కింగ్ పరిశ్రమలకు అవసరమైన సంపూర్ణ శ్రేణి పవర్‌టూల్స్ తయారీ లో అగ్రగామి సంస్థ బాష్ పవర్ టూల్స్ ఇండియా తాజాగా నూతన శ్రేణికి చెందిన హై ప్రెషర్ వాషర్స్ (హెచ్‌పీడబ్ల్యూ)ను మార్కెట్లోకి ప్రవేశపెట్టింది. యూనివర్సల్ అక్వాటక్135, అడ్వాన్స్‌డ్ అక్వాటక్150, అడ్వాన్స్‌డ్ అక్వాటక్ 160 హై ప్రెషర్ వాషర్స్ వీటిలో ఉన్నాయి. ఈ ఆవిష్కరణల గురించి బాష్ పవర్ టూల్స్ రీజనల్ సేల్స్ డైరెక్టర్, బిజినెస్ హెడ్ పణీశ్ పి.కె మాట్లాడుతూ మరింత సమర్థంగా పనిచేసేందుకు తోడ్పడే వినూత్న ఉత్పాదనలు, సాంకేతికతలను వినియోగదారులకు అందించేందుకు బాష్ పవర్‌టూల్స్ కట్టుబడి ఉందన్నారు.

వైకుంఠ మహా ప్రస్థానంకు 'స్మార్ట్' అవార్డు



హైదరాబాద్: ప్రముఖ ఫోనెక్స్ గ్రూప్ నకు చెందిన వైకుంఠ మహాప్రస్థానం ప్రతిష్ఠాత్మక స్మార్ట్ సిఎస్ఆర్ ఇనీషియేటివ్ అవార్డును అందుకున్నారు. సింగపూర్‌లో జరిగిన సిఎంఒ అసియన్ అవార్డ్స్ -2017 లో భాగంగా ఈ పురస్కారాన్ని అందజేశారు. బెర్మాడియా గ్రూప్ ఎండి నెడ్ మోడీ చేతుల మీదుగా సంస్థ డైరెక్టర్ నీలేష్ జ్ఞాని ఈ అవార్డును అందుకున్నారు. కాగా స్వచ్ఛభారత్ అభియాన్ కింద ఈ వైకుంఠ మహా ప్రస్థానంను ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఫోనెక్స్ గ్రూప్ చైర్మన్ సురేష్ చుక్కపల్లి మాట్లాడుతూ ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

సప్తన్ స్టోరీస్‌ను అందించనున్న బ్రిటీష్ కౌన్సిల్

హైదరాబాద్: యూకెఇండియా ఇయర్ ఆఫ్ కల్చర్ 2017లో భాగంగా బ్రిటీష్ కౌన్సిల్ ఇండియా ఆర్డ్‌మాన్ యానిమేషన్స్ సహకారంతో సప్తన్ స్టోరిస్‌ను మంగళవారం ప్రారంభించింది. సప్తన్ స్టోరీస్ అనేది ప్రజల భాగస్వామ్యంతో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న ఒక కళా కార్యక్రమం, మొట్టమొదటి సారిగా ప్రజలతోకలిసి భారత్, యూకెకు చెందిన ఏడుగురు ప్రముఖ కళాకారులు సృష్టించిన చిన్న కథలివి. సప్తన్ స్టోరీస్‌లో ప్రేక్షకులు కూడా భాగస్వామ్యులవుతూ ఒక సరికొత్త వెబ్‌సైట్ మరియు కమ్యూనిటీ హబ్‌ల ద్వారా ఆన్‌లైన్లో ఈ కార్యక్రమాలను చూడవచ్చు, కళాకారుల గురించి తెలుసుకోవచ్చు. తమ సొంత కథలను నమోదు చేయవచ్చు మరియు ప్రతివారం చక్కటి కథలను తమ ఓటుతో గెలిపించవచ్చని బ్రిటీష్ కౌన్సిల్ తెలిపింది.

ఇక చేనేత దుస్తులు ఆన్‌లైన్‌లో

తెలంగాణ ప్రభుత్వంతో అమెజాన్ ఇండియా ఒప్పందం



హైదరాబాద్: చేనేత కార్మికులకు, వస్త్రాల తయారీదార్లకు తమ వంతు సహాయం చేయడానికి ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్ ముందుకొచ్చింది. చేనేత ఉత్పత్తులను ఆన్లైన్ ద్వారా విక్రయించడానికి తెలంగాణ ప్రభుత్వంతో అమెజాన్ ఇండియా ఒప్పందం కుదుర్చుకుంది. జాతీయ చేనేత వస్త్రాల దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన 'వోవెన్ 2017' ప్రదర్శనలో అమెజాన్ ఇండియా ఈ ఒప్పందం కుదుర్చుకుంది. ఈ విషయాన్ని వారు ట్వీట్ ద్వారా తెలియజేశారు. అమెజాన్ ఇండియా ట్వీట్కు స్పందనగా మంత్రి కేటీఆర్ కూడా ట్వీట్ చేశారు. 'ఈ భాగస్వామ్యం ఇలాగే కొనసాగి చేనేత దుస్తులను అంతర్జాతీయ మార్కెట్లోకి తీసుకెళ్తారని ఆశిస్తున్నాం' అని ఆయన ట్విట్టర్లో వెల్లడించారు.

త్వరలో అమెజాన్ సూపర్ మార్కెట్

న్యూఢిల్లీ: బిగ్ బజార్ తరహాలో నిత్యావసరాలు, ఆహార పదార్థాల అమ్మకాలను త్వరలో అమెజాన్ ప్రవేశపెట్టనుంది. ఆన్‌లైన్‌తో పాటు, బయట స్టోర్ల ఏర్పాటుతో ఈ అమ్మకాలు కొనసాగించనున్నట్లు తెలుస్తోంది. ఈ దీపావళికి ఆన్లైన్లోనూ, బయట రిటైల్ స్టోర్ల ద్వారా తన అమ్మకాలను అమెజాన్ ప్రారంభించనున్నట్లు సమాచారం. ఇందుకు సంబంధించి అమెజాన్ వారికి ప్రభుత్వ ఆమోదం కూడా లభించినట్లు చెబుతున్నారు. అమెజాన్ రిటైల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో ఈ అమ్మకాలు చేపట్టనుంది. ఇందుకోసం వచ్చే ఐదేళ్లలో 500 మిలియన్ డాలర్లను అమెజాన్ ఖర్చుచేయనుంది. స్థానికంగా ఉత్పత్తి చేసి, తయారు చేసిన పదార్థాలను తమ బ్రాండ్ పేరుతో అమెజాన్ విక్రయించనుంది. ప్రస్తుతం బిగ్బజార్, హైపర్సిటీ వంటి సూపర్ మార్కెట్లతో కలిసి అమెజాన్ నౌ, అమెజాన్ పాంట్రీ సర్వీసుల ద్వారా ప్రముఖ నగరాల్లో నిత్యావసరాలను అమెజాన్ విక్రయిస్తోంది. ఇక ప్రత్యేకంగా తమ బ్రాండ్తో అమెజాన్ అమ్మకాలు ప్రారంభిస్తే, మిగతా రిటైల్ వ్యాపారస్తులకు భారీనష్టం వచ్చే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

ఆగస్టు 9 నుంచి గ్రేట్ ఇండియన్ సేల్: ఆగస్టు 9వ తేదీ రాత్రి 11:59 నుంచి ఆగస్టు 12 వరకూ గ్రేట్ ఇండియన్ సేల్‌ను నిర్వహిస్తున్నట్లు అమెజాన్ డాట్ ఇన్ ప్రకటించింది. ఈ సందర్భంగా 100 మిలియన్ల ఉత్పత్తులను వినియోగదారులకు అందుబాటులో ఉంచుతున్నట్లు అమెజాన్ తెలిపింది. ఈ సమయంలో పలు అద్భుతమైన ఆఫర్లు అందిస్తున్నట్లు తెలిపింది. ముఖ్యంగా ల్యాప్‌టాప్స్, మొబైల్స్, టీవీలు, ఫ్యాషన్ ఉత్పత్తులపై ప్రత్యేక రాయితీలు ప్రకటించింది. అలాగే లక్కీ విజేతలకు ఫ్లయిట్ టిక్కెట్లను అందిస్తున్నట్లు తెలిపింది. పలు ఉత్పత్తులపై వన్ ఫర్ వన్ ఆఫర్‌ను అందిస్తున్నట్లు పేర్కొంది.

నవంబర్‌లో హైదరాబాద్‌కు ఇవాంకా ట్రంప్



న్యూఢిల్లీ: అమెరికా పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ ఆహ్వానించిన మేరకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూతురు ఇవాంకా ట్రంప్ త్వరలో భారతదేశం విచ్చేయనున్నారు. నవంబర్లో హైదరాబాదులో జరగనున్న గ్లోబల్ ఎంటర్ప్రెన్యూర్షిప్ సమ్మిట్ (జీఈఎస్)కు ఆమె హాజరుకానున్నట్లు తెలుస్తోంది. ఈ సమ్మిట్కు నాయకత్వం వహించాల్సిందిగా ప్రధాని మోదీ గతంలో ఆమెను కోరారు. తనకు ఈ అవకాశం కల్పించినందుకు ఇవాంకా, మోదీకి కృతజ్ఞతలు తెలియజేశారు. బిజినెస్ విమెన్గా, ఫ్యాషన్ మోడల్గా అమెరికాలో పేరు ప్రఖ్యాతులు పొందిన ఇవాంకా ప్రస్తుతం తన తండ్రికి అసిస్టెంట్గా వ్యవహరిస్తున్నారు. రాజకీయాలకు దూరంగా ఉంటూ తన భర్త జేరెడ్ కుష్నర్తో కలిసి ట్రంప్కి సలహాలివ్వడానికే ఆమె ప్రాధాన్యమిస్తారు. ఇందుకోసం ఆమె గానీ, తన భర్త గానీ ఎలాంటి జీతభత్యాలు తీసుకోవడం లేదు. స్వతహాగా ఆమెకు 300 మిలియన్ల డాలర్ల ఆస్తిపాస్తులు ఉన్నట్లు సమాచారం.

'అమ్మాయిలు టెక్కీలుగా పనికిరారు' వివాదంపై స్పందించిన గూగుల్ సీఈఓ: గూగుల్‌లో పనిచేసే ఓ పురుష ఇంజినీరు 'సాంకేతిక ఉద్యోగాలకు అమ్మాయిలు పనికిరారు' అంటూ ఈ-మెయిల్ ద్వారా పంపిన మెమో గూగుల్ ఉద్యోగుల్లో దుమారం సృష్టించిన సంగతి తెలిసిందే. దీనిపై మహిళా ఉద్యోగుల నుంచి వస్తున్న ఆరోపణల నేపథ్యంలో గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ స్పందించారు. ఈ దుమారాన్ని సద్దుమణిగించడం కోసం ఆయన తన ఫ్యామిలీతో గడుపుతున్న విహారయాత్రను మధ్యలో కుదించుకుని వచ్చేశారు. గూగుల్‌లో ఎలాంటి లింగభేదం చూపించడం లేదని చెబుతూ ఈ వివాదంపై వస్తున్న ఆరోపణలను ఆయన ఖండించారు. ఇలాంటి వివాదాలు కంపెనీ నైతిక విలువలకు హాని చేకూరుస్తాయని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి మాటలు ప్రచారం చేస్తున్న ఉద్యోగిని తొలగించాలని కొంతమంది ఉద్యోగులు కోరారు. అలాగే మరికొంత మంది ఉద్యోగులు ఆయన వ్యాఖ్యలకు మద్దతు పలుకుతున్నారు. ఉద్యోగిని తొలగించే విషయం గురించి సుందర్ పిచాయ్ ఎలాంటి సమాధానం ఇవ్వలేదు. ఇతర ఉద్యోగులను తప్పుదోవ పట్టించి, కంపెనీకి చెడ్డపేరు తీసుకువచ్చిన ఉద్యోగిని తొలగించాలని కంపెనీ నియమాల్లో ఉందని ఓ మహిళా ఉద్యోగి పేర్కొన్నారు.

భారత మార్కెట్లో బిపిఎల్ మైక్రోవేవ్‌లు



హైదరాబాద్: ఐకానిక్ ఇండియన్ హోమ్ బ్రాండ్ బిపిఎల్ తాజాగా 20 లీటర్లు, 30 లీటర్ల సామర్థ్యం కలిగిన సోలో, కన్వెన్షన్ మైక్రోవేవ్ రకాలను మార్కెట్‌లోకి ప్రవేశపెట్టింది. ఈ ఉత్పత్తుల అమ్మకాలను అమెజాన్.ఇన్ ద్వారా ప్రత్యేకంగా అందుబాటులోకి తీసుకువచ్చింది. అమెజాన్ హోమ్ ఎలక్ట్రానిక్స్ అమ్మకాలను 2017 ఆగస్టు 27 నుండి 30వ తేదీ వరకు అమెజాన్.ఇన్ ప్రత్యేకంగా నిర్వహిస్తున్నది. ఇదే సమయంలో బిపిఎల్ తన మైక్రోవేవ్ శ్రేణులను ప్రవేశపెడుతున్నది, ఈ సందర్భంలో బిపిఎల్ తన ఉత్పత్తులపై ప్రత్యేక ఆఫర్లను అందిస్తున్నది. బిపిఎల్ సోలో మైక్రోవేవ్, ఈ ఉత్పత్తి క్లాసిక్ వైట్‌తో, అందుబాటులో ధరతో లభించే ఈ 20 లీటర్ల సామర్థ్యం కలిగిన మైక్రోవేవ్ టైం తక్కువగా ఉండే వినియోగదారుల కోసం ప్రత్యేకంగా అందిస్తున్నది.

10న ఢిల్లీకి సీఎం కేసీఆర్

- 11న వెంకయ్య ప్రమాణస్వీకారానికి హాజరు
- తరువాత ప్రధానమంత్రిని, ఆర్థిక మంత్రితో భేటీ
- ప్రధానికి రైతు పెట్టుబడి పథకం రిపోర్టు అందజేత

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఢిల్లీ పర్యటన ఖరారయ్యింది. తెలుగు తేజం ఎం.వెంకయ్యనాయుడు ఉపరాష్ట్రపతిగా ఈనెల 11న పదవీప్రమాణ స్వీకరం చేయనున్న దృష్ట్యా ముఖ్యమంత్రి ఈనెల 10న ఢిల్లీకి వెళ్లను న్నారు. 11న వెంకయ్య నాయుడు ప్రమాణస్వీకారోత్సవంలో సీఎం పాల్గొంటారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో వెంకయ్యకు టీఆర్ఎస్ మద్దతు ప్రకటించిన విషయం విదితమే. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో పాటు ఆర్థికశాఖ మంత్రి అరుణ్‌జైట్లీతో భేటీ కానున్నారు. ఈ భేటీలో ముఖ్యంగా ప్రభుత్వ అభివృద్ధి ప్రాజెక్టులపై జీఎస్టీని తొలగించాలని ఆయన డిమాండ్ చేయబోతున్నారు. ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టులకు జీఎస్టీని 12శాతం విధించడం అన్యాయమని సీఎం ప్రకటించిన విషయం తెలిసిందే!. జీఎస్టీ విధింపు వల్ల రాష్ట్రపై దాదాపు 20వేల కోట్ల మేరకు అదనపు భారం పడుతుందని సీఎం ప్రకటించిన విషయం తెలిసిందే!. ఈ విషయంపై ప్రధానమంత్రితో పాటు అరుణ్‌జైట్లీ భేటీలో గట్టిగా వినిపించాలని నిర్ణయించారు. అయితే జీఎస్టీ తగ్గించకపోతే న్యాయపోరాటానికి సిద్ధం అని హెచ్చరించనున్నారు. దీనితో పాటు రైతులకు వచ్చే ఏడాది నుంచి పెట్టుబడి పథకం కింద ఎకరాకు రూ. 4వేలు చొప్పున రెండు పంటలకు రూ. 8వేలు ఇచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన నూతన పథకంపై కూడా ప్రధానితో వివరించనున్నారు. అయితే గతంలోనే ఈ పథకాన్ని దేశవ్యాప్తంగా ప్రవేశపెట్టాలని సీఎం ప్రధానమంత్రిని కోరినదరిమిల పథకానికి సంబంధించిన పూర్తి ప్రాజెక్టు రిపోర్టు అందించాలని సూచించారు. ఈ భేటీలో ఈ పథకానికి సంబంధించిన పూర్తి ప్రాజెక్టు రిపోర్టును సీఎం ప్రధానమంత్రికి అందజేయనున్నట్లు సమాచారం.

అంతర్జాలంలో అశ్లీలం గోల..!

- అసభ్యకరమైన దృశ్యాలతో హల్‌చల్
- పెదవి విప్పని మహిళలు.. పెట్రేగిపోతున్న జులాయిలు

(హైదరాబాద్,న్యూస్‌నెట్‌వర్క్): సద్వినియోగం చేసుకోవాల్సిన సాంకేతికను కొందరు జులాయిలు తప్పుదారి పట్టిస్తున్నారు. విజ్ఞానం పెంచుకునేందుకు ఉపయోగపడే వెబ్‌సైట్లలో బూతుభాగోతాలను జొప్పిస్తున్నారు. వెరసి అంతర్జాలం అకతాయిలే వేధింపులకు, జులాయిల ఆగడాలు వేదికగా మారుతోంది. మానవ సంబంధాలను మరింత దగ్గర చేసే సోషల్ నెట్‌వర్క్ సైట్‌లు నేడు నెట్ జన్లకు శాపంగా మారాయి. ఇంటర్నెట్‌తోనే జీవితాన్ని పెనవేసుకున్న సెటిజన్లకు అందులోని అసభ్యత అవాంతరాలను సృష్టిస్తోంది. ఇంటర్నెట్ వాడకం తప్పక పోవడంతో అసభ్యత, అశ్లీల సమాచారం, శృంగర దృశ్యాలను తప్పుకు తిరుగుతున్నారు. అయినప్పటికీ కొందరు ఉద్దేశ్యపూర్వకంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఇలాంటి సమస్యలు మహిళలకు అధికంగా ఉంది. ఎవరు? ఏమిటి అన్న వివరాలు తెలియకుండా వారి పోటోలపై కూడా సోషల్ మీడియాలోని వెబ్ సైట్లలో చర్చలు సాగుతున్నాయి. అవి కాస్త బయటపడ్డాయంటే సదరు మహిళలు సమాజంలో తలెత్తుకోలేక అవమాన భారంతో కుంగిపోతున్నారు. ఇక మరికొన్ని వెబ్‌సైట్లలో తప్పుడు సమాచారంతో యువతులను ట్రాప్ చేయడం ఇటీవల కాలంలో అధికమైంది. నిత్యం ఎక్కడో ఒక చోట ఇలాంటి ఘటనలు వెలుగుచూస్తూనే ఉన్నాయి. సెలబ్రెటీలు బాహ్య ప్రపంచంలో స్వేచ్ఛగా తిరుగలేక వారు తమ సందేశాలను ఇలాంటి వెబ్‌సైట్లలో పెడుతున్నారు. దీని వల్ల వారి సందేశాలను ఇతరులకు చేరడానికి ఇది సులువైన మార్గంగా ఎంచుకుంటున్నారు. ప్రత్యేకించి సినిమా స్టార్లు తమ సందేశాలను సామాజిక వెబ్‌సైట్లలో పోస్ట్‌చేస్తున్నారు. ఇక ఇతర దేశాలలో నివసిస్తున్న వారు తమ కుటుంబ సభ్యులతో తమ భావాలను పంచుకోవాడానికి సోషల్ వెబ్‌సైట్లు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. ఇలా చాలా విషయాల్లో అంతర్జాలంలోని వివిధ వెబ్‌సైట్లను ఆశ్రయించడం సాధారణంగా మారింది. కాలేజీ విద్యార్థిని, విద్యార్థులు అత్యధికంగా ఇలాంటి సామాజిక వెబ్‌సైట్లతోనే కాలం గడుపుతున్నారు. దీంతో వీటికి బాగా ప్రాచుర్యం పెరిగింది. ఎంతో మంచిపనికి ఉపయోగపడుతున్న సామాజిక వెబ్‌సైట్లను కొంతమంది అసాంఘీక కార్యక్రమాలకు వినియోగిస్తున్నారు. ఇంటర్నెట్ అంటే బూతు సాహిత్యం అనే స్థాయిలో కొందరు యువకులు ఉన్నారంటే అశ్యర్యపోక తప్పదు. వారికి అందులోని చాటింగ్ చేయడం, బూతు వీడియోలు వీక్షించడం, బూతు రచనలు చేయడం మాత్రమే తెలుసు. వాటికి అనుబంధంగా ఉన్న వెబ్‌సైట్లలో మహిళల గురించి చర్చించడం జరుగుతోంది. ఇదే పద్ధతి ఇప్పుడు ప్రధాన సోషల్ వెబ్‌సైట్లలో కూడా చోటుచేసుకుంటోంది. అక్కడ తప్పుడు సమాచారంతో అకౌంట్ తెరచి, మహిళలను కించపరిచే విధ ంగా వ్యాఖ్యలు పోస్టు చేస్తున్నారు. అంతటితో ఆగకుండా వారు పోస్టు చేస్తున్న అసభ్యకర వ్యాఖ్యలను ఇతరులతో పంచుకోవడానికి చర్చలకు ఆహ్వానిస్తూ మహిళల ఆత్మగౌరవానికి భంగం కల్గిస్తున్నారు. కొంతమంది ఆకతాయిలు చేస్తున్న చేష్టల కారణంగా మహిళలు తీవ్రమైన అవమానాలకు గురైన సంఘటనలు అనేకం ఉన్నాయి. సామాజిక వెబ్‌సైట్లు అయిన ఫేస్‌బుక్, ట్విట్టర్ తదితర వెబ్ సైట్లలో సైతం కొంతమంది అకతాయిలు యువతుల, మహిళల పట్ల అసభ్యకరమైన సందేశాలు ఉంచుతూ వానికి చర్చలు పెడుతున్నారు. ఇలాంటి వారికి మరి కొంతమంది జులాయిలు తోడై వాటికి ప్రాచుర్యం కల్పించడంతో అవి ప్రపంచ వ్యాప్తంగా వ్యాపిస్తున్నాయి. కొంతమంది అకతాయిలు షాపింగ్‌లలో, సినిమా హాళ్లలో, హోటళ్లలో మహిళల ఫోటోలు తీసి వెబ్‌సైట్లలో పెబుతున్నారు. అలాగే మరి కొందరు ఆకతాయిలు వారి బంధువులు, పరిచయస్తులైన మహిళలు నిద్రిస్తున్న సమయంలో వారు వ్యక్తిగత కార్యక్రమాల్లో ఉన్నప్పుడు వారికి ఏమాత్రం తెలియకుండా ఫోటోలు తీస్తున్నారు. వాటిని మార్ఫింగ్ చేసి ఒంటిపై బట్టలు లేకుండా తయారు చేసి అంతర్జాలంలో పోస్ట్ చేస్తున్నారు. అంతటితో ఆగక సదరు పోస్టుపై కామెంట్ చెప్పాలంటూ ఇతరులను ఆహ్వానిస్తున్నారు. ఆయా సందేశాలు మహిళలను కించపిచే విధంగా ఉంటున్నాయి. మరి కొంతమంది విద్యార్థినులు, గృహిణులకు సంబంధించి ఫోటోలను ఫేస్‌బుక్, ట్విట్లర్‌లలో పెడుతూ వారిని మానసికంగా హింసిస్తున్నారు. ఇలాంటి ఘటనలు నిత్యం చోటు చేసుకుంటున్నా బయటకు వస్తున్నవి కొన్ని మాత్రమేనని పోలీసు రికార్డులు తెలియజేస్తున్నాయి. భారత సంస్కృతి, సంప్రదాయాలలో మహిళలకు ఎనలేని గౌరవాన్ని తెచ్చిపెట్టాయి. కానీ కొంతమంది ఆకతాయిలు ఇలా మహిళలను



కించపరుస్తూ సమాజ గౌరవాన్ని మంటగలుపుతుండటం విచారకరం.

ఫిర్యాదు చేస్తే భరతం పడతాం: మహిళల పట్ల అసభ్యంగా సోషల్ వెబసైట్లలో కామెంట్లు చేయడం కానీ, ఫోటోలు పెట్టడం కానీ చేస్తే ఫిర్యాదు చేయవచ్చని సైబర్ నేరాల పరిశోధనా విభాగం పోలీసు ఉన్నతాధికారులు పేర్కొంటున్నారు. తమ దృష్టికి తీసుకువస్తే అలాంటి వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారులు తేల్చిచెబుతున్నారు. గత కొద్ది రోజుల క్రితం మహిళలను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసి వెబ్‌సైట్లో పెట్టిన యువకులను అరెస్ట్ చేశామని తెలిపారు. విద్యార్థినిలు, యువతులు, గృహిణుల పట్ల అంతర్జాలంలోని వెబ్‌సైట్లలో అసభ్యంగా వస్తే వాటిని ఎదుర్కొనేందుకు సిద్ధపడితే సహకరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామంటున్నారు. ముఖ్యంగా అలాంటి విషయాలు బయట పడితే పరువుపోతుందన్న భావన చాలా మందిలో ఉన్నందు వల్ల ఆకతాయిల ఆటలు సాగుతున్నాయంటున్నారు. ఇటీవల కాలంలో ఓ సినీ నటి ఈ తరహా వేధింపులు వచ్చాయని సదరు ఆకతాయిని అరెస్టు చేసి కటకటాలకు త రలించమని పోలీసు అధికారులు పేర్కొంటున్నారు.

‘జీఎస్టీ నుంచి సంక్షేమ పథకాలను మినహాయించాలి’

న్యూఢిల్లీ, మేజర్‌న్యూస్: తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు జీఎస్టీ నుంచి మినహాయింపు ఇవ్వాలని టీఆర్ఎస్ ఎంపీ జితేందర్ రెడ్డి మంగళవారం లోక్ సభలో డిమాండ్ చేశారు. గతంలో 5 శాతం ఉన్న దాన్ని 18 శాతానికి పెంచారంటూ ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. జీఎస్టీ వల్ల తెలంగాణ ప్రభుత్వంపై వేలకోట్ల అదనపు భారం పడుతుందని కేంద్ర ప్రభుత్వానికి తెలిపారు. జీఎస్టీ రాకముందు ఐదు శాతం పన్ను ఉండేదని, ఈ విషయాన్ని ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ దృష్టికి తీసుకువెళ్లామని, ఇప్పుడది 18 శాతానికి పెరిగిందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం రెండు లక్షల 30వేల కోట్ల పనులను చేస్తోందని, వీటిపై 18 శాతం పన్నులు వేస్తే తెలంగాణ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పన్నుల పెంపును వెనక్కి తీసుకుని తెలంగాణను కాపాడాలని ఆయన కోరారు.

ఏపీకి కేంద్రం తాజా షాక్

న్యూఢిల్లీ, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం షాకిచ్చింది. రాష్ట్ర రెవెన్యూ లోటుపై కొత్త లెక్కలు చెబుతోంది. రెవెన్యూ లోటు భర్తీపై రాష్ట్ర అభ్యర్థనను కేంద్రం తోసిపుచ్చింది. 2014-15 రెవెన్యూ లోటును రూ. 16 వేల కోట్లుగా పరిగణించాలని ఏపీ ప్రభుత్వం తొలి నుంచి విజ్ఞప్తి చేస్తూ వస్తోంది. అయితే ఈ అభ్యర్థనను కేంద్రం తోసిపుచ్చింది. ఏపీ రెవెన్యూ లోటు రూ. 4,117.89 కోట్లేనని లెక్క తేల్చింది. ఇప్పటికే రూ. 2,303 కోట్ల నిధులు మంజూరు చేశామని చెప్పింది. రాష్ట్రం ఏర్పడిన తరువాత కొత్త ప్రాజెక్టులకు ఖర్చు చేసిన మొత్తాన్ని లోటుగా పరిగణించలేమని కేంద్రం స్పష్టం చేసింది. రుణమాఫీ, పెన్షన్లు, విద్యుత్ బకాయిలు చెల్లించబోమని తేల్చిచెప్పింది. తాజా ఘటనతో రాష్ట్ర ప్రభుత్వం షాక్‌కు గురైంది.

నా జన్మదిన వేడుకలు చేయకండి హంగామా అసలు వద్దు : అమితాబ్

ముంబయి : తన పుట్టిన రోజు వేడుకలను ఎవరూ నిర్వహించవద్దని బాలీవుడ్ దిగ్గజం అమితాబ్ బచ్చన్ విన్నవించారు. తన మాటను కాదని ఎవరైనా వేడుకలను నిర్వహిస్తే ఎవ్వరికీ కనిపించకుండా, ఎవ్వరూ కనుక్కోలేని ప్రాంతానికి వెళ్లిపోతానని హెచ్చరించారు. తన పుట్టిన రోజున హంగామా చేయాలని ఎంతో మంది అభిమానులు భావిస్తుంటారని, అలాంటి ఆలోచనలను దయచేసి విరమించుకోవాలని కోరాడు.

జైలులో తీవ్ర ఒత్తిడికి గురవుతున్న దిలీప్

నిద్రలేమితో అనారోగ్యం?

తిరువనంతపురం : ప్రముఖ నటి భావన లైంగిక వేధింపుల కేసులో అరెస్టైన మలయాళ స్టార్ హీరో దిలీప్ జైలులో తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని ఒక ఆంగ్ల పత్రిక తెలిపింది. దీంతో ఆయన నిద్రలేమి రాత్రులు గడుపుతున్నారని, అది ఆయన ఆరోగ్యంపై ప్రభావం చూపుతోందని. పర్యవసానంగా ఆయన అనారోగ్యానికి గురయ్యారని తెలిపింది. భద్రతా కారణాల రీత్యా ఆయనను ఆసుపత్రికి తరలించడం లేదని, జైలులోనే వైద్యం అందిస్తున్నారని చెప్పారు. భావన కేసులో దిలీప్ భార్య కావ్య మాధవన్‌ను పోలీసులు పదే పదే ప్రశ్నించడంపై ఆయన ఆందోళన చెందుతున్నట్టు తెలుస్తోంది. కాగా, ఈ నెల 2న దిలీప్ మాజీ భార్య మంజు వారియర్‌ను ప్రశ్నించిన పోలీసులు ఆయనతో వివాహానికి దారి తీసిన పరిస్థితులు, వివాహానికి ముందు, తరువాత ఆయన వ్యవహార శైలిపై కూపీ లాగినట్టు తెలుస్తోంది. కాగా, దిలీప్‌కు మూడు వివాహాలు అయినట్టు పోలీసు దర్యాప్తులో వెలుగు చూసిన సంగతి తెలిసిందే.

డబ్బాలో ఉప్మా ఉందని చెప్పారు... వెతికితే కళ్లు చెదిరిపోయాయి!

పుణె : ఉప్మా బాక్స్‌ను వెతికితే, భారీ మొత్తంలో విదేశీ కరెన్సీ బయటపడిన ఘటన పుణె ఎయిర్‌పోర్ట్‌లో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే, పుణె ఎయిర్‌పోర్ట్ నుంచి దుబాయి వెళ్లబోతున్న ఇద్దరు వ్యక్తులపై ఓ ఇమ్మిగ్రేషన్ అధికారికి సందేహం వచ్చింది.వారిని కొన్ని ప్రశ్నలు అడగ్గా, వారు ఇచ్చిన సమాధానాలు అనుమానాలను మరింతగా పెంచాయి. వారి వద్ద ఉన్న డాక్యు మెంట్లు సదరు అధికారికి సరైనవిగా అనిపించలేదు. దీంతో, ఎయిర్‌పోర్ట్‌లోని కస్టమ్స్ సిబ్బందికి ఆయన సమాచారం అందించారు. వెంటనే వారిద్దరి చెకిన్ లగేజీని సెక్యూరిటీ సిబ్బంది తనిఖీ చేశారు. అందులో ఒక పెద్ద హాట్ కేస్ ఉంది. అందులో ఏముందని ప్రశ్నిస్తే ఉప్మా ఉందని సదరు వ్యక్తులు సమాధానం ఇచ్చారు. అయితే, ఉప్మా డబ్బా అంత బరువు ఎందుకు ఉందనే అనుమానం రావడంతో దాన్ని తెరచి చూశారు. అందులో రూ. 1.29 కోట్లు విలువ చేసే విదేశీ కరెన్సీ కనపడేసరికి అధికారులు షాక్ అయ్యారు. ఉప్మా డబ్బాలోని ఒక నల్లటి పాలిథిన్ కవర్‌లో 86,600 అమెరికన్ డాలర్లు, 15 వేల యూరోలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో అదుపులోకి తీసుకున్నారు.

సదావర్తి భూములకు మళ్లీ వేలం నిర్వహించాలి

హైకోర్టు ఆదేశాలు

హైదరాబాద్,సూర్యప్రతినిధి: సదావర్తి భూములకు మళ్లీ వేలం నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. వివాదాస్పదంగా మారిన సదావర్తి భూముల వేలం ప్రక్రియపై మంగళవారం హైకోర్టులో విచారణ జరిగింది. పత్రికల్లో ప్రకటన ఇచ్చి ఆరు వారాల్లోగా వేలం నిర్వహించాలని ఆదేశించింది. అలాగే వేలంలో ఆళ్ల రామకృష్ణారెడ్డి పాల్గొనవచ్చని హైకోర్టు సూచించింది.గతంలోనే చెన్నైలోని సదావర్తి భూములకు సంబంధించి రూ. 22.50కోట్లకు ఓ వ్యక్తికి అప్పగిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వేలం నిర్వహించింది. అయితే ప్రభుత్వం అతితక్కువ ధరకు భూములను విక్రయించిందంటూ వైసీపీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అదే సమయంలో తాము వేసిన వేలంకంటే మరో రూ. 5కోట్లు ఎక్కువగా ఇచ్చినట్లైతే రామకృష్ణారెడ్డికి ఆ భూములను అప్పగించడానికి తమకెలాంటి అభ్యంతరం లేదని ప్రభుత్వం హైకోర్టుకు తెలిపింది. ఈ నేపథ్యంలో ఆళ్ల రామకృష్ణారెడ్డి భూములను కొనుగోలు చేశారు.కాగా ఎక్కువ విలువ చేసే సదావర్తి భూములను ఉద్దేశపూర్వకంగానే తక్కువ ధరకు వేలం వేశారని, దీనిపై



బహిరంగ వేలం వేయాలంటూ ఆలిండియా బ్రాహ్మణ సంఘం హైకోర్టులో ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు పత్రికల్లో ప్రకటన ఇచ్చి ఆరువారాల్లోగా బహిరంగ వేలం వేయాలని ప్రభుత్వానికి సూచించింది. అలాగే ఆళ్ల రామకృష్ణారెడ్డి సైతం వేలం పాల్గొనవచ్చని హైకోర్టు తెలిపింది.

ఏపీలో ఆస్ట్రేలియన్ పెట్టుబడులు

ముఖ్యమంత్రిని కలిసిన కాన్సుల్ జనరల్ షాన్ కెల్లీ

అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : గనులు, రహదారి రవాణా, విద్య తదితర రంగాలలో పెట్టుబడులు పెట్టేందుకు తమ దేశానికి చెందిన పారిశ్రామికవేత్తలు ఆసక్తిగా ఉన్నారని ఆస్ట్రేలియా కాన్సుల్ జనరల్ షాన్ కెల్లీ వెల్లడించారు. మంగళవారం సాయంత్రం ఆస్ట్రేలియా, క్వీన్స్‌ల్యాండ్ ప్రతినిధి బృందంతో ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కలిశారు. ఏపీలో త్వరలో విశ్వవిద్యాలయం లేదా సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయబోతున్నట్టు చెప్పారు. దీనిపై త్వరలోనే అవగాహన ఒప్పందం చేసుకుంటామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన హైరిజల్యూషన్ జియోలాజికల్ మ్యాపింగ్ ఏర్పాటుకు దోహదం చేసే సర్వే అసిస్టెన్స్ సిస్టమ్ కోసం పనిచేసేందుకు ఆసక్తిగా ఉన్నామని, దీనిపై కూడా త్వరలో ఎంఓయూ చేసుకోబోతున్నామని చెప్పారు. ఆస్ట్రేలియా, ఏపీ మధ్య పరస్పర సహాయ సహకారాలు పెంపు కోసం కృషిచేస్తున్నామని అన్నారు. వివిధ రంగాలలో తమకున్న నైపుణ్యం, అనుభవం కొత్త రాష్ట్రానికి ఏవిధంగా ఉపకరిస్తుందో పరిశీలించి తగిన భాగస్వామ్యం తీసుకుంటామన్నారు. రోడ్ ట్రాఫిక్ మేనేజ్మెంట్ అంశంపై ఏపీ ప్రభుత్వంతో ఇప్పటికే కలిసి పనిచేస్తున్నామని షాన్ కెల్లీ చెప్పారు. ప్రపంచ బ్యాంకు సహాయంతో ఏఆర్ఆర్‌బీ ఆంధ్రప్రదేశ్‌లో రహదారుల సర్వే చేపడుతోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో రహదారుల అభివృద్ధికి ఆస్ట్రేలియాలో అమలులో ఉన్న ఉత్తమ పద్ధతులను ఇక్కడ పరిచయం చేస్తామని చెప్పారు. ఏపీలోని మారుమూల గ్రామాలలో ఎటీఎం సదుపాయం కల్పించడానికి అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం అందిస్తామని తెలిపారు. ఏపీతో కొన్ని అంశాలలో కలిసి పనిచేసేందుకు సన్నద్ధమవుతున్నట్టు క్వీన్స్‌ల్యాండ్ ప్రతినిధి శాంద్రా డెల్లెమ్ చెప్పారు. నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికత, అభివృద్ధి ప్రణాళిక, ఉన్నత లక్ష్యాల పట్ల ఆకర్షితులై ఇక్కడికి వచ్చామని అన్నారు.

మొదటి పేజీ తరువాయి

జగన్‌ది ఉన్మాదం

చంద్రబాబు ప్రశ్నించారు. జగన్ ఉన్మాది అనడానికి ఆయన వ్యాఖ్యలే నిదర్శనమన్నారు. 2019 ఎన్నికల్లో వైకాపా 30 సీట్ల కంటే ఎక్కువ గెలిచేది లేదని సర్వేలన్నీ చెబుతున్నాయని తెలిపారు. వైకాపా నేతల వ్యాఖ్యలే వారిని ఓడిస్తాయని, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలంతా సంయమనం పాటించాలని చంద్రబాబు సూచించారు.

తన పేరు బయటకు వస్తుందనే...

చిత్తూరు జిల్లా అలిపిరి ఘటనను ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తుచేసుకున్నారు. తనపై అలిపిరిలో నక్సలైట్లు దాడి చేసినప్పుడు వై.ఎస్ రాజశేఖర్‌రెడ్డి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారని, నక్సలైట్లకు గంగిరెడ్డి సెల్‌ఫోన్లు, డబ్బులు అందించాడని సీఎం అన్నారు. మంగళవారం నవ్యాంధ్ర రాజధాని అమరావతి సచివాలయంలో ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిలో పలు అంశాలపై మాట్లాడారు. అలిపిరిలో తనపై జరిగిన బాంబు దాడిలో వైఎస్ సానుభూతితో నిరసన తెలిపారని అంతా భావిస్తున్నారని, కానీ తన పేరు బయటకు వస్తుందన్న భయంతోనే ఆనాడు రాజశేఖర్‌రెడ్డి నిరసనలో పాల్గొన్నారని తెలిపారు. గంగిరెడ్డిని ఏకసభ్య కమిషన్ పట్టుకుంటే వైఎస్ పదేపదే ఫోన్ చేశారని, సీఎం అయ్యాక కూడా గంగిరెడ్డి ఇంటికి వెళ్లాలని చూశారని అన్నారు. స్మగ్లర్ ఇంటికి వెళ్తే బాగుండదని అంతా సూచించడంతో గంగిరెడ్డి ఊర్లో శుభకార్యం ఏర్పాటుచేసి అక్కడ కలిశారని వివరించారు. కేంద్రం తనకు కల్పించిన భద్రతా సిబ్బందికి వై.ఎస్ ఏడాది పాటు ఎక్కడా వసతి కల్పించలేదన్నారు. కోపాలు, బాధలు అందరికీ ఉంటాయని, వాటిని నియంత్రించుకోవడంలోనే మన వ్యక్తిత్వం బయటపడుతుందన్నారు.

కోపమొచ్చినా మాట అదుపు తప్పలేదు...

పరిటాల రవి హత్య జరిగినప్పుడు తనకెంతో కోపం వచ్చిందని, ఎంతో ఆవేదనకు గురైనట్టు సీఎం చెప్పారు. తనలో కోపం, బాధ ఉన్నా ఎక్కడా మాట అదుపు తప్పలేదన్నారు. జగన్ హైదరాబాద్‌లో ఉంటే తన పదవికి ఎసరని వై.ఎస్ భావించినందు వల్లే ఆయన అధికారంలో ఉన్నంత వరకు హైదరాబాద్‌లో ఉండనివ్వలేదని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ విషయాన్ని తనకు రోశయ్య స్వయంగా వెల్లడించారని సీఎం మీడియాకు తెలిపారు.

తెలుగుదేశం పార్టీ ధోకాలేదు...

నియోజకవర్గాల పునర్విభజన చేయబోమని కేంద్రం అధికారికంగా చెప్పలేదని, పునర్విభజన జరిగినా, జరగకపోయినా తెలుగుదేశం పార్టీకి ధోకాలేదన్నారు. స్థానాలు పెరిగితే మరికొంతమందికి పదవులు వస్తాయని చెప్పారు. రాజధానిలో ఒకచోట నుంచి మరోచోటికి 30 నిమిషాల్లోనే చేరుకొనేలా రవాణా వ్యవస్థను రూపొందిస్తామని చెప్పారు. సామాన్యులు సచివాలయాన్ని శని, ఆదివారం సందర్శించేలా ఏర్పాటు చేశామన్నారు. పోలవరం పనులను సామాన్యులు వీక్షించేలా పర్యాటక సౌకర్యాలు కల్పించినట్టు చెప్పారు.

నేడు విశాఖ ఏజెన్సీలో పర్యటన...

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా బుధవారం విశాఖ ఏజెన్సీలో పర్యటించనున్నట్టు చంద్రబాబు తెలిపారు. విజయవాడ ఫ్లైఓవర్ నిర్మాణ పనుల పట్ల ఎంతో అసంతృప్తికి లోనైనట్టు చెప్పారు. కాంట్రాక్టు సంస్థలు బాధ్యతగా వ్యవహరించడం లేదన్నారు. రైతు సమస్యలపై ప్రతి నెల బ్యాంకర్లతో సమావేశం నిర్వహిస్తున్నట్టు చెప్పారు. గోదావరి-పెన్నా నదుల అనుసంధానంలో భాగంగా భారీ రిజర్వాయర్ నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్టు చెప్పారు. గుంటూరు జిల్లా బొల్లాపల్లి వద్ద రూ. 60 వేల కోట్లతో రిజర్వాయర్ నిర్మాణానికి ప్రణాళిక రూపొందిస్తున్నట్టు తెలిపారు.

జర్నలిస్టులకు ట్రిపుల్ బెడ్‌రూం ఇళ్లు...

విజయవాడ అభివృద్ధి కాకపోవడానికి కారణం భూ విలువ ఎక్కువగా ఉండటమేనని అభిప్రాయపడ్డారు. ఏపీలో భూసమీకరణ విజయవంతమైందన్నారు. పన్నెండున్నర వేల హెక్టార్లు ఇవ్వాల్సిందిగా అటవీశాఖను కోరినట్టు చెప్పారు. అమరావతిలో పత్రికా, మీడియా యాజమాన్యాలకు స్థలాలు, జర్నలిస్టులకు ట్రిపుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించి ఇస్తామని వెల్లడించారు. జర్నలిస్టులకు ఎక్కడ స్థలాలు ఇవ్వాలనే అంశంపై కసరత్తు చేస్తున్నట్టు చెప్పారు. రాజధానితో పాటు జిల్లాల్లో పనిచేసే విలేకర్లకూ స్థలాలు ఇవ్వనున్నట్టు తెలిపారు.

మూడు నెలల్లో పోలవరానికి ఓ రూపు...

మరో మూడు నెలల్లో పోలవరం ప్రాజెక్టుకు ఓ రూపు వస్తుందని, గోదావరి నుంచి సోమశిల వరకు నీటిని మళ్లించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు సీఎం చెప్పారు. గోదావరి- సోమశిల ప్రాజెక్టుకు సుమారు రూ. 60వేల కోట్ల ఖర్చు అవుతుందని అంచనా వేస్తున్నట్టు తెలిపారు. ఆల్మట్టి నుంచి నీటిని విడుదల చేయాలని కర్ణాటక రాష్ట్రానికి లేఖ రాయనున్నట్టు చెప్పారు.

సీఎం పేషీలో లోపాలు ఇప్పుడే కన్పించాయా?

ఐవైఆర్ కృష్ణారావు సీఎస్‌గా ఉన్నప్పుడే సీఎం పేషీలో లోపాలపై ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. పదవి నుంచి వెళ్లిపోయాకే సీఎం పేషీలో లోపాలు కన్పించాయా? అని నిలదీశారు. సీఎం పేషీ కూడా సచివాలయంలో భాగమేనన్నారు. తాను ఎంతోమంది సీఎస్‌లు, డీజీపీలను చూశానన్నారు. వెంకయ్య నాయుడు రాష్ట్రానికి వీలైనంత సాయం చేశారని చంద్రబాబు కొనియాడారు. ఆయన ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన నేపథ్యంలో వెంకయ్య పరపతి రాష్ట్రానికి పనికొస్తుందన్నారు. జీఎస్టీతో రాష్ట్రంలో కొన్ని సమస్యలు ఉన్నాయన్నారు.

మొదటి పేజీ తరువాయి

కంభంపాటికి ప్రమోషన్?

దక్షిణాది రాష్ట్రాల వారికి అవకాశం వస్తుందని సమాచారం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కేంద్రం ప్రత్యేకంగా చూస్తోంది. బీజేపీ, తెలుగుదేశం పార్టీల మధ్య పొత్తు ఉండడమే దీనికి కారణం. అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్‌లో సొంతంగా పోటీ చేసే స్థాయికి ఎదగాలని బీజేపీ మొదటి నుంచి పావులు కదుపుతోంది. కేంద్ర మంత్రిగా వెంకయ్యనాయుడు దేశంలో ఏ రాష్ట్రానికి ఇవ్వనన్ని గృహాలను ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించారు. విభజన చట్టంలో లేని సంస్థలు కూడా ఏపీకి ఇవ్వాలని ప్రతిపాదించి, వచ్చేలా చూశారు. విశాఖపట్నం జిల్లాలో మెడ్‌టెక్ పార్క్ కూడా ఆ కోవకే వస్తుంది. మంత్రివర్గంలో వెంకయ్యనాయుడు ఉన్నంత కాలం కేంద్రం నుంచి ఏది కావాలంటే అది తెచ్చుకోవచ్చుననే ధీమా రాష్ట్ర ప్రభుత్వంలో ఉండేది. ఇప్పుడు వెంకయ్యనాయుడు ఉప రాష్ట్రపతిగా వెళ్లడంతో ఆయన లేని లోటు కొట్టొచ్చినట్టు స్పష్టంగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఏపీలో బలపడాలంటే ఒకరు కేంద్ర మంత్రివర్గంలో వుంటే ఉపయోగకరమని అధిష్ఠానం భావిస్తోంది. ఇప్పటికే ఇద్దరు తెలుగువారు బీజేపీ తరపున కేంద్ర మంత్రులుగా వున్నారు. వీరిలో ఒకరు బండారు దత్తాత్రేయ, మరొకరు నిర్మాలా సీతారామన్. ఆమె స్వస్థలం తమిళనాడు. ఇక ఏపీ నుంచి రాజ్యసభకు ఎన్నికైన రైల్వే మంత్రి సురేశ్‌ప్రభు కూడా ఆంధ్రప్రదేశ్‌కు అదనంగా ఇచ్చింది ఏమీ లేదు. ఈ నేపథ్యంలో కొత్తగా ఓ మంత్రి పదవిని ఏపీకి ఇస్తే పార్టీని ముందుకు తీసుకెళ్లడానికి ఉపయుక్తంగా వుంటుందనేది బీజేపీ పెద్దల యోచన. అందుకు ఏపీలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులైన విశాఖ ఎంపీ కంభంపాటి హరిబాబే సమర్థులని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ఆయన దశాబ్దాలుగా బీజేపీలో వుంటూ క్రియాశీల రాజకీయాలు నడుపుతున్నారు. గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన అనుభవం కూడా ఆయనకు ఉంది. ఎంపీగా కూడా ఆయన కేంద్ర పథకాలన్నింటిని ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు తన వంతు ప్రయత్నం చేస్తున్నారు. విశాఖపట్నం పార్లమెంటు నియోజకవర్గంలో సోలార్ పవర్ ప్రాజెక్టులు వీలైనన్ని వచ్చేలా ప్రోత్సహిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం విశాఖ జిల్లాకు మంజూరుచేసిన సంస్థలు గ్రౌండింగ్ జరిగేలా, వాటికి జిల్లా యంత్రాంగం అవసరమైన భూములు కేటాయించేలా ఒత్తిడి తెస్తున్నారు. ఈ నేపథ్యంలో మంత్రి పదవి ఆయనకే దక్కుతుందనేది పార్టీ వర్గాలు గట్టిగా విశ్వసిస్తున్నాయి.

వెంకయ్యకు సన్మానం

గ్రామస్థులు ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ స్వగ్రామం అభివృద్ధికి తనవంతు కృషి చేసినట్లు చెప్పారు. గ్రామస్థులందరూ కలిసికట్టుగా ఉండి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

మా సహనం నశించింది : చైనా

దేశమని, తమను ఎదుర్కొనేంత బలం, బలగం ఆ దేశానికి లేవని అభిప్రాయపడింది. కాగా, డోక్లామ్ ప్రాంతంలో ఇరు దేశాల సైన్యం మధ్య కొన్ని వందల మీటర్ల దూరం మాత్రమే ఉన్నట్టు తెలుస్తోంది. భారీ ఎత్తున జవాన్లతో పాటు యుద్ధ ట్యాంకులు, తేలికపాటి క్షిపణి వ్యవస్థలు, అత్యాధునిక రాడార్లు ఇక్కడ మోహరించి ఉండడంతో ఏ క్షణాన ఏమి జరుగుతుందోనన్న భయాందోళనలు నెలకొని ఉన్నాయి.

మోడీ కూడా నెహ్రూ లాగే హెచ్చరికలు పట్టించుకోవడం లేదు

డోక్లామ్ సరిహద్దు వివాదం నేపథ్యంలో చైనా అధికారిక మీడియా భారత ప్రభుత్వానికి రోజుకో రకంగా హెచ్చరికలు జారీ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఈసారి నేరుగా ప్రధాని నరేంద్ర మోడీకే హెచ్చరిక చేసింది. 1962లో కూడా చైనా చేసిన హెచ్చరికలను నెహ్రూ పట్టించుకోలేదని, అదే పని మోడీ కూడా చేస్తున్నారని, ఇలా చేయడం వల్ల జరిగే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని చైనాకు చెందిన ‘గ్లోబల్ టైమ్స్’ పత్రిక పేర్కొన్నది. అప్పట్లో నెహ్రూ కూడా చైనా రాజకీయ పరిస్థితులు సరిగా లేవు, దౌత్యవిధానాలు కూడా అంతంత మాత్రమే అని భావించి యుద్ధానికి దిగదులే అని చైనాను తక్కువ అంచనా వేశారని, కానీ ఎన్ని క్లిష్ట పరిస్థితులు ఉన్నా చైనా తమ భౌగోళిక పరిధి విషయంలో ఇతర దేశాల ప్రమేయాన్ని సహించలేదని ఆయన ఊహించలేకపోయారని ఆ కథనంలో పేర్కొంది. ఆ తరువాత జరిగిన యుద్ధ పరిణామాలను చవి చూసి కూడా భారత్ ఇంకా అదే రాజకీయ నీతిని, అప్పటి రాజకీయ కుయుక్తులనే ఉపయోగిస్తోందని, ఏమాత్రం మార్పు చెందలేదని ‘గ్లోబల్ టైమ్స్’ ఆరోపించింది. సిక్కిం ప్రాంతంలోని డోక్లామ్ సరిహద్దులో భారత్, చైనా సైన్యాల మధ్య రోజురోజుకు ఉత్కంఠ పెరిగిపోతున్న సంగతి తెలిసిందే.

చట్ట సభల్లో బీసీల బిల్లు

బిల్లు పాస్‌కాకుండా అడ్డుకుందన్నారు. రాజ్యాంగ రిజర్వేషన్లు కల్పించే బిల్లును చట్టసభల్లో ప్రవేశపెడితే కాంగ్రెస్‌పార్టీ మద్దతునిస్తుందా? అని దత్తాత్రేయ ప్రశ్నించారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించేందుకు కృష్ణయ్య చేస్తున్న పోరాటానికి సంపూర్ణ మద్దతును దత్తాత్రేయ ప్రకటించారు. కేంద్రమంత్రి రాందాస్ అతవాలే మాట్లాడుతూ బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు పెట్టకపోవడం వల్ల బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. బీసీ జాబితాలో 2600కులాలుంటే 2550కులాలు ఇంతవరకు పార్లమెంట్‌లో అడుగుపెట్లలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలలో అత్యంత వెనుకబడిన కులాలున్నాయని, వీరికి విద్యా, ఉద్యోగ, రాజకీయరంగాలలో ఇంతవరకు కనీస ప్రాతినిథ్యం కూడా లేదన్నారు. పదవతరగతివరకు చదవని కులాలు దేశవ్యాప్తంగా 900కులాలున్నాయని, వీటన్నింటిని ఆరు గ్రూపులుగా వర్గీకరించేందుకు ప్రయత్నం చేద్దామన్నారు. గత 44ఏళ్లుగా 9వేలకుపైగా ఉద్యమాలు చేసి రికార్డును కృష్ణయ్య సృష్టించారని కొనియాడారు. ఎన్డీ ప్రభుత్వంలో భాగస్వామియైన తమరిపబ్లిక్‌పార్టీ అంబేద్కర్ ఆశయసాధనలో భాగంగా బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు అమలుచేసే వరకు మద్దతుఉంటుదని అతవాలే అన్నారు. బీసీలకు అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో రిజర్వేషన్లు సాధించడమే లక్ష్యంగా తమపోరాటం కొనసాగుతుందని కృష్ణయ్య స్పష్టం చేశారు. రాజ్యసభ సభ్యులు పద్మశ్రీ డాక్టర్ వికాస్ మహాత్మా మాట్లాడుతూ మండల్ కమిషన్‌సిఫార్సులు పూర్తిగా అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఏపీ, తెలంగాణకు చెందిన బీసీ నేతలు గుజ్జుకృష్ణ, శంకర్‌రావు, మళ్లేశ్‌యాదవ్ , శారదాగౌడు తదితరులు ప్రసంగించారు.



జీఎస్టీపై ముఖ్యమంత్రి కేసీఆర్‌ది ద్వంద‌వైఖరి

హైదరాబాద్, మేజర్‌న్యూస్ జీఎస్టీపై ముఖ్యమంత్రి కేసీఆర్ ద్వంధవైఖరి అవలంభిస్తున్నారని మాజీమంత్రి, గద్వాల శాసనసభ్యురాలు డీకే అరుణ విమర్శించారు. గతంలో జీఎస్టీ అమలుపట్ల బీజేపీ నేతలను పొగిడిన ఆయన, ఇపుడు ఎందుకు విమర్శిస్తున్నారని ప్రశ్నించారు. ఈ ద్వంద్వ వైఖరికి కారణాలేంటో వెల్లడించాలని డిమాండ్ చేశారు. ప్రతిసారి మాట మార్చడం వెనుక అంతర్యమేమిటన్నారు. భూసేకరణలో ఇచ్చే పరిహారంలో జిల్లా జిల్లాకు వ్యత్యాసాలెందుకు చూయిస్తున్నారని డీకే అరుణ ప్రశ్నించారు. మల్లన్నసాగర్ లో పన్నెండు లక్షలకు ఎకరా చొప్పున సేకరిస్తున్న ప్రభుత్వం, పాలమూరు రైతులపై వివక్ష చూపిస్తుందని మండిపడ్డారు. పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టు భూనిర్వాసితులకు మూడు నాలుగు లక్షలు ఎందుకు చెల్లిస్తున్నారని ఆమె ప్రశ్నించారు. పాలమూరు జిల్లాలో కూడా సిరిసిల్ల తరహాలో చేనేత కార్మికులను ఆదుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. అక్కడ పవర్ లూమ్‌లు ఉంటే ఇక్కడ హ్యాండ్ లూమ్‌లు ఉన్నాయన్నారు. ఇక్కడి నేత కార్మికులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని ఆమె తెలిపారు.

రాష్ట్రంలో ఏ వ్యవస్థకు ఇవ్వని నిధులు కేవలం పోలీస్ వ్యవస్థకే ఇస్తూ దాన్ని బలోపేతం చేస్తున్నారని చెప్పుకొచ్చారు. ఎవరైనా సమస్యలపై గళమెత్తితే వారిని అణగదొక్కేందుకే ఇలా చేస్తున్నారని విమర్శించారు. రానురాను టీఆర్ఎస్ ప్రాబల్యం తగ్గిపోతుందని డీకే అరుణ చెప్పారు.

పట్టువదలని పొన్నం

- పొన్నం దీక్ష భగ్నం
- పభుత్వప్రధాన ఆసుపత్రికి తరలింపు
- ఆసుపత్రిలో నాల్గవ రోజు కొనసాగుతున్న దీక్ష
- కాంగ్రెస్ శ్రేణుల్లో తీవ్ర ఉత్కంఠ
- ప్రభుత్వంపై మండిపడుతున్న జిల్లా ప్రజలు
- జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణుల దర్నాలు, రాస్తారోఖోలు
- పరామర్శించిన జెఎసి చైర్మేన్ కొదండరాం, ఎమ్మెల్యే సంపత్

కరీంనగర్-సూర్యప్రధానప్రతినిధి:కరీంనగర్ జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయాలని మాజి ఎంపి పొన్నం ప్రభాకర్ ఈ నెల 5న ఆమరణ దీక్షకు పూనుకున్నారు. ఆయన దీక్షకు ఉమ్మడి జిల్లాలోని కాంగ్రెస్ శ్రేణులు, ఇతర పార్టీల నాయకులు సంఘీభావం తెలిపి మద్దతు తెలిపారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ నాయకులు కరీంనగర్ విచ్చేసి పొన్నం దీక్షను సందర్శించి రాష్ట్ర ప్రభుత్వంపై దుమ్మెత్తి పోశారు. మంగళవారం తెల్లవారు జామున పొన్నం దీక్షను పోలీసులు భగ్నం చేశారు. 500ల మంది పోలీసులను మోహరించి పొన్నంను జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించారు. పొన్నం ఆసుపత్రిలో కూడా ఆమరణ నిరహార దీక్ష కొనసాగిస్తున్నాడు. వైద్యులు అతని కిడ్నిలకు, గుండెకు ప్రమాదం ఉందని ధృవికరించడంతోనే పోలీసులు దీక్షను భగ్నం చేసినట్లు తెలుస్తుంది. పొన్నంను దీక్ష శిబిరం నుండి తరలించే సమయంలో శిబిరం వద్ద కాంగ్రెస్ కార్యకర్తలకు పోలీసుల మధ్య తోపులాట జరిగి ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. కాంగ్రెస్ శ్రేణుల్లో తీవ్ర ఉత్కంఠం నెలకొంది. పొన్నం దీక్షను భగ్నం చేయడంతో జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు దర్నాలు, రాస్తారోకోలు చేపట్టారు. జిల్లాలోని ఆయా మండల కేంద్రాలలో నిరసన ర్యాలీలతో పాటు పొన్నం ఆమరణ నిరహార దీక్షకు మద్దతుగా నిరసన దీక్షలు చేస్తున్నారు.

మెడికల్ కాలేజి కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం...
జెఎసి చైర్మేన్ కొదండరాం

కరీంనగర్‌జిల్లా కేంద్రంలో ప్రభుత్వం మెడికల్ కళాశాల ఏర్పాటు కోసం మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ చేస్తున్న దీక్షకు తమ మద్దతు ఉందని, జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాల ఏర్పాటు కోసం జెఎసి ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకో స్తామని జెఎసి చైర్మేన్ ప్రొపెసర్ కొదండరాం అన్నారు.మంగళవారం జిల్లా ప్రధాన ఆసుపత్రిలో పొన్నంను ఆయన పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు 1998లోనే ప్రభుత్వ వైద్య కళాశాల అవసరమని ప్రతిపాదించారని అన్నారు. ప్రభుత్వాల నిర్ణయం జాప్యం వల్ల కళాశాల ఏర్పాటు కాలేదని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి కేసిఆర్ కరీంనగర్‌జిల్లా కేంద్రంలో ప్రభుత్వ మెడికల కళాశాల ఏర్పాటు నిర్ణయం జాప్యం కావడంతోనే పొన్నం దీక్షకు దిగవల్సి వచ్చిందన్నారు. మెడికల్ కళాశాల ఏర్పాటు జరిగే చుట్టుపక్కల జిల్లా ప్రజలకు సూపర్‌స్పెషాలిటి వైద్య సేవలు అందుతాయని అన్నారు. శాంతియుతంగా ధర్నాలకు అనుమతి నిరంకరించడం ప్రజాస్వామ్య దేశంలో సరికాదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ వెంటనే మెడికల కళాశాలను మంజూరి చేయాలని, ఇప్పటికే ఆలస్యం జరిగిందని తెలిపారు. జెఎసి ఆధ్వర్యంలో కరీంనగర్‌ను మెడికల్ కళాశాల కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు.

నేరెళ్ల సంఘటనపై జరిపిన విచారణను డిఐజి బయట పెట్టలేదు...

-ఎమ్మెల్యే సంపత్: రాజన్నసిరిసిల్ల జిల్లాలోని నేరెళ్లలో సంఘటన పై జరిగిన విచారణ వివరాలను డిఐజి బయట పెట్టలేదని ఎమ్మెల్యే సంపత్ అన్నారు. నేరెళ్ల సంఘటనపై రాబోయే అసెంబ్లి సమావేశాలలో చర్చిస్తామని తెలిపారు.



దళితుల పట్ల తెరాసా ప్రభుత్వం నిర్లక్ష్య దోరణి వహిస్తుందని ఆరోపించారు. నేరెళ్ల సంఘటనలో దళితులకు థర్డ్ డిగ్రి ఉపయోగించడమే ఇందుకు నిదర్శనం అన్నారు. కేసిఆర్ కుటుంబానికి ఇసుక మాఫియాతో సంబంధాలు ఉన్నాయని, అందుకోసమే నేరెళ్ల సంఘటనలో దళితులను చిత్రహింసలకు గురి చేశారన్నారు. కరీంనగర్‌జిల్లాకేంద్రంలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తానని మాటిచ్చిన కేసిఆర్ ఆయన మాటను మరిచిపోయి సిద్దిపేట్‌లో మంజురు చేశారని అన్నారు. మెడికల్ కళాశాల కోసం ప్రజాస్వామ్య పద్దతిలో దర్నా చేస్తుంటే పొన్నం దీక్షను ప్రభుత్వమే భగ్నం చేయించిందని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా దర్నాలు చేసే స్థానం లేదని ప్రశ్నించారు. 46 మంది చనిపోయిన కనీసం ఒక టీఆర్ఎస్ నాయకుడు పరామర్శించ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 30రోజుల తరువాత మంత్రికేటిఆర్ పరామర్శించడం ఏమిటని ప్రశ్నించారు. కేసిఆర్ కుటుంబం ప్రాణాల కంటే సంపాధనే ధ్యేయంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. మెడికల్ కళాశాల కోసం, రాష్ట్రంలో దళితుల పట్ల జరుగుతున్న మారణ కాండపై అసెంబ్లిలో తెరాసా ప్రభుత్వాన్ని నిలదీస్తామని, ప్రజా సమస్యలను కాంగ్రెస్ పరిష్కరించేందుకు రాజీ లేని ఉద్యమం చేస్తుందని ఆయన అన్నారు. పొన్నంను పరామర్శించిన వారిలో మాజి ఎంపి రాజయ్య, మాజి ఎమ్మెల్యే బొమ్మ వెంకన్న, మాజి జడ్పిటిసి అడ్లురి లక్ష్మణ్‌కుమార్, ఉమ్మడి జిల్లాలోని కాంగ్రెస్‌ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

హరితహారంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం కడియం



వరంగల్,మేజర్‌న్యూస్ : వరంగల్ జిల్లాలో ని సంగెం మండలంలో డిప్యూటీ సీఎం, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి మంగళవారం పర్యటించారు. మండలం లోని టెక్స్‌టైల్ పార్క్‌లో హరితహారంలో పాల్గొన్న డిపూటీ సీఎం.. అక్కడ మొక్కలు నాటారు. కడియంతో పాటు ఎమ్మెల్యే ధర్మారెడ్డి, కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, సీపీ సుధీర్ బాబు, జాయింట్ కలెక్టర్ హరి త మొక్కలు నాటారు. అనంతరం మండల కేంద్రంలో రూ. 85 లక్షల నిధుల తో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్మించిన అదనపు తరగతి గదులను విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, ఆర్డీవో మహేందర్‌తో పాటు స్థానిక నేతలు, అధికారులు పాల్గొన్నారు.

విక్రమ్ గౌడ్‌కు పోలీస్ కస్టడీ



హైదరాబాద్,మేజర్‌న్యూస్: నియోజకవర్గ ప్రజల సానుభూతి పొందేందుకు ఆడిన నాటకంలో భాగంగా తనపై కాల్పులు జరిపించుకున్న విక్రమ్ గౌడ్‌ను విచారించేందుకు నాంపల్లి కోర్టు పోలీసులకు అనుమతినిచ్చింది. బుధవారం నాడు విక్రమ్‌గౌడ్‌ను బంజారాహిల్స్ పోలీసులు తమ కస్టడీలోకి తీసుకొని విచారించనున్నారు. ఆయనతో పాటు ఈ కేసులో నిందితులుగా ఉన్న మరో ముగ్గురు రయీస్, నందకుమార్, అహ్మద్‌ఖాన్‌లకు మూడు రోజుల కస్టడీకి న్యాయస్థానం అనుమతి ఇచ్చింది. వీరందరినీ పోలీసులు రేపు చంచల్‌గూడ జైలు నుంచి తమ కస్టడీలోకి తీసుకోనున్నారు.గత నెల 28న జూబ్లీహిల్స్‌లో ఉన్న మాజీ మంత్రి ముఖేశ్‌గౌడ్ తనయుడు విక్రమ్‌గౌడ్ ఇంట్లో కాల్పుల ఘటన సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. 2019 అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొందడంలో భాగంగా ప్రజల నుంచి సానుభూతి పొందేందుకు విక్రమ్ నాటకం ఆడినట్టు పోలీసులు తేల్చారు. కాల్పుల ఘటనకు కారణం ఇదేనా? ఇంకేమైనా కారణాలు ఉన్నాయా? అనే కోణంలో విచారించేందుకు పోలీసులు విక్రమ్‌ను తమ కస్టడీలోకి తీసుకోనున్నారు.

కల్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి జగదీష్‌రెడ్డి

- మూడేళ్ళలోనే హామీలను నెరవేర్చాం సమస్యలను పరిష్కరిస్తున్నాం
- జిల్లాలో షాది ముబారక్, కల్యాణలక్ష్మీ క్రింద 4 వేల మంది ఆడబిడ్డల పెండ్లికి ఆర్థిక సహాయం


సూర్యాపేటప్రతినిధి, మేజర్‌న్యూస్: ఆడపిల్లలపై ఉన్న సామాజిక వివక్షతను నిర్మూలించేందుకు, ఆడబిడ్డల పెండ్లి పేదకుటుంబాలకు భారం కాకూడదనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ దూరదృష్టితో ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ పథకాల ద్వారా రాష్ట్రంలో సంవత్సరానికి రూ. 600 కోట్లను ఆర్థిక సహాయంగా అందిస్తున్నట్లు రాష్ట్ర విద్యుత్, ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రి జి. జగదీష్‌రెడ్డి తెలిపారు. సూర్యాపేట జిల్లాలో 4 వేల మంది ఆడడిడ్డల పెండ్లికి రూ. 51 వేల చొప్పున సహాయం చేసినట్లు తెలిపారు. పెరిగిన ఖర్చులను దృష్టిలోవుంచుకొని 2017 ఏప్రిల్ 1 నుండి ఈ పథకాలకు ఇచ్చే సమాయాన్ని రూ. 75116/- కు పెంచినట్లు తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ నందు నిర్వహించిన సమావేశంలో నియోజకవర్గం పరిధిలో 280 మంది లబ్దిదారులకు షాదిముబారక్, కళబ్యూణలక్ష్మీ చెక్కులను పంపిణి చేశారు. ఎన్నికల మ్యానిఫెస్టోను మూడు సంవత్సరాల్లోనే నూరు శాతము అమలుచేసిన ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుదుందని మంత్రి పేర్కొన్నారు. గతంలో 14 సార్లు జరిగిన సాదారణ ఎన్నికల ద్వారా ఏర్పడిన ప్రభుత్వాలు



ఎన్నికల మ్యానిఫెస్టోలను అరకొరగా అమలు చేసినట్లు తెలిపారు. విద్యార్థుల సంక్షేమం కొరకు రూ. 600 కోట్ల వయయంతో హస్టళ్ళు, పాఠశాలలలో సన్న బియ్యంతో భోజనం పెడుతున్నట్లు తెలిపారు. ఒక చెత్తకుండీలో ఆడశిశువు మృతదేహాన్ని పడవేస్తే, కుక్కలు పీక్కుతిన్నట్లు పత్రికలలో వచ్చిన వార్తకు ముఖ్యమంత్రి స్పంఇంచి, విచారణ జరిపి ఆడపిల్లలపై నెలకొన్న వివక్షతను రూపుమాపేందుకు కళబ్యూణలక్ష్మీ, షాదిముభారక్ పధకాలను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. పేద, మద్యతరగతి కుటుంబాలకు అన్నింటికి ఈ పథకాలను వర్తింపచేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళ పక్షపాతి అని, అన్ని పథకాలను మహిళల పేరున అమలు చేస్తున్నట్లు తెలిపారు.మతాశిశు మరణాలను తగ్గించేందుకు గర్భందాల్చిన మహిళ ప్రభుత్వ ఆసుపత్రిలో రిజిస్ట్రేషన్ చేయించుకుని వైద్య సేవలు పొంది, ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవిస్తే రూ. 12 వేల రూపాయలను మూడు విడుతలుగా అందిస్తున్నట్లు తెలిపారు. ఆడబిడ్డ పుడితే మరో వేయి రూపాయాలు అదనంగా ఇస్తున్నట్లు తెలిపారు. వీటితో పాటు కేసీఆర్ కిట్ ద్వారా తల్లిబిడ్డ సంరక్షణకు మూడు నెలల పాటు ఉపయోగపడే వస్తువులను ఇస్తున్నట్లు తెలిపారు. జనహిత ద్వారా ప్రజల సమస్యను ఆన్‌లైన్ ద్వారా నమోదుచేసుకుని పరిష్కరిస్తున్నట్లు తెలిపారు.

ప్రజలకు చేరువగా ప్రభుత్వ పాలనను చేయడమే తమ సంకల్పమని తెలిపారు. ఈసందర్భంగా ఆగస్టు 10న సామూహికంగా నిర్వహించే జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం గోడపత్రికను మంత్రి విడుదల చేశారు. ఈకార్యక్రమంలో తుంగతుర్తి శాసన సభ్యులు గాదరి కిషోర్‌కుమార్, జిల్లా కలెక్టర్ కె. సురేంద్రమోహన్, మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రవళికప్రకాశ్, సంయుక్త కలెక్టర్ డి. సంజీవరెడ్డి, ఆర్‌డివో యస్. మోహన్‌రావు, యంపిపిలు, జెడ్‌పిటిసీలు, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి పిటిషన్‌ను స్వీకరించిన హైకోర్టు



హైదరాబాద్,మేజర్‌న్యూస్: డ్రగ్స్ కేసులో రేవంత్ రెడ్డి పిటిషన్‌ను హైకోర్టు స్వీకరించింది. దర్యాప్తు సంస్థల పర్యవేక్షణలో విచారణ జరిపించాలని పిటిషన్ దాఖలు చేసింది. సిట్‌కు నియంత్రించేందుకు అధికారం ఉంది కానీ నిందితులను అరెస్ట్ చేసే అధికారం లేదని వాదించారు. సిట్‌కు ఇన్విస్టిగేషన్, ప్రాసిక్యూషన్ అధికారాలు ఉన్నాయా లేవా ప్రభుత్వం తరపు న్యాయవాదిని హైకోర్టు ప్రశ్నించింది.

ప్రభుత్వం తరుపు లాయర్ వచ్చే వారంలో పూర్తి వివరాలు అందజేస్తామని తెలిపారు. హైకోర్టు వచ్చే వారానికి విచారణ వాయిదా వేసింది.

కేటీఆర్‌పై కాంగ్రెస్ ఎమ్మెల్యే సంపత్ ఫైర్



కరీంనగర్,మేజర్‌న్యూస్: నేరెళ్ల బాధితులను పరామర్శించేందుకు మంత్రి కేటీఆర్‌కు నెల రోజుల సమయం పట్టిందా? అని కాంగ్రెస్ ఎమ్మెల్యే సంపత్ ప్రశ్నించారు. ఇసుక లారీ ప్రమాదాల్లో దళితులు నలుగురే చనిపోయారంటున్న కేటీఆర్.. నాలుగు వందల మంది చనిపోతేనే స్పందిస్తారా? అని ప్రశ్నించారు. నేరెళ్ల పరిసర గ్రామాలకు వెళ్లే ధైర్యం కేటీఆర్‌కు ఉందా? అని అన్నారు. నేరెళ్ల ఘటనపై జరిపిన డీఐజీ విచారణపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మెడికల్ కాలేజీ కోసం ఆమరణ దీక్ష చేస్తూ ఆస్పత్రిలో ఉన్న పొన్నం ప్రభాకర్‌ను ఎమ్మెల్యే సంపత్ పరామర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఆయన.. ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయలేకపోవడం వల్లే పొన్నం దీక్ష చేస్తున్నారని చెప్పారు.

డబ్ల్యు.టి.పి. పనులపైనా అసంతృప్తి

- టెయిపాండ్ పనులు ఎప్పటికి పూర్తి అయ్యేను
- వాడివేడిగా సాగిన మిషన్ భగీరథ సమీక్ష సమావేశం
- నీళ్లు నమిలిన భగీరథ కాంట్రాక్టర్లు



సూర్యాపేటప్రతినిధి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిస్టాత్మాకంగా మొదలు పెట్టిన మిషన్ భగీరద పనులతో జరుగుతున్న నిర్లక్ష్యాన్ని ఎట్టి పరిస్థితులలో ఉపేక్షించేది లేదని రాష్ట్ర విద్యుత్ మరియు యస్.సి అభివృద్ధిశాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి కాంట్రాక్టార్లకు అల్టిమేటం జారీ చేశారు. పనులు మొదలు పెట్టినప్పటి నుండి ఇప్పటి వరకు 3,100 కిలో మీటర్ల పైప్‌లైన్ నిర్మాణపు పనులకు గాను కేవలం 2,000 కిలో మటర్లే పూర్తి అయ్యాయని కాంట్రాక్టర్లు చెప్పడంలోనే భగీరథ పనులలో నిర్లక్ష్యం స్పష్టం అవుతోందని ఆయన మండిపడ్డారు. ఇంటింటికి మంచి నీరు అందించే ఈ బృహత్ పథకంతో ఎక్కడ కూడా నిధుల లేమి ఉండకుండా ఉండేందుకు గాను ముఖ్యమంత్రి కేసీఆర్ మంజూరు చేసిన నిధులను కూడా సకాలంలో ఖర్చు పెట్టలేక పోవటాన్ని ఆయన తప్పు పట్టారు. నల్గొండ, సూర్యాపేట జిల్లాలో జరుగుతున్న మిషన్ భగీరథ పనుల పురోగతి పైన మంగళవారం రోజు సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంత్రి జగదీష్‌రెడ్డి ప్రేకంగా సమీక్షా సమావేశం నిర్వహించారు. యం.ఎస్ పైప్‌లైన్లతో మొదలు డబ్యుటిపి, ట్రంక్ మెయిన్, టెల్ పాండ్ పనుల పురోగతిపై ఒకదాని వెంట ఒకటి అడుగుతూన్న ప్రశ్నల పరంపతో భగీరథ కాంట్రాక్టర్లు సమాదానం చెప్పలేక నీళ్ళు నమిలినారు. టెల్‌పాండ్ పథకంలో వేయాల్సిన 1500 కిలో మీటర్ల ప్రధాన పైప్‌లైన్‌లలో కూడా ఇప్పటి వరకు కేవలం 900 కిలో మీటర్ల పైప్‌లైన్ పనులు మాత్రమే పూర్తి కావడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. 20 కిలో మీటర్ల ట్రంక్ మెయిన్ పనులు త్వరితరితిన పూర్తి అయ్యేలా చూడాలని మంత్రి అధికారులను ఆదేశించారు. నల్గొండ, సూర్యాపేట జిల్లాలో కలిపి నిర్మించాల్సిన మూడు డబ్యూ.టి.పి ల పురోగి ఇప్పటికి కేవలం 70శాతం మాత్రమే పూర్తి అయిందని చెబుతున్న కాంట్రాక్టర్ల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూనే సకాలంలో పూర్తి అయ్యేలా అదనపు సిబ్బంది తో పాటు అదనంగా మరిన్ని మిషన్‌లను వినియోగించాలని ఆయన ఉద్బోదించారు. ఇంట్రా విలేజి ప్యాకేజీలను మొదలు పెట్టంచి త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడాలని ఆయన అధికారులకు ఉపదేశించారు. మిగిలిన అగ్మెంటేషన్ పనులను పూర్తి చేసే సెప్టెంబర్ మాసంతానికి మిషన్ భగీరథ పనులను పూర్తి చేయాలన్నారు. సెప్టెంబర్ చివరి వారం లేదా అక్టోబర్ మొదటివారం లో వర్షాలు కురిస్తే మిషన్ భగీరథ పనులకు ఆటంకం కలుగుతుందన్న వాస్తవాన్ని అధికారులు, కాంట్రాక్టర్లు గుర్తించాలని మంత్రి జగదీష్‌రెడ్డి హితవు పలికారు. ఇంకా ఈసమీక్షా సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ కలెక్టర్ జి. సంజీవరెడ్డి సూర్యాపేట ఆర్‌డిఓ మోహన్‌రావు, మిషన్‌భగీరథ ఎస్.ఈ మధుబాబు, ఆర్.డబ్యూ, ఇ.ఇ మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మొక్కలునాటిన జిల్లా కలెక్టర్



జోగుళాంబ గద్వాల, మేజర్‌న్యూస్. గద్వాల సమాచార పౌరసంబందాల శాఖ కార్యాలయంవద్ద మంగళవారం జిల్లా కలెక్టర్ రజత్‌కుమార్ సైనీ మొక్కలునాటారు. ఈకార్యక్రమంలో అదనపు డిపిఆర్ఓ సీతారామ్ పాల్గొని కార్యాలయం చుట్టు మొక్కలునాటిం చారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు హరితహారం లక్ష్యానికి చేరువలొ ఉన్నట్లు విలేకర్లు తమ ఇళ్లవద్ద, ఇతర ప్రాంతాలలొ మొక్కలునాటి సంరక్షించే బాద్యత తీసుకొవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది షాకీర్‌నవాజ్, జావేద్, సూరి, శీను, నిర్మల , ప్రింట్ ,ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులతొ పాటు ఆర్డీఓ స్వర్ణలత, కార్మికశాఖ ఏడి మహేశ్, ఆటవీశాఖ అధికారులు పాల్గొన్నారు.

తల్లి పాలతో బిడ్డకు ఆరోగ్యం



సూర్యాపేట, మేజర్‌న్యూస్: జిల్లా మహిళ శిశు వికలాంగుల మరియు వయోవృద్ధుల శాఖ, మరియు వైద్య ఆరోగ్యశాఖ జిల్లా స్థాయి " తల్లి పాల వారోత్సవాలు " నిర్వహించ డం జరిగింది. ఈసమావేశంలో ముఖ్య అతిధిగా జిల్లా కలెక్టర్ కె. సురేంద్రమోహన్, రీజనల్ ఆర్గనైజర్ యం. శరణ్యారెడ్డి లు హజరయ్యారు. ఈసమావేశానికి జిల్లా సంక్షేమ అధికారి వి. మున్నయ్య అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం 38శాతం మాత్రమే కేవలం తల్లిపాలు ఇస్తున్నారని అన్నారు. దీనిని 50శాతం పెంచడం లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఆస్పత్రులలో ప్రసవాల సంఖ్య పెరిగే విధంగా చూడాలని చెప్పారు. అంగన్ వాడీ టీచర్లు మరియు వైద్య ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో పనిచేసే లక్ష్యాన్ని నెరవేర్చే విధంగా కృషి చేయాలన్నారు. అనంతరం శరణ్యారెడ్డి కలెక్టర్, సంక్షేమ అధికారి లకి రాఖీలు కట్టారు. ఈసమావేశానికి జిల్లాలోని సి.డి.పి.ఓ లు, మెడికల్ ఆఫీసర్లు మరియు సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకి వచ్చిన వెంటనే ఏపీకి ప్రత్యేక హెూదా

ఎన్.తులసిరెడ్డి

నంద్యాల, మేజర్‌న్యూస్ః ప్రత్యేకహోదా విధానంపై తమ స్టాండ్ ఏమిటో చెప్పి టీడీపీ, వైసీపీలు నంద్యాల ఉప ఎన్నికల్లో ప్రజల్ని ఓట్లు అడగాలని కాంగ్రెస్ నేత తులసీరెడ్డి అన్నారు. మంగళవారం నంద్యాలలో ఆయన మాట్లాడుతూ తమ పార్టీ అధికారంలోకి వచ్చిన మరుక్షణమే ఏపీకి ప్రత్యేక హోదా అమలులోకి వస్తుందని ఆయన అన్నారు. ప్రధాని మోదీపై తులసీ రెడ్డి మండిపడ్డారు. మోదీని నియంతగా అభివర్ణించారు.

హైదరాబాద్ వాసులకు మెట్రో కష్టాలు

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః మెట్రో పనుల్లో భాగంగా నగరంలోని మైత్రీవనం చౌరస్తా వద్ద మూడు రోడ్లు మూసివేశారు. పంజాగుట్ట నుంచి కూకట్‌పల్లి వెళ్లే మార్గం మాత్రం తెరిచి ఉంచారు. నగరంలో ఎక్కడ చూసిన గుంతలమయమైన రోడ్లే కనిపిస్తున్నాయి. మెట్రోపనుల జాప్యం వల్ల నగరంలోని వాహనదారులు రోడ్లపై ప్రయాణించాలంటే చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మెట్రో పనులు చివరి దశకు చేరుకోవడంతో ఇంటర్ ఛేంజ్ పనులు జరుగుతున్నందున మైత్రీవనం దగ్గర మూడు రహదారులు మూసివేశారు. కేవలం పంజాగుట్ట నుంచి కూకట్‌పల్లి వైపు వెళ్లే వాహనాలకు మాత్రమే అనుమతి ఇస్తున్నారు. కూకట్‌పల్లి నుంచి వచ్చే వాహనాలు మాత్రం ఎస్ఆర్ నగర్ సెంటర్ నుంచి మళ్లించారు.

తహశీల్దార్ కార్యాలయం ముందు ఎంఆర్ పిఎస్ ధర్నా

సూర్యాపేటటౌన్, మేజర్‌న్యూస్: షెడ్యూల్డు కులాల వర్గీకరణకు ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో చట్టబద్దత కల్పించి సామాజిక న్యాయం పాటించాలని యంఆర్‌పిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు చింతలపాటి చిన్న శ్రీరాములు, నాయకులు గుద్దేటి యల్లయ్య లు అన్నారు. మంగళవారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతూ యంఆర్‌పిఎస్ ఉద్యమం 23 సంవత్సరాలు పూర్తి చేసుకొని 24వ సంవత్సరం అడుగుపెట్టిన సందర్భంగా యంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణమాదిగ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా తహశీల్దార్ కార్యాలయాల ముందు ధర్నాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈసుదీర్ఘపోరాటం ఎన్నో ఇబ్బందులను ఎదురుకొవడం జరిగిందని గుర్తు చేశారు. 59 మాదిగ, ఉపకులాలకు వర్గీకర ణే ధ్యేయంగా పోరాటం చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికైన కేంద్రం ప్రభుత్వం మాదిగ న్యాయమైన డిమాండ్‌ను పరిగణంలోకి తీసుకొని ప్రస్తుత పార్లమెంటు సమావేశంలో వర్గీకరణ బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. పట్టణ అధ్యక్షులు శ్రీను (రెబల్), మండల అధ్యక్షులు సూరారపు జానయ్య లు మాట్లాడుతూ ఈనెల 10న జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముట్టిడి కార్యక్రమంలో మాదిగ , ఉపకులాలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ ఇంచార్జీ బోడ



శ్రీరాములు మాదిగ అధ్యక్షతన ధర్నా నిర్వహించడం జరిగింది. ఈధర్నాలో యల్లయ్యమాదిగ, వి. యల్లయ్యమాదిగ, ఆరెంపుల వెంక ట్రాది, విద్యాసాగర్, తిరుమల్లేష్, నాగరాజు, మధు, వెంకన్న, శ్రావణ్, చంద్రశేఖర్, మల్సూర్ సేవా సమితి అధ్యక్షులు అంబేద్కర్, వెంకటయ్య, సతీష్, చింత సతీష్, జయబాబు, నాగయ్య, యం. సతీష్ తదితరులు పాల్గొన్నారు.

నేతలా..రౌడీ మూకలా

మంత్రి సమక్షంలోనే టీఆర్ఎస్ నేతలు బాహాబాహీ

యాదిద్రిలో కాంగ్రెస్ నేతల మధ్య ఘర్షణ



హైదరాబాద్,మేజర్‌న్యూస్ః మంత్రి సమక్షంలోనే టీఆర్ఎస్ నేతలు బాహాబాహీకి దిగారు. ప్రజా ప్రతినిధులు అనే ఆలోచన లేకుండా గొడవకు దిగారు. వివరాల్లోకి వెళ్తే మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి సమక్షంలోనే ఎమ్మెల్యే రేఖానాయక్, మాజీ ఎంపీ రమేష్ రాథోడ్ వాగ్వాదానికి దిగారు. అంతే కాకుండా రమేశ్ రాథోడ్ తన పట్ల దురుసుగా ప్రవర్తించాడని ఎమ్మెల్యే రేఖా నాయక్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆయనతో తనకు ప్రాణహాని ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఒక మహిళా ఎమ్మెల్యేతో అనుచితంగా ప్రవర్తించిన రాథోడ్‌ను వెంటనే అరెస్టు చేయాలని పోలీస్ స్టేషన్ ముందు ఎమ్మెల్యే ఆందోళనకు దిగారు. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు పునరుజ్జీవ పనుల శంకుస్థాపనకు ఈ నెల 10వ తేదీన ముఖ్యమంత్రి కేసీఆర్ వస్తున్న విషయం విదితమే. ఈ కార్యక్రమంలో భాగంగా అక్కడి కార్యక్రమాలను పర్యవేక్షించడానికి వచ్చారు. ఇది లావుండగా యాదాద్రి జిల్లా కేంద్రంలో జరిగిన పార్టీ సమావేశంలో కాంగ్రెస్ నేతల మధ్య చోటుచేసుకున్న వివాదం కాస్త తలలు పగిలేలా కొట్టుకునే పరిస్థితి దాపురించింది. దేవరకొండకు చెందిన కాంగ్రెస్ ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ జగన్నాథ్‌నాయక్, మాజీ జడ్పీటీసీ సభ్యురాలి భర్త నారాయణ సమావేశం జరుగుతుండగానే ఘర్షణ పడ్డారు. ఇద్దరూ తీవ్రంగా కొట్టుకున్నారు. తలలు పగిలి రక్తమోడుతుండగా అక్కడి వారు వారిని వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఎస్సీ సెల్ జాతీయ అధ్యక్షుడు ప్రశాంత్, సీనియర్ నేత మల్లు రవి సమక్షంలోనే ఈ ఘటన చోటుచేసుకోవటం గమనార్హం.

సీఆర్‌డీఏ పట్టణాల అభివృద్ధిపై చూపు

తెనాలి చైర్మన్, కమిషనర్‌తో జపాన్ బృందం భేటీ

తెనాలి, సూర్య ప్రతినిధి : సీఆర్‌డీఏ పరిధిలోని పట్టణాల అభివృద్ధిపై జపాన్ దృష్టి సారించింది. ఇందులో భాగంగా ప్రణాళికల రూప కల్పన ఇతర అంశాలపై జపాన్ బృందం తెనాలి మున్సిపల్ చైర్మన్ పెండేల వెంకట్రావు, కమిషనర్ శకుంతలతో భేటీ అయింది. పట్ట ణాల అభివృద్ధికి అవసరమైన ప్రణాళిక సిద్ధం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తమను నియమించినట్లు జపాన్‌కు చెందిన ఓరియంటల్ కన్సల్టెంట్ గ్లోబల్ సంస్థ ప్రతినిధి టోమోహిరో టెకూచి తెలిపారు. పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ట్రాఫిక్ సమస్యలు, రోడ్లు విస్తరణ, పార్కింగ్ సమస్యలు అంశాలపై చర్చించారు. పట్టణంలో ఇప్పటి వరకు చేసిన అభివృద్ధి పనులు, ఇంకా చేయాల్సిన పనులు, ఔటర్ రింగ్ రోడ్డు ఆవశ్యకత, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రదేశాలు, వివిధ అంశాలపై ఆరా తీశారు. టెకూచి మాట్లాడుతూ 2050 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రపంచంలో ప్రత్యేక గుర్తింపు గల రాష్ట్రంగా తయారు చేసే విధంగా ప్రణాళిక సిద్ధం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తమకు సూచించినట్లు తెలిపారు. రవాణా, అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాలపై సర్వే చేసి నివేదిక రూపొందిస్తున్నామన్నారు.

ఇందుకోసం త్వరలో అన్ని పట్టణాలలో పర్యటించనున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన ఆర్వీ అసోసియేట్స్‌తో కలిసి పని చేయనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏసీపీ చంద్రబోస్, ఎంఈ సత్యనారాయణ, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, ఆర్వీ అసోసియేట్స్ ప్రతినిధి వై.రమేష్ తదితరులు పాల్గొన్నారు.



వ్యాపార సరళీకరణకు కొత్త చట్టం

- ఆమోదం తెలిపిన ఈవోడీబీ కమిటీ
- దరఖాస్తుదారునికి తగిన పరిహారం పొందే అవకాశం
- నూరు శాతం ప్రభుత్వ సమర్థతకు అద్దం
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు


అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో కొత్తగా పబ్లిక్ సర్వీస్ డెలివరీ గ్యారంటీ చట్టాన్ని తీసుకురావాల్సి వుందని వ్యాపార సరళీకరణ కమిటీ (ఈవోడీబీ) తన వ్యాపార సంస్కరణల కార్య ప్రణాళిక (బీఆర్‌ఏపీ)లో ప్రతిపా దించింది. ఏపీలో వ్యాపార సరళీకరణకు ఇంకా 40 నూతన సేవలను తీసుకు రావాలని ఈ కమిటీ సూచించింది. మంగళవారం సాయంత్రం సచివాలయం లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఈవోడీబీ కమిటీ సమావేశంలో ఈ మేరకు కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు. క్లియరెన్సులు, అనుమతులు, లైసెన్సులు, పునరుద్ధరణ వంటి సేవలకు నిర్దిష్ట కాల పరిమితిని నిర్ణయించడానికి ఈ పబ్లిక్ సర్వీస్ డెలివరీ గ్యారంటీ చట్టం అవస రం అవు తుంది. ఒకవేళ నిర్దిష్ట కాల పరిమితికి మించి జాప్యం జరిగితే సంబం ధిత అధారిటీకి అప్పీల్ చేసే పటిష్ట వ్యవస్థ కొత్త చట్టం ద్వారా అందుబాటులోకి వస్తుంది. అధికారుల వైపు నుంచి కాలయాపన రుజువైన పక్షంలో దరఖాస్తుదా రునికి తగిన పరిహారం పొందే అవకాశం ఈ చట్టం కల్పిస్తుంది. సకాలంలో పని పూర్తి చేయగలమనే ధీమాతోనే ఈ తరహా నిబంధన ఇంతవరకు ఎక్కడా లేకపోయినా ఇక్కడ అమలు చేయాలని పెట్టుకున్నట్టు ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు చెప్పారు. ఇది నూరు శాతం ప్రభుత్వ సమర్థతకు అద్దం పడుతుందని అన్నారు. ఈవోడీబీ ప్రతిపాదించిన బిజినెస్ రిఫామ్స్ యాక్షన్ ప్లాన్ 2017ను ముఖ్యమంత్రి ఈ సమావేశంలో ఆమోదించారు. ఈ సంస్కర ణల వల్ల ప్రభుత్వం మరింత వ్యాపార సరళీకరణ విధానాన్ని అంది పుచ్చు కుంటుందని, పారిశ్రామికవేత్తలకు స్నేహపూర్వక ప్రభుత్వంగా వ్యవహ రించి పెద్దఎత్తున రాష్ట్రానికి పెట్టుబడులు సమకూర్చడానికి వీలు కలుగుతుందని ముఖ్యమంత్రి అన్నారు. ఇప్పటివరకు అమలులో వున్న సింగిల్ విండో చట్టం, 2002ను ఇండస్ట్రీస్ సర్వీసెస్ డెలివరీ రైట్ అండ్ గ్యారంటీ యాక్ట్, 2017గా సవరణ చేయాలని ఈవోడీబీ ప్రతిపాదించింది. రాష్ట్రానికి పెద్దఎత్తున పరిశ్ర మలు వస్తున్న ఈ సమయంలో పెట్టుబడిదారులతో మరింత సుహృ ద్భావ, స్నేహపూరిత వాతావరణం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని ముఖ్య మంత్రి అభిప్రాయపడ్డారు. ఈ సరికొత్త చట్టం అందుకు దోహదపడు తుందని ముఖ్యమంత్రి ఆశాభావం వ్యక్తంచేశారు. ఇక నుంచి అన్ని శాఖల అధికారులు వుప్పుగుచ్చాలు, మిఠాయిలతో పెట్టుబడిదారులకు స్వాగతం పలకాలని ముఖ్య మంత్రి సూచించారు. మొత్తం 373 సంస్కరణలకు గాను ఇప్పటికే 245 సంస్కరణలు అమలవుతున్నాయని, మరో 128 సంస్కరణలు అమలు దశలో ఉన్నాయని అధికారులు వివరించారు. సంస్కరణల అమలులో వేగం పెంచి



ఆగస్ట్ 25 నాటికి అన్ని సంస్కరణలు అమలు చేయాలని ముఖ్య మంత్రి స్పష్టం చేసారు. ఇకపై ప్రతి 15 రోజులకోసారి కమిటీ సమావేశం జరపాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో ముఖ్యకార్యదర్శి సాయిప్రసాద్, పరిశ్రమల శాఖ కార్యదర్శి సాల్మన్ ఆరోఖ్య రాజ్, కమిషనర్ సిద్దార్థ జైన్, జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ పాల్గొన్నారు.


నాగార్జునసాగర్ కాలువల్లోకి గోదావరి నీళ్లు

జల వనరుల శాఖమంత్రి దేవినేని ఉమా



విజయవాడ, సూర్య బ్యూరో : దశాబ్దాలుగా నాగార్జున సాగర్ ఎడమ కాలువల్లోకి కృష్ణా పరవళ్ళను మాత్ర మే చూసిన నందిగామ నియోజకవర్గ మెట్ట ప్రాంత ప్రజలు రానున్న కాలంలో నాగార్జునసాగర్ కాలువల్లో గోదావరి నీళ్ళను చూడబోతున్నట్లు ఎపి జల వనరుల శాఖమంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు స్పష్టం చేసారు. ఏటేటా గోదావరి నీళ్ళు దిగువ ప్రాంతానికి రావటం కష్టంగా మారిన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రైతులకు పోలవరం జీవ నాడిగా మారిందని పోలవరం ప్రాజెక్టు నీళ్ళు రానున్న కాలంలో 7 నియోజక వర్గాలలోని దాదాపు ఏడు లక్షల ఎకరా లకు సాగునీరు అందించబోతున్నట్లు చెప్పారు. రెండు వారాల్లో చింతలపూడి ఎత్తిపోతల పథకంకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుచే శంకుస్థాపన చేయనున్నట్లు, ఏడాదిలోగా చింతల పూడి ఎత్తిపోతల పథకం పనులను పూర్తి చేసి మైలవరం, తిరు వూరు, గన్నవ రం, నూజివీడు నియోజకవర్గాలతోపాటు నందిగామ నియోజక వర్గంలోని కంచికచర్ల, వీరులపాడు మండలాలకు గోదావరి నీళ్ళు ఇవ్వబోతున్నట్లు మంత్రి ఉమా తెలిపారు. మంగళవారం కంచికచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గంచేత ఆయన ప్రమాణస్వీకారం చేయించారు.

టీడీపీదే విజయం : ఎంపి టిజి వెంకటేష్



కర్నూలు, సూర్య ప్రధాన ప్రతినిధి : నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీదే విజయ మని ఎంపీ టీజీ వెంకటేష్ అన్నారు. అన్ని వర్గాలు భూమా బ్రహ్మ నంద రెడ్డికి బ్రహ్మరథం పడుతున్నాయని అన్నారు. మంగళ వారం ఎంపీ ఎస్పీవై రెడ్డితో కలిసి ఆయన వార్డుల్లో ప్రచారం చేశారు. నంద్యా లలో ప్రచారం బాగా జరుగుతోందని, తాము ఎక్కువగా ప్రచారం చేయక పోయినా జగన్ వ్యాఖ్యల వల్ల టీడీపీకి ఎక్కువగా ఓట్లు వస్తున్నాయని టీజీ అభిప్రాయపడ్డారు. సంక్షేమపథకాలు అమలు చేయడం లోగానీ, రైతు, డ్వాక్రా రుణాలు రద్దు చేయడంలో దేశానికి చంద్రబాబు మార్గదర్శమని ఆయన కొనియాడారు. లోటు బడ్జెట్‌లో ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపించుకు వెళుతున్నారని, ఇలాంటి సమయంలో బాబుపై విమర్శలు చేయడంతో టీడీపీకే లాభమని టీజీ అన్నారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు టీడీపీకే ఓట్లు వేసి గెలిపిస్తే కర్నూల జిల్లా అంతా చరిత్రలో లేని విధంగా అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. ఆ అవకాశాన్ని నంద్యాల ప్రజలు పోగొట్టుకోవద్దని టీజీ వెంకటేష్ విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలో నాలుగు ఫార్మా క్లస్టర్లు

- అధికారులు, పరిశ్రమల ప్రతినిధులతో కార్యదళం ఏర్పాటు
- ప్రతి నెల 7న ఫార్మారంగంపై సమీక్షిస్తా
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఫార్మా రంగం అభివృద్ధికి రాష్ట్రంలోని నాలుగు వేర్వేరు ప్రాంతాల్లో భారీ ఫార్మా క్లస్టర్లను ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. అచ్యుతాపురం-రాంబిల్లి, కృష్ణపట్నం, పులివెందుల, దిండి ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేస్తామని వెల్లడిం చారు. వెలగపూడి సచివాలయంలో ఫార్మా ఎక్స్‌పోర్ట్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, డ్రగ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ నిర్వాహకులు, వివిధ ఫార్మాసంస్థల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ క్లస్టర్ల ఏర్పాటుకు సంబంధించి ఫార్మా పరిశ్రమల ప్రతినిధులు, అధికారులతో కార్యదళం ఏర్పాటుచేస్తామన్నారు. ఎంతమేర భూమి అవసరం, ఎలాంటి మౌలిక సదుపాయాలు కల్పించాలి? పెట్టుబడి దారు లకు ఏ తరహా ప్రోత్సాహకాలు అందించాలనే దానిపైన ఈ కార్యదళం సమగ్రం గా అధ్యయనం చేసి నివేదిక అందిస్తుందని వివరించారు.

విశాఖపట్నం - చెన్నై పారిశ్రామిక కారిడార్ కోసం ఆసియా అభివృద్ధి బ్యాంకు ఇస్తున్న నిధులను ఫార్మారంగ అభివృద్ధికి వినియోగించుకునేందుకు ఎలా డీపీఆర్ ఇవ్వాలనే దానిపైన దిశానిర్దేశం చేస్తుందన్నారు. కొత్తగా ఎలాంటి అవకాశాలున్నాయి? ఉద్యోగ, ఉపాధి అవకాశాల ఎంత మేర ఉంటాయనే అంశాలను తన నివేదికలో పొందుపరుస్తుందని చెప్పారు. రాష్ట్రంలో ప్రస్తుతం 162 ఫార్మా యూనిట్లు ఉన్నాయి. రాబోయే రోజుల్లో వీటి సంఖ్యను రెండు, మూడింతలు పెంచేందుకు వీలుగా నాలుగు ఫార్మా క్లస్టర్లు ఏర్పాటు చేసి,



కావాల్సిన మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. ఫార్ములేషన్, ఏపీఐ తదితర నాలుగు రకాల ఫార్మా కంపెనీలన్నీ ఒక్కో క్లస్టరులో ఒక్కో రకం యూనిట్లు నెలకొల్పేలా చర్యలు తీసుకుంటామని, ప్రతి నెలా ఏడో తేదీన ఫార్మారంగ అభివృద్ధిపై తానే స్వయంగా సమీక్షిస్తానని చంద్రబాబు అన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ నుంచి రూ. 12 వేల కోట్ల మేర ఫార్మా ఎగుమతులు జరుగుతు న్నాయని, తద్వారా 39,162 మంది ఈ రంగంలో ఉద్యోగాలు, ఉపాధి పొందు తున్నారన్నారు.

ప్రతినిధుల వినతులు.. సీఎం హామీలు

ఎక్సైజ్ శాఖ పరిధిలోని ముడిపదార్థాలకు సంబంధించి శాఖాపరంగా తమకు కొన్ని ఇబ్బందులున్నాయని ఫార్మా సంస్థల ప్రతినిధులు ఆయన దృష్టికి తీసుకురాగా ఇకపై ఆయా అనుమతులన్నీ ఆన్‌లైన్‌లో జారీ చేయాలని సీఎం చంద్రబాబు ఎక్సైజ్ శాఖను ఆదేశించారు. అనుమతులు, ముడి పదార్థాల రవాణా తదితర అంశాలపై సత్వరం నిర్ణయాలు తీసుకోవాలన్నారు. విద్యుత్తు అంతరాయం సమస్యను ప్రస్తావించగా విశాఖపట్నం-చెన్నై పారిశ్రామిక కారి డార్ ఏర్పాటైతే నాణ్యమైన విద్యుత్తు సరఫరా కూడా సాధ్యపడుతుం దన్నారు. రాంకీ వంటి థర్డ్ పార్టీ ప్రమేయాన్ని నియంత్రించాలని కోరగా అధికారులతో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని సీఎం హామీ ఇచ్చారు. రాంకీ నుంచి ఫార్మాసిటీని వెనక్కి తీసుకుని పారిశ్రామిక ప్రాంతంలో స్థానిక సంస్థకు బాధ్యత లు అప్పగించాలన్న ప్రతిపాదనను పరిశీలిస్తామన్నారు.

రోజాపై నన్నపనేని ఫైర్



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : వైసీపీ ఎమ్మెల్యే రోజా చేసిన వ్యాఖ్య లపై ఏపీ మహిళా కమిషన్ చైర్ పర్సన్ నన్నపనేని రాజకుమారి మండిపడ్డారు. మంత్రి అఖిలప్రియ ఫిర్యాదు చేస్తే దీనిపై చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు. ఒక మహిళగా రోజా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు చెప్పారు. చుడీదార్ వేసుకున్న మహిళలు నిండైన వస్త్రధారణతో కనిపిస్తారని ఆమె అన్నా రు. ఏ మహిళైనా అర్ధనగ్నంగా, అసభ్యకరంగా డ్రస్‌లు వేసుకుంటే విమర్శించ వచ్చునని, అఖిలప్రియ నిండుగా చుడీదార్ వేసుకుంటే ఆమెపై రోజా విమర్శలు చేయడం సరికాదని, చుడీదార్ వేసుకున్న మహిళలందరినీ విమర్శించినట్లేనని నన్నపనేని అన్నారు.

అభివృద్ధి పనులు చేస్తున్నందుకు కాల్చి పారేయాలా?

జగన్‌ను ప్రశ్నించిన మంత్రి అమరనాథరెడ్డి

నంద్యాల, సూర్య బ్యూరో : అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నందుకు ముఖ్యమంత్రి చంద్రబాబును కాల్చిపారేయాలా? అని వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి ని పరిశ్రమల శాఖమంత్రి ఎన్. అమరనాథ రెడ్డి ప్రశ్నించారు. మంగళవారం నంద్యాల లోని 24వ వార్డులో ఏర్పాటు చేసిన సభలో మంత్రి అఖిలప్రియ, ఎమ్మెల్యేలు తోట త్రిమూర్తులు, రాధాకృష్ణ, మాజీమంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి, ఆర్‌ఐసి మాజీ చైర్మన్ ఏవీ సుబ్బారెడ్డి లతో



కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అమరనాథ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర విభజన తరువాత లోటు బడ్జెట్ ఉన్నా తనకున్న రాజ కీయ అనుభవంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్టంలో ఎన్నో అభివృ‌ాఎద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు. వృ‌ాఎద్ధులకు, వితంతువులకు 200 పెన్షన్‌ను ఐదురెట్లు పెంచి వేయి రుపాయలు ఇస్తున్నా రు. ముస్లింల కోసం దుల్హన్, తౌఫా పథకాలను అమలుచేస్తున్నారు. ఈ నంద్యా లలో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న రోడ్ల విస్తరణ, చామకాల్వ పను లు శరవేగంగా సాగుతున్నాయి. ముఖ్యమంత్రి రాష్ట్ర అభివృ‌ాఎద్ధి కోసం నిరంత రం శ్రమిస్తుంటే ప్రతిపక్ష నేత జగన్. చంద్రబాబు అనుభవం, వయసుకు కూడా గౌరవం ఇవ్వకుండా సిఎంను నడిరోడ్డుపై కాల్చిపారేయాలన్నారు. అభి వృద్ధి, సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నందుకు సిఎం ను కాల్చిపారేయాలా అని జగన్‌ను మంత్రి ప్రశ్నించారు. ఇక నంద్యాల ను అభి వృద్ధి చేయాలన్న తన తండ్రి ఆశయాన్ని నెరవేర్చేందుకు ఒక్క అవకాశం ఇవ్వా లని భుమా కుటుంబ సభ్యులు ప్రజల ముందుకు వస్తుంటే వైసిపి నాయ కులు వారిపైనా అనైతిక వ్యాఖ్యలు చేస్తున్నారని అమరనాథరెడ్డి అన్నారు. పదవీ కాంక్ష తప్ప, అభివృద్ధి చేయాలనే ఉద్దేశంలేని శిల్పా సోదరులకు ఓటుతోనే బుద్ది చెప్పాలన్నారు. భుమా అఖిలప్రియ మాట్లాడుతూ.. జగన్ రాజకీయంగా ఎదగ డానికి తన తల్లిదండ్రులు చాలా శ్రమించారన్నారు. కానీ ఈరోజు ఆయన మాట్లాడుతున్న తీరు వేదనకు గురి చేస్తుందన్నారు. నంద్యాలను అభివృద్ధి చేయాలని భుమా నాగిరెడ్డి ప్రయత్నిస్తే శిల్పా సోదరులు ఆయనపై అక్రమ




కేసులు పెట్టి అభివృద్ధి పనులను అడ్డుకున్నారు. ఈ సమావేశంలో 25వ కౌన్సి లర్ దస్తగిరి, 24వ కౌన్సిలర్ దిలీప్కుమార్, నంద్యాల రూరల్ టిడిపి అధ్యక్షుడు గురునాథ రెడ్డి, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలోకి చేరిన వైసిపి నాయకులు

మంత్రులు అమరనాథరెడ్డి, అఖిలప్రియ సమక్షంలో 24వ వార్డుకు చెందిన యువకులు టిడిపిలోకి చేరారు. మంత్రులు వారిని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఒసి జనరల్ కేటగరీ అంటే కాపులేనా?

చినరాజప్పను ప్రశ్నించిన బిసి నాయకుడు పెద్దింశెట్టి



కాకినాడ, సూర్య ప్రతినిధి : రాష్ట్ర బిసి ఉద్యమ నాయకుడు పెద్దింశెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మంగ ళవారం ఉదయం కాకినాడ టిడిపి కార్యాలయంలో, కాకినాడ సిటీ, రూరల్ ఎమ్మెల్యేల సమక్షంలో కాకి నాడ కార్పొరేషన్ మేయర్ పదవిని కాపులకు కేటాయించామని హోమ్ మంత్రి చినరాజప్ప అన్నారు. ఒక రాజ్యాంగబద్ధ పదవిలో ఉండి ఈయన కాపు కులం కోసమే పాటుపడు తున్నారన్నారు. కాకినాడ మేయర్ పదవిని రాష్ట్ర ప్రభుత్వం ఒసి జనరల్ కేటగిరి మహిళలకు రిజర్వ్ చేసిందికానీ కేవలం కాపు కులానికి కేటాయించ లేదన్నారు. ఒసి జనరల్ కేటగిరి అంటే కాపులేనా? కాపులను బిసిల్లో కలపక ముందే బిసిలను అణగద్రొక్కే ప్రయ త్నాలు చేస్తున్నారన్నారు. అలాంటిది కాపులను బిసిల్లో కలిపితే బిసిలకు మను గడ ఉండదని, దీనిని ప్రజలు గ్రహిస్తున్నారన్నారు. ఇప్పటికైనా టిడిపి ప్రజా ప్రతినిధులు ఇన్ని రోజులు మీరు పార్టీకి సేవ చేసారు కాని ప్రతిఫలం మాత్రం కాపులకు ఇవ్వాలని హోమ్ మంత్రి, రాష్ట్ర ప్రభుత్వం చూస్తుంది. కులం కోసం రాజ్యాంగబద్ధ పదవులోఉన్న మంత్రులు బిసిలను అణగద్రొక్కాలను కుంటున్నారు. ఇప్పటి కైనా టిడిపిలో వున్న బిసి పార్టీ నాయకులు కళ్ళు తెరిచి పార్టీకి రాజీనామా చేసి బిసిల మనోభా వాలను దెబ్బతీస్తే మేం ఊరుకోమని రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయాలన్నారు. టిడిపి అధికారంలోకి రావటం కోసం బిసి ఓట్లే కీలకం. దీన్నిబట్టి చూస్తే బిసి లను కేవలం ఓట్లు కోసమే వాడుకుంటున్నారు కానీ పదవులు మాత్రం కాపు లకు ఇస్తున్నారని బిసి నాయకుడు పెద్దింశెట్టి అన్నారు.

పొత్తుపై టిడిపి ముఖ్యులతో చర్చిస్తాం

ఎమ్మెల్సీ, బిజెపి జాతీయ నాయకుడు సోము వీర్రాజు



కాకినాడ, సూర్య ప్రతినిధి : కాకినాడను స్మార్ట్‌సిటీగా గుర్తించి రూ. 800 కోట్లు కేటా యించడం ద్వారా అనేక మౌలిక సదుపా యాలు కల్పిస్తున్నామని, ఈ ఎన్ని కల్లో తెలుగుదేశం పార్టీ సమన్వయంతో పోటీ చేసి అత్యధిక కార్పొ రేటర్ స్థానాలు కైవసం చేసుకుంటామని బిజెపి జాతీయ నాయకులు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు పేర్కొన్నారు. స్థానిక శాంతినగర్‌లో గల జిల్లా పార్టీ కార్యాల యంలో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమాశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో టిడిపితో తమ పొత్తు కొనసాగు తుందని, దీనిలో భాగంగా అన్ని డివిజన్లలో బలమైన అభ్యర్ధులను గుర్తించే కార్యక్రమా నికి శ్రీకారం చుడుతున్నట్టు తెలిపారు. ఇందు నిమిత్తం తొలిరోజు ఆరు డివి జన్లలో పార్టీ కేడర్‌తో సమావేశం అవుతున్నామన్నారు. జిల్లా అధ్యక్షులు యెనిమిరెడ్డి మాలకొండయ్య మాట్లాడుతూ మొత్తం 50 డివిజన్లకు గాను 35 డివిజన్లలో ఇద్దరు, ముగ్గురు బలమైన అభ్యర్ధులు బిజెపి స్థానాలు ఆశిస్తూ, తమకు దరఖాస్తు చేశారని తెలిపారు. అయితే టిడిపితో పొత్తు ఉన్నందున, ఇప్పటికే చర్చలకు సానుకూలంగా కబురు వచ్చిన నేపథ్యం లో పొత్తుపై టిడిపి ముఖ్యులతో చర్చిస్తామని తెలిపారు. అదే విధంగా బుధవారం రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి పైడికొండల మాణిక్యాలరావు, విశాఖపట్నం బిజెపి ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, దీనిని ఖరారు చేసే ప్రయత్నంలో భాగంగా కాకినాడ వస్తున్నట్టు తెలిపారు. కాగా పొత్తుమాట ఎలా వున్నా తమ పార్టీ అభ్యర్ధులు బుధవారమే నామినేషన్ దాఖలు చేస్తారని ఆయన తెలియజేశారు. ఈ సమావేశంలో బిజెపి కాకినాడ నగర అధ్యక్షులు పెద్దిరెడ్డి రవికిరణ్, పార్టీ నాయకులు చెక్కా రమేష్, తోట సర్వారాయుడు, వేటుకూరి సూర్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడు

- సైకోలా వ్యవహరిస్తున్నావు
- కలలో కూడా ముఖ్యమంత్రి కాలేవు
- అర్థం లేని విమర్శలు చేస్తే జిల్లాలో అడుగు పెట్టనీయం
- జగన్‌పై తీవ్ర విమర్శలు చేసిన ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : అధికార దాహంతో ప్రతిపక్ష నేత జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని సైకోలా నోటికొచ్చినట్లు మాట్లాడు తున్నాడని, నోరు అదుపులో పెట్టుకోని మాట్లాడాలని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ హెచ్చరించారు. మంగళ వారం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమీపంలో జగన్‌పై విరుసుపడ్డారు. ప్రతిపక్ష నేత జగన్‌కు పిచ్చి ముదిరిందన్నారు. నోటి కొచ్చినట్లు మాట్లాడుతూ సైకోలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అధికార దాహంతో తమ నాయకుడు చంద్రబాబు నాయుడుని నోటికొచ్చిట్లు మాట్లాడు తున్నారని పేర్కొన్నారు. కాల్చి చంపండి, చెప్పులతో కొట్టండి, కాలర్ పట్టుకోండి అంటూ దిగజారుడు మాటలు మానుకోవాలన్నారు. మేమూ చూస్తూ ఉన్నా మని, త్వరలో తగ్గిన బుద్ధి చెబుతామన్నారు. నీవు సీఎం కావడం పగటి కల న్నారు. ప్రతిపక్ష నేత జగన్ మన రాష్ట్రానికి పట్టిన దరిద్రం అన్నారు. తండ్రి అధికారంలో లక్ష కోట్లు అవినీతి సొమ్ము సంపాదించి జైలు పాలు అయిన చరిత్ర నీదన్నారు. అవినీతి, నేర, హత్యా చరిత్ర నీదని, నీవు చంద్రబాబును విమర్శించే స్థాయి నీకు లేదన్నారు. ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని, లేదంటే తాము మూకుమ్మడిగా నిర్ణయం తీసుకోని బుద్ధి చెబుతామన్నారు. ఆహంకార విమర్శలు మానితే సరి.. లేదంటే జిల్లాలో కూడా అడుగు పెట్టనీయ మని హెచ్చరించారు. ఉన్మాదిగా మారిన జగన్‌ని హాస్పట్‌లో చూపించాలని రాజకీయ విశ్లేషకులుగా ఉన్న ప్రశాంత్ కిషోర్‌కి విజప్తి చేశారు. రాష్ట్ర అభివృద్ధికి ఆటంకంగా మారిన జగన్‌ను భవిష్యత్తులో ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.




అర్హులైన ప్రతీఒక్కరికి పక్కా గృహాలు

నగరంలో అద్దె ఇళ్ళల్లో ఉంటున్న అర్హులైన ప్రతీ ఒక్కరికి పక్కా గృహాలు ఇవ్వ నున్నట్లు ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరి దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరారు. సుమారు 8 వేల మందికి జీ ప్లస్ 3 ప్లాన్‌తో గృహాలు నిర్మించతలపెట్టామని తెలిపారు. ముఖ్యమంత్రి దృష్టికి తీసు కెళ్లినట్లు తెలిపారు. త్వరలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడతామన్నారు. అదే విధంగా ట్రిబుల్ ఐటీకి కూడా భవన శంకుస్థాపన సీఎం చేతుల మీదగా జరుగుతుందని పేర్కొన్నారు.

డెయిరీ రైతులకు అన్నీ బకాయిలు వెంటనే చెల్లించేందుకు చర్యలు తీసుకుం టామన్నారు. నగరంలో మంచి నీటి సమస్య కూడా త్వరలో తీరుస్తామన్నారు. వర్షాలు లేని కారణంగా సాగర్, శ్రీశైలంలో నీళ్ళు తగ్గాయన్నారు. ప్రస్తుతం నాలుగు రోజులకు ఒకసారి నగరంలో మంచి నీటి సరఫరా చేస్తున్నామన్నారు. మళ్లీ పుష్కలంగా నీళ్లు వచ్చేంత వరకు జాగ్రత్తగా వాడుకోవాలని ఎమ్మెల్యే దామచర్ల నగర ప్రజలకు సూచించారు.

పిల్లలపై అశ్రద్ధ తగదు : ఎమ్మెల్యే బండారు



నరసాపురం,మేజర్‌న్యూస్ : ఎన్నో ఏళ్ళుగా మత్యకారులు ఎదురు చూస్తున్న గురుకుల పాఠశాలకు మోక్షం కలిగిందని నరసాపురం ఎమ్మెల్యే బండారు మాధవ నాయు డు అన్నారు. త్వరలో రూ. 10 కోట్ల వ్యయంతో పక్కా గురు కుల పాఠ శాల నిర్మించడం జరుగు తుంద న్నారు. మండలంలోని వేములదీవి తూర్పుతాళ్ళు పంచాయతీలో మల్టీ ఫర్‌ఫస్ కమ్యూనిటీ భవనంలో తాత్కా లికంగా ఏర్పాటు చేసిన అగ్నికుల క్షత్రీయ గురుకుల పాఠశాలను ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వెనుకబడిన తరుగతుల సంక్షేమ శాఖాధికారి జి.లక్ష్మీ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లా డుతూ పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురంలో మత్యకారులు ఎక్కువగా ఉన్న ప్రాంతం కావ డం వలన పెద్దలు వేటకు వెళ్ళి కష్టపడుతూ ఉంటారని పిల్లలపై అశ్రద్ధ చూపడం వలన చదువులు లేక వారు వెనుకబడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. వారి పిల్లలను పాఠశాలలో చేర్చి చదివించాలనే ఉద్ధేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి కొల్లు రవీంధ్ర సహ కారం తో గురుకుల పాఠశాలకు గ్రీన్ సిగ్నల్ లభించిందన్నారు. 5,6 తరగు తుల వారికి తాత్కాలికంగా 160 మంది విద్యార్ధులతో గురుకుల పాఠశాల నిర్వహిం చడం జరుగుతుందన్నారు. ఈ ప్రాంత మత్స్యకారులకు ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగపరచుకోవాలని కోరారు.




కలర్స్

LIFE IS A RAINBOW

స్వాతంత్రోద్యమ కెరటం.. క్విట్ ఇండియా ఉద్యమం..!



అది 1942... ఓ మహోద్యం పరాయి పాలనపై ఉక్కుపిడికిలెత్తింది. స్వేఛ్చా వాయువుల కోసం పరితపిస్తూ.. స్వతంత్ర జీవనం కోసం పెనుగులాడుతున్న జాతి... స్వరం పెంచి..బ్రిటిష్ వా ళ్లు మా దేశాన్ని వదిలి పోండంటూ గర్జించింది. దేశ స్వతంత్ర పోరాటంలో చిరస్థాయిగా నిలిచింది. భారత్ చోడో.. . డూ ఆర్ డై....అన్న నినాదంతో .... దేశస్వాతంత్ర్యానికి బాటలు వేసింది. అదే క్విట్ ఇండియా మూమెంట్! భారత స్వాతంత్ర్య ఉద్యమ పథంలో అప్పటి వరకూ ఎన్నో ఒడిదుడుకులు.. కానీ 1942 ఆగస్టు 8 సాయంత్రం.. స్వయానా మహాత్ముడే గర్జించాడు... వాళ్లీ గడ్డ వదిలి పోవాల్సిందే, మనం ఇక చావో రేవో తేల్చుకోవాల్సిందే అంటూ అహింసావాది .. గాంధీ పిలుపివ్వటంతో ఉద్యమ కెరటం ఒక్కసారిగా ఉవ్వెత్తున ఎగిసింది. 1947లో భరత మాత దాస్య శృంఖాలాలను సంపూర్ణంగా ఛేదించి.. అద్భుత స్వతంత్ర ఫలాన్ని సాధించేంత వరకూ ముందుకు సాగింది క్విట్ ఇండియా ఉద్యమం. సుదీర్ఘంగా సాగిన భారత స్వతంత్ర సంగ్రామ చరిత్రలో ఒక అపూర్వ ఘట్టంగా చిరస్థాయిగా నిలిచిపోతోంది.





ఉద్యమానికి దారి తీసిన కారణాలు...

రెండవ ప్రపంచ యుద్ధ నేపథ్యంమే... క్విట్ ఇండియా ఉద్యమానికి దారితీశాయని చెప్పాలి. 1939లో ప్రపంచ యుద్ధం ప్రారంభమైనప్పుడు ఎన్నుకోబడ్డ కాంగ్రెస్ ప్రభుత్వాలతో సంప్రదించకుండానే గవర్నర్ జనరల్ లిన్ లిత్‌గో భారత దేశాన్ని యుద్ధంలో భాగస్వామురాలిగా చేస్తూ ఏకపక్ష నిర్ణయాన్ని తీసుకు న్నాడు. ఇందుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ ప్రభుత్వాలు మూకుమ్మడి రాజీ నామాకు సిద్ధమయ్యాయి. రాజకీయాల్లో ప్రతి ష్టంభన ఏర్పడింది. యుద్ధ నేపథ్యంలో ప్రభుత్వానికి సహకరించినందుకుగాను ఏమి ప్రతిఫలంగా ఇవ్వబోతున్నారో చెప్పకుండానే భారతదేశాన్ని యుద్ధంలో భాగస్వామిని చేయడం, పైగా అత్యంత కీలక రక్షణ శాఖను భారతీయులకు ఇవ్వకపోవ డం కాంగ్రెస్ పార్టీకి తీవ్ర భ్యంత రకరమైంది. 1940 ఆగస్టు ప్రతిపాద నల్లో గవర్నర్ జనరల్ లిన్‌లిత్‌గో రక్షణ శాఖ తప్పించి మిగిలిన శాఖలను ఇవ్వడానికి అంగీకరిం చారు. యుద్ధానంతరం అధినివేశ ప్రతిపత్తి కల్పిం చడాని, రాజ్యాంగ నిర్మాణ సమితి ఏర్పాటు చేస్తామని ప్రకటించడం కాం గ్రెస్ పార్టీని నిరాశపరిచింది. దీంతో కాంగ్రెస్ పార్టీ గవర్నర్ జనరల్ ప్రతిపాదనలను తిరస్కరించింది. భారత రాజకీయాలలో నెలకొని ఉన్న పరిస్థితి గాంధీకి ఒక నైతిక సమస్యగా పరిణమిం చింది. తనను తాను రక్షించుకోలేని ఇం గ్లండ్ కనీసం భారతదేశాన్ని రక్షించుకునే బాధ్యతను భారతీయు లకు ఇవ్వకపోవడం గాంధీని తీవ్ర వేదనకు గురిచేసింది. ఈ స్థితిలో గాంధీ వ్యక్తిగత సత్యాగ్రహానికి పిలువునిచ్చాడు. రెండవ ప్రపంచ యుద్ధంలో జపాన్ సామ్రాజ్య వాదం బాగా విస్తరించింది. ఆసియాలో ఇంగ్లండ్ వలసలైన ఇండోనేషియా, మలయా ద్వీ పాలు... సింగపూర్‌ను జపాన్ ఆక్రమించింది. పైగా విశాఖపట్నం రేవు పట్టణాలపై దాడికి పాల్ప డింది. జపాన్ దురాక్రమణ జరిగితే భారతదేశ పరిస్థితి ఏమ వుతుందో అనేది కాంగ్రెస్‌కు సమస్యగా పరిణమిం చింది. దీనికి తోడు 1942 మార్చి 24న వచ్చిన క్రిప్స్ రాయబారం భారతీయ నాయకత్వాన్ని నిరాశపరిచింది. 1940 ఆగస్టు ప్రతిపాదనల్ని వునరుద్ధాటించిన క్రిప్స్, సమస్యలను మరింత క్లిష్టతరం చేస్తూ మైనారిటీ ముస్లింలకు తమ భవిష్యత్తును నిర్ణయించుకునే అధికా రం ఉందని ప్రకటించాడు. పరోక్షంగా పాకిస్తాన్ అన్న ఆలోచనకు మద్దతు పలికాడు. దీంతో తీవ్ర నిరాశకు గురైన గాంధీ ప్రతిపాదనలను దివాళా తీసిన బ్యాంకు ఇచ్చిన పోస్ట్ డేటెడ్ చెక్స్‌గా విమర్శించాడు. పరిష్కార మార్గంగా ఉద్యమానికి సిద్ధమైనాడు.ఇక ఉద్యమానికి ఇతర కారణాలు కూడా తోడ్పడ్డాయి. ప్రపంచ యుద్ధం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్న మైంది. కార్మిక వర్గాల్లో అశాంతి నెలకొన్నది. యుద్ధ సమయంలో అధికార రహస్యాల చట్టాన్ని ప్రయోగించి మానవ హక్కులు హరించివేయబడ్డాయి. ఈ నేపథ్యంలో జపాన్‌కు వ్యతిరేకంగా భారత రక్షణను ప్రజాప్రభుత్వానికి అప్పజెప్పాలని కాంగ్రెస్ పట్టుబట్టింది. దీనికి గాను గాంధీజీ క్విట్ ఇండియా ఉద్యమాన్ని రూపొందించారు. 1942, జూలైలో వార్ధాలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ బ్రిటిష్‌వారిని భారతదేశం వదిలివెళ్లమని ఒక తీర్మానాన్ని ఆమోదించింది. దీన్నే ఆంగ్లంలో క్విట్ ఇండియా అంటారు. దీన్ని అఖిల భారత కాంగ్రెస్ కమిటీ 1942, ఆగస్టు 8న ఆమోదించడంతో జాతీయోద్య మం తుది దశ బొంబాయిలో ప్రారంభమైంది. అదే రోజు బొంబాయిలోని గోవాలియా చెరువు మైదా నంలో గాంధీజీ అశేష జనసందోహాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. దేశంలో బ్రిటిష్ పాలన వెంటనే ముగియడం అత్యవసర మని ప్రకటిం చారు. దీనికి ప్రజాపోరాటమే ఏకైక మార్గమని అఖిల భారత కాంగ్రెస్ కమిటీ తీర్మానించింది. ఈ ఉద్యమానికి ఆధారం అహింస అన్న విషయం ప్రజలు గుర్తుంచుకోవాలని కూడా ఆ తీర్మానంలో తేల్చి చెప్పారు. దీంతో 1942, ఆగస్టు 9న గాంధీని, ప్రముఖ నాయకు లందరినీ ప్రభుత్వం నిర్బంధించడమే కాకుండా కాంగ్రెస్ సంస్థను నిషేధించింది. పోలీసులు ఉద్యమాన్ని అణచివేసేందుకు క్రూరమైన చర్యలకు దిగారు. అప్పుడు మహాత్ముడు సైతం ఆగ్రహోదగ్రుడై, డూ ఆర్ డై ...ఉద్యమించండి లేదా మరణించండి..... అని ప్రజ లకు పిలుపు నిచ్చారు. అంతేకాక మనం దేశాన్ని విముక్తి అయినా చేద్దాం లేదా ఆ ప్రయత్నంలోనైనా మరణిద్దాం అని ఆయన అన్నారు. అందుకు కేవలం అహింసాత్మక ప్రజా ఉద్యమమే మార్గమని కూడా గాం ధీజీ చెప్పారు. నెహ్రూ, అబుల్ కలాం అజాద్, వల్లభాయ్ పటేల్ వంటివా రందరినీ నిర్బంధించటంతో యువ నాయకత్వం ముందుకొచ్చి ఉద్యమ జెండా పట్టుకుంది. అరుణా అసఫ్ అలీ, జయప్రకాష్ నారా యణ్ లాంటి రెండో తరం నాయకులు ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు. తుపా కులు గురిపెడుతున్నా యువనాయకురాలు అరుణా ఆస ఫాలీ గోవా లియా మైదానంలో భారత పతాకం ఎగరేశారు. ఉషామెహతా కాంగ్రెస్ రేడియోను నిర్వహించారు.

క్విట్ ఇండియా ఉద్యమం ఫలితాలు.. క్విట్ ఇండియా పరమోద్దే శ్యమైన పూర్ణ స్వరాజ్‌ను ఉద్యమం సాధించ లేకపోయింది. కొన్ని ప్రతికూల ఫలితాలకు దారితీసింది. ఉద్యమ వైఫ ల్యం ముఖ్యంగా కార్మిక కర్షక వర్గాలను గొప్పగా నిరాశపరిచింది. అప్ప టివరకు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచిన ఈ వర్గాలు ప్రత్యామ్నాయ నాయకత్వం కోసం ప్రయ త్నించాయి. ఫలితంగానే రైతాంగం కేవలం తనదైన అఖిల భారత కిసాన్ మహాసభను ఏర్పరుచుకుంది. కార్మిక వర్గాలలోను కాంగ్రెస్ పట్ల నిరాసక్తత చోటు చేసుకుంది. కార్మిక సంస్థలు ముఖ్యంగా ట్రేడ్ యూని యన్లపై కాంగ్రెస్ తన పట్టును కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. ఉద్యమ వైఫల్యం వల్ల ఎఐటియుసిలో కాంగ్రెస్ స్థానంలో కమ్యూనిస్టులు బలపడ్డారు. ఉద్యమం ఆశించిన ఫలితాలను సాధించ లేకపోయినప్ప టికీ ప్రతికూల ఫలితాలనిచ్చినప్పటికీ కొంతమేరకు చెప్పుకోదగ్గ విజయాలను సాధించింది. ఉద్యమంతో కాంగ్రెస్ పార్టీ ఒక పరిపూర్ణ ప్రజా విప్లవ సంస్థగా అవతరించింది. ఉద్యమంతో కాంగ్రెస్ పార్టీ పంథాలోనే స్పష్టమైన మార్పు చోటుచేసుకుంది. స్వయం పరిపా లన, స్వదేశీ స్థానంలో కాంగ్రెస్ పూర్ణ స్వరాజ్యానికి పిలువునిచ్చింది. ఉద్యమంలో సహాయ నిరాకరణకు బదులు శాసనోల్లంఘన చోటుచేసు కోవడంతో కాంగ్రెస్ పోరాట పంథాలోనే స్పష్టమైన మార్పు చోటుచేసు కుంది. స్వదేశీ వనరులు, స్థానికులకు ఉపకరించాలనే వాదాన్ని ఉద్యమం సమర్ధవంతంగా ఉప్పు సత్యాగ్రహాలలో చాటి చెప్పగలిగింది. స్వాతంత్రోద్యమంలో మొట్టమొదటిసారిగా స్త్రీలు చైతన్యవంతమైన పాత్రను పోషించడానికి, ఉద్యమంలో భాగస్వామ్యం కావడానికి ఉద్య మం తోడ్పడింది. స్వాతంత్రోద్యమ భావాలు సరిహద్దు ప్రాంతాలైన ఆఫ్గనిస్తాన్‌లోకి ప్రవేశించడానికి కూడా క్విటి ఇండియా ఉద్యమమే కారణమైంది. ఉద్యమం తన తక్షణాశయాలను సాధించడంలో విఫలమై నప్పటికీ క్రమానుగతంగా కాంగ్రెస్ బలపడడానికి తోడ్పడిందని కూడా చెప్పవచ్చు.

క్విట్ ఇండియా అనంతర పరిణామాలు క్విట్ ఇండియా ఉద్యమం దేశ ప్రజల్లో మొక్కవోని జాతీయ స్ఫూర్తిని నింపింది. మొత్తానికి జాతి యావత్తూ సంఘటితమై శక్తిమంతంగా ఉద్యమ పథంలో కదిలింది. 1947 ఆగస్టు 15 స్వతంత్ర ఘట్టానికే కాదు.. నేటికీ పరిఢవిల్లు తున్న ప్రజాస్వామ్య స్ఫూర్తికి ఇదో బలమైన వునాది వేసింది. క్విటి ఇండియా ప్రభావంతో స్వాతంత్రోద్యమంలో దేశవిముక్తికోసం అడుగులు వడివడిగా పడ్డాయి. గాంధీజీ ఆమోదంతో కాంగ్రెస్ తరవున ముస్లింలీగ్ సహకారం కోసం, మత సమస్యల పరిష్కా రం కోసం.... సీ రాజగోపాలచారి ఒక సూత్రాన్ని 19 44, మార్చిలో ప్రతిపాదించారు. ఈ సూత్రాన్ని రాజగోపాలచారి తన ది వే ఔట్ పాంప్లెట్ అనే కరపత్రాల ద్వారా విస్తృత ప్రచారంలోకి తెచ్చారు. స్వయం నిర్ణయాధి కార హక్కు కోసం పాకిస్థాన్‌ను ఏర్పాటు చేయాలనే ముస్లింలీగ్ కోరికను ఆయన అంగీకరించారు. స్వాతంత్ర్య సాధన కోసం ముస్లింల సహకారాన్ని పొందడానికి ఎంత నష్టాన్నయినా భరించడానికి కాంగ్రెస్ సిద్ధమైంది. కానీ ముస్లింలీగ్ ద్విజాతి సిద్ధాంతాన్ని ప్రచారంలోకి తీసుకువచ్చి ప్రజాభిప్రాయంతో సంబంధం లేకుండా దేశవిభజ నను అంగీకరించాలని కాంగ్రె స్‌ను కోరింది. దీంతో భారతదేశం స్వాతంత్ర్యాన్ని కోరడాన్ని ముస్లింలీగ్ ఆమోదించి తాత్కాలిక ప్రభుత్వ ఏర్పాటులో కాంగ్రెస్‌కు సహకరించా లని, యుద్ధం ముగిసిన తర్వాత ముస్లిం జనాభా అత్యధికంగా ఉన్న జిల్లాల సరిహద్దు లను గుర్తించేందుకు ఒక కమిషన్ ఏర్పాటవుతుందని, ఆ జిల్లాల్లో ముస్లింలతో పాటు ముస్లిమేతరులను కూడా కలవు వుకొని వయోజన విధానంలో అందరి నుంచి ప్రజాభిప్రాయ సేక రణ చేపడు తుందని రాజగోపాలచారి ప్రతిపాదించారు. విభజన కారణంగా ప్రజలు తరలిపోవల్సి వస్తే వారి అభీష్టం మేరకే జరగాలి, భారత ప్రభుత్వానికి కావల్సిన సంపూర్ణ బాధ్యతను, అధికారాన్ని బ్రిటిష్ ప్రభుత్వం పూర్తిగా బదిలీచేసే పక్షంలో మాత్రమే బ్రిటిష్ ప్రభుత్వం విధించే నిబంధనలకు కట్టుబడాలని సీఆర్ ప్రతిపాదించారు. అప్పటి భారత వ్యవహారాల మంత్రి అమేరి, భారత వైస్రాయ్, గవర్నర్ జనరల్ లార్డ్ వేవెల్ బ్రిటన్ ప్రధాని విన్‌స్టన్ చర్చిల్‌తో చర్చించి కొన్ని ప్రతిపాదనలు చేశారు. వాటినే అమేరి-వేవెల్ ప్రణాళిక అంటారు. భారతదేశంలోని ప్రధాన మతా లకు సంబంధించినవారికి సముచిత ప్రాతినిధ్యం కల్పించడం కోసం వైస్రాయ్ కార్యనిర్వహణ మండలిని విస్తరించాలని, భారత్‌లో బ్రిటిష్‌వారి ప్రయోజ నాలు కాపాడేందుకు ఒక హైకమిషనర్‌ను నియమించాని, వైస్రాయ్ కార్యనిర్వహణ మండలిలో విదేశీ వ్యవహారాలను భారతీయ సభ్యుడికి అప్పగించాలని, ముఖ్య సైనికాధికారి పదవిని భారతీయునితో భర్తీ చేయా లని ప్రతిపాదించారు. దాంతో ప్రణాళికలోని అంశాలను చర్చించేందుకు వైస్రాయ్ వేవెల్ 1945, జూలైలో సిమ్లాలో ఒక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ యునైటెడ్ ఇండియా కోసం, ముస్లిం లీగ్ దేశ విభజనకు పట్టుబట్టారు. భారత ముస్లింలకు ఒకే ఒక ప్రతి నిధిగా ముస్లింలీగ్‌ను మాత్రమే పరిగణించాలని, లీగ్ సభ్యులు కాని ముస్లింలను రాజప్రతినిధి కార్యనిర్వహణ మండలిలో చేర్చుకోరాదని జిన్నా పట్టుబట్టాడు. దీంతో సమావేశం విఫలమైంది. ఇక 945లో బ్రిటన్‌లో జరిగిన సాధారణ ఎన్నికల్లో లేబర్ పార్టీ విజయం సాధించింది. లార్డ్ క్లెమెంట్ అట్లీ ప్రధాని అయ్యాడు.

విశాఖపట్నం రేవు పట్టణాలపై దాడికి పాల్ప డింది. జపాన్ దురాక్రమణ జరిగితే భారతదేశ పరిస్థితి ఏమ వుతుందో అనేది కాంగ్రెస్‌కు సమస్యగా పరిణమిం చింది. దీనికి తోడు 1942 మార్చి 24న వచ్చిన క్రిప్స్ రాయబారం భారతీయ నాయక త్వాన్ని నిరాశపరిచింది. 1940 ఆగస్టు ప్రతిపాదనల్ని వునరుద్ధా టించిన క్రిప్స్, సమస్యలను మరింత క్లిష్టతరం చేస్తూ మైనారిటీ ముస్లింలకు తమ భవిష్యత్తును నిర్ణయించుకునే అధికా రం ఉందని ప్రకటించాడు. పరోక్షంగా పాకిస్తాన్ అన్న ఆలోచనకు మద్దతు పలికాడు. దీంతో తీవ్ర నిరాశకు గురైన గాంధీ ప్రతిపాద నలను దివాళా తీసిన బ్యాంకు ఇచ్చిన పోస్ట్ డేటెడ్ చెక్స్‌గా విమర్శిం చాడు. పరిష్కార మార్గంగా ఉద్యమానికి సిద్ధమైనాడు.ఇక ఉద్యమా నికి ఇతర కారణాలు కూడా తోడ్పడ్డాయి.





అల్ప సంఖ్యాకుల హక్కుల పట్ల మాకు గుర్తింపు ఉందని, అల్పసంఖ్యాకులు నిర్భయంగా జీవిం చాలని, అయితే అధిక సంఖ్యాకుల వురోగతిని కాదనే అల్పసం ఖ్యాక వర్గాన్ని కూడా మనం అనుమతించలేమని పేర్కొన్నారు. అందులో భాగంగా బ్రిటన్‌లో కేబినెట్ మంత్రులైన సర్ స్టాఫర్డ్ క్రిప్స్, ఏవీ అలెగ్జాం డర్, లార్డ్ పెథిక్ లారెన్స్ సభ్యులుగాగల మంత్రిత్రయ బృందం భారత్‌లో పర్యటించింది.

బ్రిటన్ ప్రధాని అట్లీ 1946, మార్చిలో పార్లమెంట్‌లో ఒక ప్రకటన చేశారు. అల్ప సంఖ్యాకుల హక్కు ల పట్ల మాకు గుర్తింపు ఉందని, అల్పసంఖ్యాకులు నిర్భయంగా జీవిం చాలని, అయితే అధిక సంఖ్యాకుల వురోగతిని కాదనే అల్పసం ఖ్యాక వర్గాన్ని కూడా మనం అనుమతించలేమని పేర్కొన్నారు. అందులో భాగంగా బ్రిటన్‌లో కేబినెట్ మంత్రులైన సర్ స్టాఫర్డ్ క్రిప్స్, ఏవీ అలెగ్జాం డర్, లార్డ్ పెథిక్ లారెన్స్ సభ్యులుగాగల మంత్రిత్రయ బృందం భారత్‌లో పర్యటించింది. ఈ రాయబారానికి సర్ పెథిక్ లారెన్స్ చైర్మన్‌గా వ్యవహ రించారు. 1946, మే 16న వీరు తమ ప్రణాళికను వెల్లడించారు. ఈ ప్రణాళిలో రాజ్యాంగాన్ని రూపొందించుకుంటే స్వాతంత్ర్యం ఇవ్వడానికి బ్రిటిష్ ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరం లేదని ప్రకటించింది. బ్రిటిష్ పాలిత భారతదేశం, స్వదేశీ సంస్థానాలను కలిపి ఇండియన్ యూనియన్ అనే రాజకీయ వ్యవస్థ ఏర్పడుతుందని, ఆ యూనియన్ విదేశీ వ్యవహారాలు, రక్షణ, కమ్యూనికేషన్ వంటి జాతీయ ప్రాముఖ్యత గల అంశాలను నిర్వహి స్తుందని చెప్పింది. రాజ్యాంగాన్ని రూపొందించేందుకు ప్రత్యేక రాజ్యాంగ పరిషత్తు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేసింది. 1946, జూలైలో రాజ్యాంగ సభకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 205, ముస్లింలీగ్‌కు 73 సీట్లు వచ్చాయి. తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తా మని బ్రిటిష్ ప్రభుత్వం ఆగస్టు 24న ప్రకటించింది. సెప్టెంబర్ 2న తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటయ్యింది. కాంగ్రెస్ తరవున వల్లభాయ్ పటేల్, రాజేంద్రప్రసాద్, అరుణా అసఫ్ అలీ, రాజగోపాల చారి, జగ్జీవన్‌రాం, ముస్లింలీగ్ తరవున లియాఖత్ అలీఖాన్, జేఎన్ మండల్, గజ్నే ఫర్ అలీఖాన్, అబ్దుర్ రబ్ నిష్టార్‌లు ముంత్రులుగా తాత్కాలిక ప్రభు త్వంలో చేరారు. జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానిగా వ్యవహరించారు. అనంత రం వేగంగా సాగిని పరిణామాలతో 1947 ఆగస్టు 15 అర్ధరాత్రి భరతమాత దాస్య శృంఖలాలు తెంచుకుంది. స్వేచ్ఛాగీతిని పాడుకుంది. మొత్తానికి ఏడున్నర దశాబ్దాల తర్వాత కూడా నేటికీ క్విట్ ఇండియా అన్న రెండే రెండు పదాల నినాదం వింటూనే మన జాతి రక్తంలో ఒక కొత్త చలనం మొదలవుతోందంటే.. ఆనాడు ఆ ఉద్యమం సృష్టించిన సంచలనం ఎంత టిదో, దాని అసమాన ప్రభావం ఏమిటో అర్థం చే సు కోవచ్చు.

ఇది గాంధీ వృక్షం

పెట్టి పుట్టాలి అం టారు. అదెంత నిజమో కాని ఈ మొక్కమాత్రం పెడితేనే పుట్టింది. అలాంటి ఇలాంటి వ్యక్తి నాటితే కాదండోయ్..ఏకంగా దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన మహాత్ముడు నాటితే పెరిగింది. ప్రస్తుతం ఓ వీఐపీ మొక్కలా తానున్న ఊరికి ల్యాండ్ మార్క్‌లా మారింది. వివరాల్లోకి వెళితే.. అది 1942 ఆగస్ట్ మాసం. క్విట్ ఇండియా అంటూ ఓ సరికొత్త ఉద్యమానికి తెరతీశారు మహాత్మాగాంధీ గారు. రెండవ ప్రపంచ యుద్దంలో మాకు సహాయం చేస్తే మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తామని నోటి మాటగా చెప్పిన బ్రిటీష్ అధికారుల కొమ్ములను వంచడానికి చేపట్టిన మహా ఉద్యమమే ఈ క్విట్ ఇండియా ఉద్యమం. ఈ ఉద్యమంలో డూ ఆర్ డై అనే నినాదాన్ని తీసుకొని మహాత్మాగాంధీ దేశమంతటా సుడిగాలి పర్యటనలు చేశారు. ప్రతి ఒక్కరినీ ఈ ఉద్యమంలో భాగస్వామ్యులుగా చేసేందుకు అనేక ప్రసంగాలు చేశారు. ఈ ఉద్యమంలో భాగంగానే గాంధీ ఆంధ్రప్రదేశ్ లోని శ్రీకాకుళం జిల్లా దూసి అనే ప్రాంతానికి వచ్చారు. ఆ సంధర్భంగా గాంధీ నాటిన మొక్కే ఇప్పుడు ఫోటో కనిపించేది. అప్పటి మొక్క ఇప్పుడు మహావృక్షంగా మారి అదే ఆ గ్రామానికి ఓ గుర్తుగా మిగిలింది. పెట్టి పుట్టడం అంటే ఇదే మరి!







సూర్య
cinema@suryaa.com

సినిమా


ఘట్టమనేని మహేష్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు



మహేష్.... ఈ పేరు లో ఓ మత్తుంది.. ఓ వైబ్రేషన్ ఉంది.... అంటూ అమ్మాయిలు తెగ అభిమానిస్తుంటారు. ప్రతి అమ్మాయి తనకు కాబోయే భర్త మహేష్ బాబులా ఉండాలని కలలు కంటుంటారు. ఇంత ఇమేజ్ ఉన్న క్లాస్ హీరో మహేష్ బాబు. నేడు ఈయన పుట్టిన రోజు కావడం తో మహేష్ గురుంచిన కొన్ని విశేషాలు మీకోసం..

ఈయన సూపర్ స్టార్ కృష్ణ కొడుకని ప్రత్యేకించి చెప్పక్కర్లేదు... మహేష్ బాబు ఘట్టమనేని 1974 సంవత్సరం ఆగష్టు 09 న జన్మించాడు. చిన్నప్పటి నుంచే నటన పట్ల ఉన్న మక్కువతో తన తండ్రి కృష్ణ తో పాటు ఎన్నో చిత్రాల్లో నటించి మెప్పించాడు. 1979 సంవ త్సరం లో 'నీడ' చిత్రం తో ప్రారంభించిన తన కెరీర్ నేడు 'స్పైడర్' చిత్రం వరకు సక్సెస్ ఫుల్ గా సాగుతోంది. తాను మాటలు తక్కువే మాట్లాడినా తన నటన ,మనసు గురుంచి మనం మాట్లాడడానికి మాత్రం మాటలు సరిపోవనే చెప్పాలి. ఒక్కడు, శ్రీమంతుడు, బిజినెస్ మాన్, ఇలా ఎన్నో చిత్రాల ద్వారా తనకున్న ఇమేజ్ ను రెట్టింపు చేసుకున్నాడు, కేవలం నటన తోనే కాకుండా ఇటీవల బుర్రిపాలెం గ్రామాన్ని దత్తత తీసుకొని ఆ ఊరికి చేస్తున్న సేవలతో అసలైన మనసున్న శ్రీమంతుడు అనిపించు కుంటున్నాడు. మహేష్ మంచి మనసు గురుంచి అభిమానులే కాదు ఇతని సోదరి పద్మినీ ప్రియదర్శిని ఇటీవల రాఖీ పూర్ణిమ నాడు కొన్ని సరదా సన్నివేశాలు చెబుతూ హీ ఈజ్ పర్ఫెక్ట్. నాకు మహేష్ లో నచ్చే విషయం ఏంటంటే ఇంట్లో ఆడవాళ్లను ఒకలా బయటివాళ్లను ఒకలా నాని చూడడు. అందరికీ రెస్పెక్ట్ ఇస్తాడు. చిన్నప్పుడు అల్లరి బాగా చేసేవాడు. జనరల్‌గా కూతుళ్ల గురించి తల్లీతండ్రీ ఎక్కువ కేరింగ్‌గా ఉంటారు. మహేశ్ కూడా ఓ ఫాదర్ తీసుకున్నంత కేర్ తీసుకుంటాడు. మంచి ఫ్యామిలీ పర్సన్. అని చెప్పు కొచ్చింది. మరి ఇంత మంచి మనసున్న మహేష్ కెరీర్ మొత్తం సక్సెస్ ఫుల్ గా సాగాలని, ఇలాంటి పుటిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆసిస్తూ సూర్య దినపత్రిక పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియ చేస్తోంది...

హీరో తర్వాత నా పాత్రే బలంగా ఉండాలి - జగపతిబాబు



ద్వారకా క్రియేషన్స్ పతాకంపై మిర్యాల రవీందర్ రెడ్డి నిర్మిస్తున్న చిత్రం 'జయజానకినాయక'. బోయపాటి శ్రీను దర్శకత్వంలో యువ కథానాయకుడు బెల్లంకొండ సాయిశ్రీనివాస్ హీరోగా ఈ సినిమా ఆగస్టు 11న విడుదలవుతుంది. ఈ సందర్భంగా నటుడు జగపతిబాబు ఈ చిత్ర ప్రమోషన్ లో పాల్గొని కొన్ని విషయాలను పంచుకున్నారు ఆ విశేషాలకు ఇప్పుడు చూద్దాం...

జయ జానకి నాయక చిత్రం లో నా పాత్ర విషయానికి వస్తే: లెజెండ్‌లో ఈగో వున్న వ్యక్తిగా నటిస్తే, జయజానకి నాయకలో పరువుకోసం పాకులాడే వ్యక్తిగా నటించాను. ఏమ్ పోయినా పర్లేదు కానీ పరువు మాత్రం పోకూడదు అనుకునే వ్యక్తి పాత్ర.

దర్శకుడు:ఖచ్చింతంగా మాట్లాడాల్సిన విషయం బోయపాటి చాలా మంచి డైరెక్టర్. తనకేం కావాలోబాగా తెలిసిన వ్యక్తి. ఒక పాత్రను డిజైన్ చేస్తే ఆ పాత్ర ను పర్ఫెక్ట్ గా తీర్చి దిద్దాలనుకునేంతటి ప్యాషనేట్ ఉన్న డైరెక్టర్. ఈ సినిమా లో తను లవ్ తో కూడిన యాక్షన్ ను తెరక్కించాడు.

హీరో విషయానికి వస్తే: ఈ సినిమాలో హీరో పెద్దవాడా, చిన్నవాడా అని పక్కనపెడితే, బోయపాటి చేతుల మీదుగా మరోస్టార్ ఇండస్ట్రీకి వస్తున్నాడని కచ్చితంగా చెప్పగలను. అప్ కమింగ్ హీరో బెల్లం కొండా సాయి శ్రీనివాస్ తో కలసి పనిచేసాను, నా పాత్ర ఎంత వరకు ప్రేక్షకులకు రీచ్ అవుతుంది అని మాత్రమే చూస్తాను, పెద్ద స్టార్, అప్ కమింగ్ అని చూడను. అందులోనూ ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేస్తుంది బోయపాటి. కనుక తనిపై ఉన్న నమ్మకం తో ప్రాజెక్ట్ ఒకే చేసాను. జయజానకి నాయక చిత్రాన్ని లెజెండ్‌తో పోల్చకూడదు కానీ, ఆ స్థాయిలో నాకు మంచి పేరు తెచ్చిపెడుతుందని నమ్ముతు న్నాను.

పటేల్ చిత్రం నిరాశను మిగిల్చింది:

"పటేల్‌సార్ టీజర్ విడుదలైనప్పుడు సినిమాకు అందెంత పెద్ద ఎసెట్ అయ్యిందో, అంతేలా మైనస్ కూడా అయ్యింది. ఎందుకంటే టీజర్ చూసిన ప్రేక్షకులు సినిమా సస్పెన్స్ థ్రిల్లర్, హారర్ మూవీలా, పూర్తి స్థాయి యాక్షన్ ఎంటర్‌టైనర్‌లా ఉంటుందని భావించారు. ఆడియెన్స్ భారీ అంచనాలతో వచ్చారు. కానీ సినిమా ప్రేక్షకులు ఊహించిన స్థాయిలో లేదు. ఇక సినిమా చాలా త్వరగా అనుకుని రిలీజ్ చేసేశారు. ఇవన్నీ కారణాలు అయితే, ఒకసారి ప్రేక్షకుల దృష్టిలో ఫేడ్ అవుట్ అయిపోయిన హీరో సినిమా చేస్తే ప్రేక్షకులు ఆదరించరు. ఇది పటేల్‌సార్‌తో నిజమైంది. అయితే పటేల్‌సార్ వల్ల నేను నటించే ఇతర సినిమాలపై ఏ ప్రభావం పడదు. పటేల్‌సార్ సినిమాలో హీరోగా నటించడానికి కారణం మంచి కథ. సాయి కొర్రపాటి వంటి మంచి నిర్మాత కథను నమ్మి వచ్చినప్పుడు నేను చేయలేనని కూడా చెప్పలేను కదా..అయితే నాకున్న అనుమానాన్ని ఆయనకు కూడా చెప్పాను. అయితే సబ్జెక్ట్ చాలా బలమైనదని నమ్మాను.

హీరో గా అడుగుతున్నారు: నన్ను హీరోగా పెట్టి మరో నిర్మాత సినిమా చేయడానికి సిద్ధంగా ఉన్నారు. కానీ నేను వారితో వద్దనే అన్నాను. కానీ ఆయన చాలా ఆసక్తిగా ఉన్నారు. హీరో గా ఫెయిల్యూర్ అయ్యాను అనేదే నా భావన.

ప్రొడక్షన్ చేయను: ఎందుకంటే నాకు టైమ్‌కు ఆర్టిస్టు రాకపోతే తిట్టేస్తాను. నేను బ్యాడ్ బిజినెస్ మేన్, బ్యాడ్ ప్రొడ్యూసర్‌ని అందునే నిర్మాణం చేయదలుచుకోవడం లేదు.

ఇలాంటి నిర్మాత అవసరం : బోయపాటి మీద నమ్మకంతో నిర్మాత రవీందర్ మేకింగ్‌లో ఎక్కడా కాంప్రమైజ్ కాలేదు. సినిమా బిజినెస్ కూడా ఎక్కువే అయ్యింది. సినిమాను ప్యాషన్‌తో చేసే మిర్యాల రవీందర్‌రెడ్డి వంటి నిర్మాతలు మనకు ఎంతో అవసరం. ఈ సినిమాతో బోయపాటి ఓ హీరోను, ఓ నిర్మాతను నిలబెట్టాడు.

ఎవరూ ఇన్స్పిరేషన్ కాదు: హీరో నుంచి మొదటి సారి విలన్ పాత్ర అవకాశం వచ్చినప్పుడు కూడా ఇన్స్పిరేషన్ అంటూ ఎవరూ లేరు. కానీ అమితాబ్ బచ్చన్ కు నాకు కొన్ని సిమిలారిటీస్ ఉన్నాయి దాంతో ఆలా ఫీల్ అవుతూ ఉంటా అప్పుడప్పుడు(నవ్వుతూ)..

భవిశ్యత్తు ప్రణాళిక: నాకు ప్లానింగ్స్ అంటూ ఏమీ ఉండవు, నచ్చినట్టు చేసుకుంటూ వెళతాను, ఇక సినిమా ప్లానింగ్స్ అయితే నాకు 70 ఏళ్ళు వచ్చేవరకు సినిమాలు చేస్తూ పోతుంటాను, హీరో తరువాత నా పాత్రే బలంగా ఉండాలని భావిస్తా అంతే...

డ్రగ్స్ పై స్పందన: ఇక డ్రగ్స్ వ్యవహారానికి వస్తే సినిమావాళ్లంటే సెలబ్రిటీలు కాబట్టి న్యూస్ అయ్యింది. మమూళ్ళు వాళ్ల పేర్లు బయటకు రాలేదు. నేను ఫీల్ అయ్యిందేంటంటే, ఇన్వెస్టిగేషన్ చేసే సమయంలో ఎవరీ పేర్లు బయటపెట్టకుండా చేసుంటే బావుండేది.

తదుపరి చిత్రాలు: అఖిల్ సినిమా చేస్తున్నాను. అడవిశేష్ సినిమా చేయాల్సి ఉంది. ఇక కన్నడ, తమిళంలో సినిమాలు చేస్తున్నాను అన్నారు.

నా సినిమాలో ఆడవాళ్ళ పాత్రలు చాలా బలంగా ఉంటాయి - తేజ

యూత్ ఫుల్ లవ్ స్టోరీ లతో వరుస హిట్స్ కొట్టిన డైరెక్టర్ తేజ నేడు వరుస ఫ్లాప్ లతో కాస్త వెనుకపడ్డారు. ఈ అపజయాలను దృష్టిలో పెట్టుకొని ప్రస్తుతం రానా ప్రధాన పాత్రలో నేనే రాజు నేనే మంత్రి అనే సినిమా చేశారు. ట్రైలర్ చూసిన చాలా మంది తేజ ఈసారి హిట్ అందుకోవడం ఖాయం అని భావిస్తున్నారు. ఈ సందర్భంగా మీడియాతో తేజ ముఖాముఖి లో పాల్గొన్నారు

ప్ర: సినిమా ఎప్పుడు మొదలైంది ?

జ: సినిమా బాహుబలి –2 కంటే ముందే మొదలుపెట్టాను. కానీ మధ్యలో ఆ సినిమా రావడం, హిట్టవడం అన్నీ జరిగిపోయాయి. ఆ సినిమా తరవాత మళ్ళీ రీ స్టార్ట్ చేసి పూర్తిచేశాను.

ప్ర: ముందుగా ఈ కథను వేరే హీరోకి చెప్పారట నిజమేనా ?

జ: అవును. మొదటిసారి లైన్ అనుకోగానే అహం అనే టైటిల్ పెట్టి రాజశేఖర్ కు చెప్పాను. కానీ కొన్ని కారణాల వలన అనుకున్న కథను చెడగొట్టడం ఇష్టం లేక ఆ ప్రయత్నం మానుకున్నాను. ఆ తర్వాత కొంచెం డెవలప్ చేసి రానాకు చెప్పాను. ఆయన వెంటనే ఒప్పుకోవడం వలన సినిమా మొదలైంది.

ప్ర: సినిమా ఎలా ఉంటుంది ?

జ: రెగ్యులర్ సినిమాలకు ఒక మీటర్ ఉంటుంది. కానీ ఈ సినిమాకి అలా ఉండదు. అలాగని కమర్షియల్ అంశాలు లేవని కాదు. అవి కూడా ఉంటాయి. కానీ పాత్రలన్నీ ఆర్ట్ సినిమాలో పాత్రల్లా ఉంటాయి. చిత్రం సినిమా ఎలాగో ఇది కూడా అలాగే సినిమా మీటర్ లెక్కలన్నిటినీ తుడిచేస్తుంది.

ప్ర: ట్రైలర్ కు వస్తున్న స్పందన ఎలా ఉంది?

జ: రెస్పాన్స్ చాలా బాగుంది. అప్పటి వరకు నన్నుచూసి చేతులు జేబులో పెట్టుకున్న వాళ్లంతా దగ్గరికొచ్చి మరీ షేక్ హ్యాండ్ ఇచ్చి బాగుందంటున్నారు.

ప్ర; ఇంతకు ముందు తేజాకి ఈ సినిమా తీస్తున్న తేజాకి తేడా ఏంటి ?



జ: నా గత ఫెయిల్యూర్స్ అన్నీ కథలో లోపం ఉండటం వలనే పోయాయని నాకు తెలుసు. అందుకే ఈసారి కథను బలంగా చెబుదామనుకుని ఈ సినిమా చేశాను.

ప్ర: రానా తో కలసి పని చేయడం ఎలా అనిపించింది ?

జ: రానా ఒక తెలివైన నటుడు. స్మార్ట్ గా ఆలోచిస్తాడు. కొంతమంది మేమే గొప్ప నటులం అని ఫీలవుతుంటారు. కానీ రానా అలా కాదు. ముందురోజు సీన్ చెబితే దాని గురించే ఆలోచిస్తూ సెట్ కి ఆ పాత్రలో ఉండే మూడ్ తోనే వస్తాడు.

ప్ర: కథ పూర్తిగా కొత్తదా ?

జ: కాదు. కథ అందరికీ తెలిసిందే. ఎప్పుడూ మన చుట్టూ జరిగేదే. కానీ తీసిన విధానం, చెప్పిన నైపథ్యం కొత్తవి.

ప్ర: కాజల్ ఎలా నటించింది ?

జ: కథ చెప్పగానే సురేష్ బాబుగారు కాజల్ అయితేనే సినిమా చేద్దాం అన్నారు. కాజల్ కూడా చాలా డెవలప్ అయింది. ఈజీగా నటించేస్తుంది. పాత్ర గురించి చెప్పాక నాకన్నా ఎక్కువగా అందులో లీనమైపోయింది.

ప్ర: ఈ సినిమాలో క్యాథరిన్ చేత సిగరెట్ కూడా తాగించినట్టున్నారు ?

జ: ఆ పాత్ర అలాంటిది. నా ఏ సినిమా చూసినా అందులో ఆడవాళ్ల పాత్రలు చాలా బలంగా ఉంటాయి. వాళ్ళ చుట్టూనే కథ తిరుగు తుంది. ఇందులో కూడా అంతే. కాజల్, క్యాథరిన్ పాత్రలు చాలా బలంగా ఉంటాయి.

ప్ర: ఈ సినిమాతో ఎవరెవరికి పేరొస్తుంది ?

జ: ఈ సినిమాతో రానా స్టార్ హీరోల జాబితాలో చేరిపోతాడు. కాజల్ కి కూడా మంచి పేరొస్తుంది. అలాగే సినిమాటోగ్రాఫర్, సంగీతం ఇచ్చిన అనూప్ రూబెన్స్ కు కూడా పేరొస్తుంది.

లీడింగ్ హీరోలకు వాంటెడ్ గర్ల్ ఈ భామ...



అ.. ఆ.. చిత్రం తో ఎంట్రీ ఇచ్చి, శతమానం భవతి సినిమా తో స్టార్ హీరోయిన్ గా పేరుతెచ్చుకున్న ముద్దుగుమ్మ అనుపమ పరమేశ్వరన్ యంగ్ లీడింగ్ హీరో లకు వాంటెడ్ హీరోయిన్ అయిపోయింది...

నేచురల్ స్టార్ నానికి జోడీగా మలయాళీ ముద్దుగుమ్మ అనుపమ పరమేశ్వరన్ నటిస్తోందా? అవుననే అంటున్నాయి టాలీవుడ్ వర్గాలు. మేర్లపాక గాంధీ దర్శకత్వంలో నాని ఓ చిత్రంలో నటిస్తున్నారు.ఇందులో ఆయనకి జోడీగా అనుపమ పరమేశ్వరన్‌ను ఎంపికచేసుకున్నట్లుతెలుస్తోంది.

ఇప్పటివరకు సంప్రదాయబద్ధమైన పాత్రల్లోనే కన్పించిన అనుపమ ఈ సినిమాలో మాత్రం కాస్త మోడ్రన్ రోల్‌లో కన్పించనున్నట్లు తెలుస్తోంది. మరోపక్క అనుపమ.. రామ్‌కి జోడీగా ఉన్నది ఒక్కటే జిందగీ చిత్రంలో నటిస్తున్నారు. శతమానం భవతి చిత్రం తర్వాత అనుపమకి తెలుగుతో పాటు తమిళంలోనూ అవకాశాలు బాగానే వస్తున్నాయి. నాని, మేర్లపాక గాంధీ కాంబినేషన్‌లో వస్తున్న చిత్రం తొలి షెడ్యూల్ యూరప్‌లో జరగనున్నట్లు సమాచారం.

టీవీలో హొూస్ట్ చేసేందుకు మరో భామ రెడీ



గ్యాంగ్స్ ఆఫ్ వస్సీపూర్ సినిమాతో బాలీవుడ్‌లో అడుగుపెట్టిన హీరోయిన్ హ్యూమా ఖురేషీ హిందీలో ఓ టీవీ షో చేయనుంది. ఈ షో పేరు ఇండియా 70. కాల గమనంలో సమాజంలో గొప్ప మార్పు తెచ్చిన వ్యక్తుల నిజజీవిత గాథలను తెలియజేసే విధంగా ఈ షో ప్లాన్ చేశారు. ఆయా రంగాల్లో పేరొందిన వారు చేసిన కృాఎషి సాధించిన విజయాలు ఈ షో ద్వారా పరిచయం చేయనున్నారు. బాలీవుడ్ లో ఇప్పటికే పాగా వేసిన హ్యూమా ఖురేషి సౌత్ లో అడుగు పెట్టనుంది. సూపర్ స్టార్ రజనీకాంత్ హీరోగా నటిస్తున్న కాలా మూవీలో హ్యూమా హీరోయిన్ గా నటించే అరుదైన అవకాశం ఆమెను వరించింది. రజనీకాంత్ తో కబాలి సినిమా తీసిన పా. రంజిత్ డైరెక్షన్ లో కాలా తెరకెక్కుతోంది. నాలుగు దశాబ్దాల క్రితం నాటి ముంబయి గ్యాంగ్ స్టర్ కథ నేపథ్యంగా ఈ సినిమా తీస్తున్నారు. రజనీకాంత్ అల్లుడు ధనుష్ ఈ సినిమాకు నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. బాలీవుడ్ నటుడు నానా పటేకర్ పొలిటీషియన్ పాత్రలో కనిపించనున్నాడు. కాలా సినిమా ద్వారా సౌత్ లో మరిన్ని అవకాశాలు వస్తాయని హ్యూమా ఖురేషీ ఎంతో ఆశ పడ ుతోంది. ఈలో గా మరింత పా ప్ుల ర్ అయ్యేందుకు టీవీ షో చేసేందుకు




ఆదిత్యనాథ్ ఎందుకు రాజీనామా చేయలేదు?

న్యూఢిల్లీ : ఉప రాష్ట్రపతి పదవికి ఆగస్టు 8న ఎన్నికలు ముగియగానే ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఆయన ఉప ముఖ్యమంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్య తమ లోక్‌సభ సభ్యత్వాలకు రాజీనామా చేస్తారని రాజకీయ విశ్లేషకులు భావించారు. ఉప రాష్ట్రపతి పదవికి ఓటు వేయగానే ఆదిత్యనాథ్ పార్లమెంట్‌కు రాజీనామా చేశారని కూడా ప్రచారమైంది. అయితే, ఆ విషయాన్ని యూపీ సమాచార శాఖ ప్రధాన కార్యదర్శి అవినాశ్ కుమార్ అవస్తి ఖండించారు. ఇక తాను లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఉత్తర ప్రదేశ్‌లోని ఫూల్పూర్ నుంచి మళ్లీ బీజేపీ అభ్యర్థి విజయం సాధిస్తారని మౌర్య వ్యాఖ్యానించారు. లోక్‌సభకు ఎప్పుడు రాజీనామా చేస్తున్నారన్న ప్రశ్నకు మాత్రం ఆయన సమాధానాన్ని దాటవేశారు. ఉత్తర ప్రదేశ్ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో బీజేపీ అఖండ విజయం సాధించడంతో లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఆదిత్యనాథ్, మౌర్య ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులుగా ఈ ఏడాది మార్చి 19న ప్రమాణ స్వీకారం చేశారు. ఈ లెక్కన వారిరువురు సెప్టెంబర్ 19లోగా రాష్ట్ర అసెంబ్లీకి గానీ, రాష్ట్ర శాసన మండలికి గానీ ఎన్నిక కావాల్సి ఉంది. ఇంకా నెల పది రోజుల్లో రాష్ట్ర శాసన మండలికి ఎన్నిక కావాల్సి ఉన్న నేపథ్యంలో వారు ఎందుకు లోక్‌సభకు రాజీనామా చేయడం లేదన్నది ప్రశ్నార్థకం అయింది. వీరిరువురు ఖాళీ చేసే పార్లమెంట్ స్థానాలకు ఉమ్మడిగా పోటీ చేసి విజయం సాధించాలని బహుజన్ సమాజ్ పార్టీ, సమాజ్‌వాది పార్టీలు పరస్పర చర్చలు జరుపుతున్నాయి.

అమ్మాయి వెంటపడి వేధిస్తే స్టేషన్ బెయిల్

క్రిమినల్ లాపై పెరుగుతున్న విమర్శలు

న్యూఢిల్లీ: తన మానాన తాను వెళుతున్న ఓ అమ్మాయి వెంటపడి వేధింపులకు గురి చేసి, రెడ్ హ్యాండెడ్‌గా పోలీసులకు దొరికిపోతే ఏమి జరుగుతుంది? జైలుకు వెళ్లాల్సి వస్తుందని అనుకుంటున్నారా? అంత సీను లేదు. పోలీసులకు పట్టుబడినా స్టేషన్ నుంచి ఎంచక్కా ఇంటికి వెళ్లిపోవచ్చు. వెంటపడి వేధించే కేసులో తొలిసారిగా చిక్కితే స్టేషన్ బెయిల్ పొందవచ్చని 'క్రిమినల్ లా చట్ట సవరణ బిల్లు 2012' చెబుతోంది. ఇప్పుడు ఈ చట్టంపై మహిళా సంఘాలు, ఎంతో మంది అభ్యుదయవాదులు తమ నిరసనలను తెలియజేస్తున్నారు. అసలు ఇప్పుడు ఈ చట్టం ఎందుకు గుర్తుకు వచ్చిందంటే, గత వారంలో హర్యానా బీజేపీ చీఫ్ కుమారుడు వికాస్ బరాలా ఐఏఎస్ అధికారి కుమార్తె అయిన ఓ యువతి కారును వెంబడించి వేధిస్తూ, పోలీసులకు అడ్డంగా దొరికిపోయి అరెస్టయి ఆపై అదే రోజు స్టేషన్ బెయిల్‌పై బయటకు వచ్చిన సంగతి తెలిసిందే. శనివారం ఈ ఘటన జరిగింది. ఇక నాలుగేళ్ల క్రితం, అంటే 2013లో ఇదే చట్టానికి మార్పులు తెచ్చి వేధింపుల కేసులు నాన్ బెయిలబుల్ నేరంగా మార్చాలని కాంగ్రెస్ ప్రయత్నించిన వేళ, అలా చేస్తే పురుషులను జైళ్లకు పంపేందుకు చట్టాన్ని దుర్వినియోగం చేసే అవకాశాలు ఉన్నాయని ప్రతిపక్షాలు అడ్డుకున్నాయి. దీంతో 2012 ఢిల్లీ గ్యాంగ్ రేప్ తరువాత ఏర్పాటైన జస్టిస్ వర్మ కమిషన్ ఇచ్చిన సిఫార్సులు పూర్తిగా అమలులోకి రాకపోగా, తొలి నేరానికి మాత్రం స్టేషన్ బెయిల్‌ను వర్తింపజేస్తూ చట్టం వచ్చింది. ఇప్పుడు ఆ చట్టమే బీజేపీ నేత కుమారుడిని జైలుకు వెళ్లనీయకుండా




అడ్డుకుంది. ఇప్పుడు ఆ చట్టాన్ని మరోసారి మార్చాలన్న డిమాండ్‌కు మద్దతు పెరుగుతోంది.

మహిళలు ఒంటరిగా ఉంటే వేధించమని ఆహ్వానించినట్లా?

హర్యానా బీజేపీ ఉపాధ్యక్షుడ్ని కడిగిపారేసిన బాధిత యువతి

చండీగఢ్‌లో సీనియర్ ఐఏఎస్ అధికారి కుమార్తె వర్ణికా కుందు తన కారులో ఇంటికి వెళుతుండగా ఆ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు సుభాష్ బరాలా కొడుకు వికాస్ బరాలా, అతని స్నేహితుడు ఆశిష్ ఎస్యూవీ వాహనంలో వెంబడించి, అడ్డుకుని వేధింపులకు దిగిన సంగతి తెలిసిందే. సుమారు 8 జంక్షన్ల వరకు ఆమెను వేధించగా, 9 సీసీ టీవీ ఫుటేజ్‌లో ఆ వివరాలు వెలువడ్డాయి. ఈ క్రమంలో బీజేపీ ఉపాధ్యక్షుడు రామ్ వీర్ స్పందిస్తూ, అర్ధరాత్రి అమ్మాయి ఎందుకు రోడ్లపైకి వెళ్లిందని ప్రశ్నించారు. దీనిపై తీవ్ర స్థాయిలో విమర్శలు రాగా వర్ణికా కుందు ఆయన ప్రశ్నలపై మీడియాలో స్పందించారు. ఆమె మాట్లాడుతూ, 'అలా ప్రశ్నించడం ఆయన పని కాదు. ఎప్పుడు ఎక్కడ, ఏమి చేయాలనేది పూర్తిగా నాకు సంబంధించిన విషయం. అలాగే నా కుటుంబానికి సంబంధించిన విషయం. రాత్రి పూట బయటకు వెళితే తప్పా? రాత్రి పూట పురుషులు నియంత్రణలో ఉండరా? ఒంటరి మహిళ కనిపించకూడదా? పురుషులు మద్యం తాగవచ్చు, కానీ మహిళ మాత్రం తాగకూడదా? ఒక మహిళ తన స్నేహితులైన అబ్బాయిలతో ఉండి మత్తులో ఉంటే ఆమె లైంగిక వేధింపులకు ఆహ్వానించినట్టా? అసలు బాధితురాలైన నన్నెందుకు ప్రశ్నిస్తున్నారు? నిందితుడ్ని ఎందుకు ప్రశ్నించడం లేదు? ఈ ప్రశ్నలు బాధితురాలైన నన్నడగవచ్చా? ఇంతకీ మీరు సమాజాన్ని ఏ కోణంలో చూస్తున్నారు? నన్ను నేను రక్షించుకున్నాను కాబట్టి ఏదో తప్పయి ఉంటుంది క్షమించండి అంటున్నారు. నాకేదైనా జరిగితే బాధ్యత ఎవరిది?' అంటూ ఆమె కడిగిపారేశారు. దీంతో సోషల్ మీడియాలో ఆమెకు సానుభూతి, అభినందనలు పెద్ద ఎత్తున వస్తున్నాయి.

బాబ్రీ వివాద స్థలానికి కొద్ది దూరంలో మసీదు నిర్మించుకోవచ్చు



- సుప్రీం కోర్టుకు తెలిపిన షియా బోర్డు
- బాబ్రీపై కీలక వాదోపవాదాలు

న్యూఢిల్లీ : దశాబ్దాలుగా కొనసాగుతున్న బాబ్రీ మసీదు కూల్చివేత వివాదంలో షియా వక్ఫ్ బోర్డు తమ అభిప్రాయాలను సుప్రీం కోర్టుకు విన్నవించింది. వివాద స్థలానికి కొద్ది దూరంలో మసీదు నిర్మించుకోవచ్చని బోర్డు అత్యున్నత న్యాయస్థానానికి సూచించింది. రామ మందిరం, మసీదు ఒకే చోట ఉంటే ఘర్షణ కొనసాగుతుందని షియా బోర్డు పేర్కొంటూ ఈ వివాదంలో అందరికీ ఆమోదయోగ్యమైన తీర్పు ఇవ్వాలని సుప్రీం కోర్టును కోరింది. దీనికి సంబంధించి ఈ నెల 11న విచారణ జరగనుంది. 1992 డిసెంబర్ 6న బాబ్రీ మసీదు నిర్మించిన ప్రదేశం శ్రీరాముని జన్మస్థలమని కొంత మంది హిందూవాదులు మసీదును కూల్చివేశారు. ఈ పని భారత రాజకీయాల రూపురేఖలు మార్చేసింది. దీనికి సంబంధించిన కేసు ఇంకా కోర్టులోనే ఉంది. 2010లో వివాదాస్పద భూభాగాన్ని అలహాబాద్ హైకోర్టు మూడు భాగాలుగా చేసి తీర్పు వెలువరించింది. ఆ భాగాలను రామ్ లాలా, నిర్మోహి అఖడ, సున్నీ వక్ఫ్ బోర్డులకు పంచింది. తరువాత సున్నీ వక్ఫ్ బోర్డుకు కేటాయించిన భాగం తమకు చెందుతుందని షియా వక్ఫ్ బోర్డు వాదిస్తున్న సంగతి తెలిసిందే.

బాబ్రీపై కీలక వాదోపవాదాలు

అయోధ్య కేసులో మంగళవారం సుప్రీం కోర్టులో కీలక వాదోపవాదాలు జరిగాయి. వివాదాస్పద స్థలానికి సమీపంలోని ముస్లింలు ఎక్కువగా ఉన్న ప్రాంతంలోనే మసీదు నిర్మించాలని షియా బోర్డు మంగళవారం సర్వోన్నత న్యాయస్థానానికి నివేదించింది. ఒకే చోట రామ మందిరం, మసీదు ఉంటే అది వివాదాలకు దారి తీస్తుందని షియా వక్ఫ్ బోర్డు ఈ సందర్భంగా ఉన్నత న్యాయస్థానం దృష్టికి తెచ్చింది. రిటైరైన సుప్రీం కోర్టు న్యాయమూర్తి ఇతర భాగస్వాములందరితో కూడిన కమిటీ దశాబ్దాల నాటి ఈ వివాదానికి తెర దించాలని సూచించింది. ఈ కమిటీలో ప్రధాని కార్యాలయం, యూపీ సీఎం కార్యాలయం నుంచి నామినీలకూ చోటు కల్పించాలని కోరింది. వాదోపవాదాలను పరిశీలించిన కోర్టు తదుపరి విచారణను ఈ నెల 11న చేపట్టనున్నట్టు పేర్కొంది. ఇక వివాదాస్పద స్థలాన్ని మూడు భాగాలుగా చేసి ఒక భాగాన్ని రామ మందిరం కోసం, మరో భాగాన్ని నిర్మోహి అఖాడాకు, మూడో భాగాన్ని సున్ని వక్ఫ్ బోర్డుకు అప్పగించాలని 2010లో అలహాబాద్ హైకోర్టు లక్నో బెంచ్ సూచించింది. కాగా, షియా వక్ఫ్ బోర్డు తాజాగా సుప్రీం ఎదుట భిన్న వాదనలు వినిపించింది. సున్ని బోర్డుకు కేటాయించిన వివాదాస్పద స్థలంలో భాగం తమకు చెందినదని షియా బోర్డు పేర్కొంది. కాగా, అయోధ్య బాబ్రీ మసీదు వివాదంలో 2010లో అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను విచారించడానికి ముగ్గురు న్యాయమూర్తుల బెంచ్‌ను సుప్రీం కోర్టు నియమించిన విషయం తెలిసిందే. జస్టిస్ దీపక్ మిశ్రా నేతృత్వంలో జస్టిస్ అశోక్ భూషణ్, జస్టిస్ అబ్దుల్ నజీర్‌ల బెంచ్ ఈ నెల 11 నుంచి పిటిషన్ల విచారణ ప్రారంభించనుంది. అయోధ్యలోని వివాదాస్పద 2.77 ఎకరాల భూమిని గతంలో సున్నీ వక్ఫ్ బోర్డు, నిర్మోహీ అఖాడా, రామ్ లాలాలకు సమానంగా పంచాలని గతంలో అలహాబాద్ హైకోర్టు 2:1 మెజారిటీతో తీర్పు వెలువరించిన విషయం విదితమే.

ఆస్ట్రేలియా బాలుడిని ఆసుపత్రి పాలు చేసిన సముద్రపు పురుగులు



మెల్‌బోర్న్ : ఫిరానా పురుగులను పోలిన చిన్నచిన్న సముద్రపు పురుగులు ఆస్ట్రేలియాలో కనిపించాయి. ఇవి ఫిరానాల్లా మనుషులపై దాడి చేయవు, కాకపోతే సముద్రంలోని జంతు, వృక్ష పదార్థాలను విచ్ఛిన్నం చేయడంలో తోడ్పడేవేనని సముద్రజీవ శాస్త్రవేత్తలు తెలియజేశారు. మెల్‌బోర్న్‌కు చెందిన సామ్ కనీజే ఈ పురుగుల దాడికి గురై ఆసుపత్రి పాలు కావడంతో ఈ పురుగుల విషయం వెలుగులోకి వచ్చింది. అక్కడి బ్రింగ్టన్ బీచ్‌లో 30 నిమిషాల పాటు గడిపిన సామ్ కాళ్ల నుంచి తీవ్ర రక్తస్రావం జరిగింది. అలా రక్తంతో తడిసిన కాళ్లతో ఇంటికి వెళ్లిన సామ్‌ను చూసి అతని తల్లిదండ్రులు షాకయ్యారు. వెంటనే పక్కనే ఉన్న ఆసుపత్రికి తీసుకువెళ్లినా రక్తస్రావానికి కారణమేమిటో వైద్యులు కనిపెట్టలేకపోయారు. అతని కాళ్ల మీద చిన్న చిన్న రంధ్రాలు ఉండడం చూసి అతని తండ్రి జారోడ్ సముద్రం వద్దకు వెళ్లి చూశాడు. అక్కడ ఉన్న చిన్న చిన్న పురుగులను చూసి, తన కుమారుడి గాయాలకు ఇవే కారణమై ఉంటాయని వాటిని పట్టుకువచ్చాడు. తరువాత వాటిని పరిశోధన కోసం సముద్రజీవ శాస్త్రవేత్తలకు పంపించాడు. ప్రస్తుతం సామ్ కోలుకుంటున్నాడని జారోడ్ తెలిపాడు.

హఫీజ్ సయీద్ నేతృత్వంలో 'మిల్లీ ముస్లిం లీగ్' పార్టీ ఎన్నికల కమిషన్‌కు దరఖాస్తు



ఇస్లామాబాద్ : 2008 ముంబయి ఉగ్రదాడులకు సూత్రధారి, జమాత్ ఉద్ దవా చీఫ్ హఫీజ్ సయీద్ ముందుగా చెప్పినట్టుగానే రాజకీయాల్లోకి వచ్చాడు. మిల్లీ ముస్లిం లీగ్ పార్టీని ప్రారంభించినట్టు ఆయన తెలిపాడు. కొత్త పార్టీ కమిటీలను ప్రకటించాడు. మిల్లీ ముస్లిం లీగ్ అధ్యక్షుడిగా సైఫుల్లా ఖలీద్‌ను నియమించినట్టు వెల్లడించిన ఆయన నిజమైన ఇస్లామిక్ పార్టీ తమదేనని, ముస్లింల సంక్షేమం కోసం తాము కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపాడు. పాకిస్తాన్‌ను పూర్తి ఇస్లాం రాజ్యంగా మార్చాలన్న లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చానని, కొత్త పార్టీ అధికార ప్రతినిధిగా జమాత్ ఉద్ దవా కార్యకర్త తాబిష్ ఖయ్యూమ్‌ను నియమించామని అన్నాడు. పాకిస్తాన్ ఎన్నికల కమిషన్‌కు కొత్త పార్టీని రిజిస్టర్ చేయాలని దరఖాస్తు చేసినట్టు తెలిపాడు. క్షేత్ర స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడంపై దృష్టి సారించామని చెప్పాడు. కాగా, హఫీజ్ సయీద్ గృహ నిర్బంధంలో ఉండడంతోనే భారీ బహిరంగ సభ ద్వారా పార్టీని ఆవిష్కరించాలన్న ఆలోచనను విరమించుకున్నామని ఖయ్యామ్ వ్యాఖ్యానించాడు. ఇతర సీనియర్ జమాత్ ఉద్ దవా నేతలకు పార్టీలో ప్రమేయం ఉండదని తెలిపాడు.

ఆ కేఫ్‌లో కాఫీ తాగితే స్త్రీల కంటే పురుషులకు బిల్లు ఎక్కువ పడుద్ది!

మెల్‌బోర్న్ : ఆస్ట్రేలియాలో మెల్‌బోర్న్‌లోని ఓ కేఫ్‌లో కాఫీ తాగితే పురుషులకు ఎక్కువగా, స్త్రీలకు తక్కువగా బిల్ వేస్తున్నారు. ఆ కేఫ్‌లో ఇలా పురుషులకు వేస్తున్న అధిక బిల్లు తమ లాభాల కోసం మాత్రం వేయడం లేదని చెబుతున్నారు. పురుషుల నుంచి అలా వసూలైన డబ్బును మహిళలకు సేవలు అందించే స్వచ్ఛంద సంస్థకు అందజేస్తున్నామని తెలిపారు. తాము విక్రయిస్తున్న కాఫీ రేటుకి స్త్రీల కంటే పురుషుల నుంచి 18 శాతం ఎక్కువ బిల్లు వేస్తున్నామని పేర్కొంటున్నారు. అయితే, ఈ అధిక రేటు తప్పనిసరిగా కట్టాలని తాము డిమాండ్ చేయబోమని, పురుషులు వారికి నచ్చితేనే ఈ 18 శాతం అధిక బిల్లును చెల్లించవచ్చని చెబుతున్నారు. ఆ కేఫ్‌లో కాఫీ తాగే పురుషుల్లో అధిక శాతం మంది ఆ అదనపు బిల్లు ఎందుకని అడగకుండానే చెల్లిస్తున్నారట.

బలవంతంగా మత్తులో ముంచుతూ వికృతత్వం

ఆక్సెంచర్ టెక్కీపై భార్య ఫిర్యాదు



బెంగళూరు : తనకు అలవాటు లేదని ఎంతగా వారిస్తున్నా వినకుండా తన భర్త మద్యం తాగించి, ఆపై పడక గదిలో వికృతంగా ప్రవర్తిస్తూ, ఆ దృశ్యాలను మొబైల్ ఫోన్‌లో చిత్రీకరిస్తున్నాడని ఆక్సెంచర్ సంస్థలో లక్షల వేతనంపై పని చేస్తున్న ఓ మేనేజర్‌పై ఆయన భార్య ఫిర్యాదు చేయడం కలకలం రేపింది. బెంగళూరు విజయనగర పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఫిర్యాదులోని వివరాల ప్రకారం, తన భర్త చెర నుంచి తనను రక్షించాలని ఆమె వాపోయారు. చూడడానికి తన మాజీ లవర్ మాదిరిగా ఉన్నావని, అదే పేరుతో పిలుస్తానని, తనను చూస్తే ఆమే గుర్తుకు వస్తోందని మానసికంగా వేధిస్తున్నాడని ఆమె పేర్కొన్నారు. ఏడాది క్రితం ఓ మ్యాట్రిమోనియల్ వెబ్‌సైట్‌లో చూసి అతన్ని వివాహం చేసుకోగా, పెళ్లి సమయంలో 800 గ్రాముల ఆభరణాలు, రూ. 20 లక్షల నగదును కట్నంగా ఇచ్చామని ఆమె తన ఫిర్యాదులో ఆరోపించారు. హనీమూన్ కోసం తాము మారిషస్ వెళ్లిన వేళ, తొలిసారిగా అతనిలోని కర్కోటకుడు బయటకు వచ్చాడని, విఫలయత్నం చేసి మద్యం తాగించాడని చెప్పారు. తాగితే మత్తు రాదని, ఏమీ జరగదని, తనను నిరాశ పరచవద్దని చెబుతూ బలవంతం చేశాడని, ఆపై మత్తులో తాను ఉంటే, సెల్ ఫోన్‌లో చిత్రీకరించాడని ఆరోపించారు. వాటిని చూపి బెదరించి మళ్లీ మళ్లీ తాగిస్తున్నాడని, మరింత కట్నం కావాలని వేధింపులు ప్రారంభించాడని తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేయగా, తనతో కలసి ఉండడం ఇష్టం లేకే తన భార్య ఇటువంటి ఫిర్యాదుతో వచ్చిందని ఆమె భర్త ఆరోపిస్తుండడం గమనార్హం. వీరి మధ్య రాజీ కుదిర్చేందుకు ప్రయత్నిస్తున్నామని, కుదరకుంటే తదుపరి చర్యలు తీసుకుంటామని పోలీసులు చెప్పారు.

కాంగ్రెస్ రెబల్ ఎమ్మెల్యేల ఓట్లు చెల్లవు: ఈసీ



అహ్మదాబాద్: గుజరాత్‌లోని మూడు రాజ్యసభ స్థానాలకు పోలింగ్ జరిగింది. ఈ ఎన్నికల కౌంటింగ్ మంగళవారం సాయంత్రం 5గంటలకు ప్రారంభం కావాల్సి ఉండగా కాంగ్రెస్ సభ్యులు అడ్డుకున్నారు. కాంగ్రెస్‌కు చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు క్రాస్ ఓటింగ్‌కు పాల్పడ్డారని ఆరోపిస్తూ కౌంటింగ్ జరిగేందుకు వీల్లేదని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిషన్‌ను ఆశ్రయించింది. దీనిపై విచారణ చేసిన ఎలక్షన్ కమిషన్ ఇద్దరు కాంగ్రెస్ రెబల్ ఎమ్మెల్యేల ఓట్లు చెల్లవని అర్ధరాత్రి తన నిర్ణయాన్ని ప్రకటించింది. అంతకుముందు ఎమ్మెల్యేలు రాఘవ్‌జి పటేల్, భోలా గోహిల్ క్రాస్ ఓటింగ్‌కు పాల్పడినట్లు కాంగ్రెస్ ఆరోపిస్తుంది. ఓటింగ్ వేసే సమయంలో ఆ ఇద్దరు ఎమ్మెల్యేలు ఎవరికి ఓటు వేస్తున్నామనేది చెబుతూ తమ బ్యాలెట్ పేపర్లను బీజేపీ ఏజెంట్‌కు చూపించారని కాంగ్రెస్ ఆరోపించింది. ఇద్దరు ఎమ్మెల్యేలు వేసిన ఓట్లను రద్దు చేయాల్సిందిగా కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. దాంతో కౌంటింగ్ ప్రక్రియ తాత్కాలికంగా నిలిచిపోయింది. ఈ విషయంపై మాట్లాడేందుకు కేంద్రమంత్రులు అరుణ్‌జైట్లీ, రవిశంకర్ ప్రసాద్, నిర్మలా సీతారామన్ ఎన్నికల కమిషన్ కార్యాలయానికి చేరుకున్నారు. దీనిపై ఎన్నికల కమిషన్ అధికారులు ప్రత్యేక సమావేశమై నిర్ణయం తీసుకోనున్నారు. మూడు రాజ్యసభ స్థానాలకు మంగళవారం పోలింగ్ నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ ఎన్నికల్లో బీజేపీ నుంచి ముగ్గురు, కాంగ్రెస్ నుంచి ఒకరు బరిలో ఉన్నారు. బరిలో ఉన్న భాజపా జాతీయ అధ్యక్షుడు అమిత్ షా, కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ విజయం దాదాపు ఖాయమైనట్టే. ఇటీవల కాంగ్రెస్‌ను వీడి భాజపాలో చేరిన బల్వంత్ సిన్హా రాజ్‌పుత్, కాంగ్రెస్ అభ్యర్థి అహ్మద్ పటేల్ మధ్య పోరు ఆసక్తికరంగా మారింది. గుజరాత్ అసెంబ్లీలో మొత్తం 182 మంది సభ్యులుండగా.. 176 మంది ఎమ్మెల్యేలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికల్లో విజయం సాధించాలంటే ఒక్కో అభ్యర్థికి 45ఓట్లు రావాల్సి ఉంది.

రాహుల్ కనబడడం లేదు.. ఆచూకీ తెలిపితే నజరానా

అమేథీలో వెలసిన పోస్టర్లు



అమేథీ : ఏఐసీసీ వైస్ ప్రెసిడెంట్ రాహుల్ గాంధీ కనబడడం లేదని, ఆయన ఆచూకీ తెలిపితే నజరానా అందిస్తామని ఉత్తర ప్రదేశ్‌లోని అమేథీ లోక్‌సభ నియోజకవర్గంలో వెలిసిన పోస్టర్లు కలకలం ఒపుతున్నాయి. గత సార్వత్రిక ఎన్నికల్లో రాహుల్ గాంధీ అమేథీ నియోజకవర్గం నుంచి పోటీకి దిగి గెలిచిన విషయం తెలిసిందే. అయితే, కొన్ని నెలల క్రితం జరిగిన యూపీ అసెంబ్లీ ఎన్నికల్లో సమాజ్‌వాదీ పార్టీతో పొత్తు పెట్టుకుని పోటీకి దిగిన కాంగ్రెస్ పార్టీ ఘోరంగా ఓడిపోయింది. దీంతో రాహుల్ అవమానంగా భావించి అమేథీకి రావడం లేదని అక్కడి వారు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఇలా వినూత్నంగా నిరసన తెలుపుతున్నారు. తమ ఎంపీ రాహుల్ గాంధీ కనబడడం లేదంటూ పోస్టర్లు అంటిస్తున్నారు. రాహుల్ అమేథీకి వచ్చి ఆరు నెలలు అవుతోందని మండిపడుతున్నారు. రాహుల్ తీరు బాగోలేదని, ప్రజలు ఆయన పట్ల అసంతృప్తితో ఉన్నారని కూడా ఆ పోస్టర్లలో రాశారు. తమ ప్రాంతంలో ఎంపీ ల్యాడ్స్ కింద జరగాల్సిన అభివృద్ధి పనులు వేగంగా జరగడం లేదని ఆరోపిస్తున్నారు. ఈ పోస్టర్లను ఆ ప్రాంత ప్రజల పేరిట ఎవరు ముద్రించారో తెలియరాలేదు. కాగా, ఈ పోస్టర్ల వెనుక తమ ప్రత్యర్థి పార్టీ నేతల హస్తం ఉందని కాంగ్రెస్ కార్యకర్తలు ఆరోపిస్తున్నారు.

మోడీ కొత్త వరం

డిగ్రీ చదివే ముస్లిం యువతికి రూ. 51 వేలు



న్యూఢిల్లీ : దేశంలో బాలికా విద్యను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో నరేంద్ర మోడీ నేతృత్వంలోని ఎన్డీయే సర్కార్ మరో కొత్త పథకాన్ని ప్రారంభించనుంది. డిగ్రీ విద్య పూర్తి చేసిన ముస్లిం యువతులకు 'షాదీ షగున్' పేరిట పెళ్లి కానుకగా రూ. 51 వేలను అందించాలని నిర్ణయం తీసుకోనుంది. మౌలానా అజాద్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ (ఎంఏఎఫ్ఈ) స్కాలర్‌షిప్‌లను పొంది విద్యను అభ్యసిస్తున్న ప్రతి ముస్లిం బాలికా ఈ పథకానికి అర్హురాలేనని, మరిన్ని వివరాలు ఎంఏఎఫ్ఈ వెబ్‌సైట్‌లో తెలుసుకోవచ్చని అధికారులు సూచించారు. కాగా, మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వశాఖ నేతృత్వంలోని ఎంఏఎఫ్ఈ ముస్లిం బాలికల్లో ఉన్నత విద్యను ప్రోత్సహిస్తూ, 90 శాతానికి పైగా బాలికలకు ఆర్థిక సాయం చేస్తోంది. కాగా, ప్రస్తుతం ఇంటర్ వరకూ చదివిన ముస్లిం బాలికలకు రూ. 12 వేల చొప్పున స్కాలర్‌షిప్‌లను ఎంఏఎఫ్ఈ అందజేస్తున్న సంగతి తెలిసిందే. ఇక 9, 10వ తరగతి చదువుతున్న బాలికలకు రూ. 10 వేలు అవార్డుగా ఇవ్వాలని కూడా నిర్ణయించినట్టు ఎంఏఎఫ్ఈ కోశాధికారి షకీర్ హుస్సేన్ అన్సారీ వెల్లడించారు. రూ. 51 వేల సాయంపై త్వరలోనే మోడీ స్వయంగా నిర్ణయాన్ని ప్రకటిస్తారని తెలిపారు.

గట్టిగా బదులిస్తాం

భారత్‌పై నోరు పారేసుకున్న పాక్ కొత్త విదేశాంగ శాఖ మంత్రి



ఇస్లామాబాద్ : భారత్‌తో తమ దేశం సత్సంబంధాలు పెంచుకునే విషయంపై పాకిస్తాన్ కొత్త విదేశాంగ శాఖ మంత్రి ఆసిఫ్ స్పందిస్తూ పలు వ్యాఖ్యలు చేశారు. చర్చల ద్వారా పరిష్కారాన్ని కనుగొనేందుకు తమ దేశం సిద్ధమేనని వ్యాఖ్యానించారు. అయితే, తాము కాశ్మీర్ విషయంలో వెనక్కి తగ్గబోమని పేర్కొన్నారు. తాము భారత్‌తో సత్సంబంధాలు కొనసాగించడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ భారత్ ఈ విషయంపై చర్చించేందుకు ముందుకు రావడం లేదని అన్నారు. సింధు నదీ జలాల పంపకంపై భారత్ అనవసర వివాదం తీసుకువస్తోందని ఆయన ఆరోపణలు గుప్పించారు. తాము భారత్‌తో మాత్రమే కాకుండా ఆఫ్గనిస్తాన్‌తోనూ సత్సంబంధాలు కొనసాగించేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పుకొచ్చారు. తమది మెతక దేశమని ఇతరులు భావిస్తే మాత్రం గట్టిగా జవాబు చెబుతామని ఆయన హెచ్చరించారు. తమ దేశంపై ఎలాంటి దాడులు జరిగినా తాము తిప్పికొట్టగలమని చెప్పారు. తమ దేశంపై ఇతరులు చేస్తున్న కుట్రలు ఫలించబోవని అన్నారు. ఆసిఫ్ చేసిన వ్యాఖ్యలను పలువురు అంతర్జాతీయ విశ్లేషకులు మాత్రం తప్పు పట్టుతున్నారు. పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందని, ప్రపంచంలో ఎక్కడ ఉగ్ర దాడి జరిగినా అందుకు సంబంధించిన మూలాలు పాక్‌లోనే ఉంటున్నాయని వారు విమర్శించారు.

భారత ప్రధాన న్యాయమూర్తిగా దీపక్ మిశ్రా




న్యూఢిల్లీ: భారత ప్రధాన న్యాయమూర్తిగా దీపక్ మిశ్రా నియమితులయ్యారు. ఈ నియామకంపై న్యాయశాఖ మంగళవారం సాయంత్రం అధికా రిక ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం భారత ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ జేఎస్ ఖేహర్ పదవీకాలం ఆగస్టు 27తో ముగియనుండటంతో ఆయన స్థానంలో మిశ్రా బాధ్యతలు చేపట్టనున్నారు. ఖేహర్ తర్వాత న్యాయస్థానంలో అత్యంత సీనియర్‌గా ఉన్న జస్టిస్ మిశ్రాను కొలిజియం ప్రధాన న్యాయ మూర్తిగా ఎంపిక చేసిన విషయం తెలిసిందే. మిశ్రా గతంలో ఒడిశా హైకోర్టు లో అడిషనల్ జడ్జిగా, మధ్యప్రదేశ్ హైకోర్టులో జడ్జిగా, ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పని చేశారు. ప్రస్తుతం సుప్రీం కోర్టులో న్యాయమూర్తిగా ఉన్నారు.

దేశంలో ఇదే పెద్ద స్కామ్

నోట్ల రద్దు ఎందుకు జరిగిందో ఇప్పుడు అర్థమైంది

కేంద్రాన్ని నిలదీసిన కపిల్ సిబల్



న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం పెద్ద నోట్ల చలామణీ రద్దును ఎందుకు చేపట్టిందో ఇప్పుడు అర్థమైందని కాంగ్రెస్ పార్టీ మంగళవారం రాజ్యసభలో వ్యాఖ్యానించింది. పార్లమెంటు సమావేశాల సందర్భంగా 500 రూపాయల నోట్లపై పెను దుమారం రేగింది. దేశంలో ఇంత వరకు ఎప్పుడూ లేని విధంగా 500 రూపాయల నోట్లను రెండు డిజైన్లతో పాటు రెండు సైజుల్లో ఎందుకు వినియోగంలోకి తెచ్చారో చెప్పాలని కాంగ్రెస్ పార్టీ కేంద్రాన్ని నిలదీసింది. దేశంలో ఇదే అతిపెద్ద కుంభకోణమని తెలిపింది. పార్టీ కోసం ఒక డిజైన్ 500 రూపాయలను, ప్రజల కోసం మరొక డిజైన్ 500 రూపాయల నోట్లను వినియోగంలోకి తెచ్చారని మండిపడింది. ఈ మేరకు రెండు డిజైన్లు, రెండు సైజులు గల 500 రూపాయల నోట్లను కాంగ్రెస్ సీనియర్ సభ్యుడు కపిల్ సిబల్ సభలో ప్రదర్శించారు. ఇన్నేళ్లలో ఇలాంటి స్కామ్ చేసే ధైర్యం ఎవరూ చేయలేదని ఆయన విమర్శించారు. కపిల్ సిబల్ ఆరోపణలకు తృణమూల్, జేడీయూ మద్దతు తెలుపగా, భారీ స్థాయిలో నోట్లు ముద్రించినప్పుడు ఒకటీ అరా డిజైన్లు, సైజులు మారుతాయని ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీ సమాధానం చెప్పడం మరింత అనుమానాలకు తావిస్తోంది.

అమెరికా సైనిక చర్యకు దిగితే ఇక ఆ దేశం గురించి చరిత్ర పుస్తకాల్లో చదవాల్సిందే



ఉత్తర కొరియా తీవ్ర హెచ్చరికలు

సింగపూర్ : రెండు న్యూక్లియర్ మిస్సైల్స్‌ను ప్రయోగించేసరికి అమెరికా వెన్నులో వణుకు పుట్టిందని ఉత్తర కొరియా విదేశాంగ శాఖ మంత్రి రేయాంగ్ హో అన్నారు. సింగపూర్‌లో జరుగుతున్న ఆసియన్ రిజినల్ ఫోరం సదస్సులో పాల్గొన్న సందర్భంగా రేయాంగ్ హో మీడియాతో మాట్లాడుతూ, తమ దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బ తీసి విజయం సాధించాలని అమెరికా భావిస్తోందని విమర్శించారు. ఐక్యరాజ్య సమితిపై ఒత్తిడి తీసుకువచ్చి, తమ ఎగుమతులపై ఆంక్షలు విధించి, తమను ఏకాకిని చేసినట్టుగా భావిస్తే అమెరికా చారిత్రక తప్పిదం చేసినట్టు అవుతుందని ఆయన హెచ్చరించారు. తాజా ఆంక్షలతో ప్రపంచ దేశాలు అమెరికా చెప్పుచేతల్లో ఉన్నాయని మరోసారి నిరూపితమైందని ఆయన స్పష్టం చేశారు. తమపై ప్రతీకారం కోసం చేయాల్సినవన్నీ చేసిన అమెరికా ముందు మిగిలిన ఏకైక అస్త్రం సైనిక చర్య అని ఆయన తెలిపారు. ఒకవేళ అమెరికా అందుకు సిద్ధపడితే భవిష్యత్‌లో అమెరికా గురించి చరిత్ర పుస్తకాల్లో చదవాల్సిందేనని ఆయన తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. అమెరికా ఆంక్షలకు తాము భయపడే రకం కాదని ఆయన స్పష్టం చేశారు. దీనిపై తదుపరి చర్యలు ఉంటాయని తెలిపిన రేయాంగ్ హో అణ్వాయుధ పరీక్షలు ఆపే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

ప్రపంచకప్ టోర్నీలో ఆడాలన్నది కల

కోచి : 2013 ఐపీఎల్ స్పాట్ ఫిక్సింగ్ కుంభకోణానికి సంబంధించి క్రికెటర్ శ్రీశాంత్‌పై జీవితకాల నిషేధాన్ని ఎత్తివేయాలని కేరళ హైకోర్టు బీసీసీఐని ఆదేశించిన సంగతి తెలిసిందే. కోర్టు తీర్పు పట్ల సంతోషం వ్యక్తం చేసిన శ్రీశాంత్... 2019 ప్రపంచకప్‌లో ఆడాలన్నది తన కల అని తెలిపాడు. ఈ సందర్భంగా శ్రీశాంత్ ఓ ఛానెల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఏమన్నాడంటే... "2019 ప్రపంచకప్ ఆడాలన్నది నా కల. ఇది కష్టమని నాకు తెలుసు. కానీ ఏదో ఒక అద్భుతం జరిగిన నేను ప్రపంచకప్‌లో ఆడతా. అద్భుతాలు జరుగుతాయని నేను నమ్ముతున్నాను. జట్టులో ఇప్పటికే ఫాస్ట్ బౌలర్ల మధ్య పోటీ తీవ్రంగా ఉంది. అయినప్పటికీ నా ప్రయత్నం నేను చేస్తా. నా ప్రతిభ ద్వారా నేను జట్టులో స్థానం దక్కించుకోగలనని భావిస్తున్నా" అని తెలిపాడు. ప్రస్తుతం నా వయసు 34 ఏళ్లు. సచిన్, యూనిస్ ఖాన్, మిస్బా ఉల్ హక్ 40 ఏళ్లు పూర్తయ్యేవరకు క్రికెట్ ఆడారు. వారిని స్ఫూర్తిగా తీసుకుంటా. సుమారు నాలుగేళ్ల పాటు క్రికెట్‌కి దూరంగా గడిపా. పూర్తి ఫిట్‌నెస్ సాధించి తెల్లరంగు జెర్సీ ధరించి టెస్టు క్రికెట్ ఆడాలని ఉంది. నా మొదటి లక్ష్యం కేరళ జట్టు తరఫున రంజీ క్రికెట్‌లో ఆడటం అని శ్రీశాంత్ చెప్పాడు.



కోహ్లీకి, నాకు మధ్య పోలికే లేదు : బాబర్ అజామ్



కరాచీ : భారత క్రికెట్ జట్టు సారథి విరాట్ కోహ్లీకి.. తనకు ఏమాత్రం పోలిక లేదని పాకిస్థాన్ యువ క్రికెటర్ బాబర్ అజామ్ పేర్కొన్నాడు. కోహ్లీ గొప్ప బ్యాట్స్‌మెన్ అనే విషయంలో సందేహం లేదన్న బాబర్... తాను ఇంకా కెరీర్ ప్రారంభంలోనే ఉన్నానని తెలిపాడు. కొద్ది రోజుల క్రితం అజామ్ ఓ క్రీడా ఛానెల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ప్రపంచంలోనే నంబర్ వన్ బ్యాట్స్‌మెన్‌గా ఎదగాలన్నది తన కోరిక అని మనస్సులోని మాటను వెలిబుచ్చాడు. ఇదిలా ఉంటే... సోమవారం ట్విటర్‌లో అజామ్ తన అభిమానులతో స్వయంగా ఛాటింగ్‌లో పాల్గొన్నాడు. ఈ సందర్భంగా ఓ అభిమాని మీ అభిమాన ఆటగాడు ఎవరని అడగ్గా ఏబీ డివిలియర్స్, విరాట్ కోహ్లీ, హషీమ్ ఆమ్లా అని తెలిపాడు. తాను క్రికెట్‌ను ఎంచుకునేందుకు తన అంకులే కారణమని... ఆయనతో కలిసి వీధుల్లో క్రికెట్ ఆడిన సంఘటనలు ఇంకా గుర్తుకున్నాయని ఓ అభిమాని అడిగిన ప్రశ్నకు సమాధానంగా అజామ్ వ్యాఖ్యానించాడు. అనంతరం మరో అభిమాని అజామ్‌ను పాకిస్థాన్ కోహ్లీగా పిలవచ్చా అని అడగ్గా... మా ఇద్దరి మధ్యా పోలికే లేదు. కోహ్లీ గొప్ప బ్యాట్స్‌మన్ అందులో సందేహం లేదు. కాని నేను ఇంకా కెరీర్ ప్రారంభంలోనే ఉన్నాను. పాకిస్థాన్ బాబర్ అజామ్‌గా పిలుపించుకోవడమే నాకు ఇష్టం. అని అజామ్ సమాధానమిచ్చాడు.

'నా మైలురాళ్ల మ్యాచ్ ఆమె చూడలేదు'



కొలంబో : శ్రీలంకలో పర్యటిస్తోన్న టీమిండియా ఆటగాళ్లు... రవిచంద్రన్ అశ్విన్, రహానె సహా పలువురు తమ భార్య, పిల్లలతో కలిసి తెగ ఎంజాయ్ చేస్తున్నారు. అయితే అదే క్రమంలో వారు అధిగమిస్తున్న ప్రత్యేక మైలురాళ్ల సమయంలో పక్కనే వారి కుటుంబ సభ్యులు ఉంటే ఆ ఆనందమే వేరు. కానీ పుజారా విషయంలో ఇలా జరగలేదు. మూడు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా ఇరు జట్ల మధ్య కొలంబోలో జరిగిన రెండో టెస్టు ఆదివారం ముగిసింది. ఈ టెస్టు భారత క్రికెటర్ పుజారాకి ఎంతో ప్రత్యేకమైనదో అందరికీ తెలుసు. (అతనికిది 50వ టెస్టు మ్యాచ్) అంతేకాదు ఈ మ్యాచ్‌లో అతడు శతకం (133)తో రాణించి అందరి ప్రశంసలు కూడా అందుకున్నాడు. ఇంత ప్రత్యేకమైన మ్యాచ్‌ని పుజారా భార్య పూజా స్వయంగా వీక్షించలేదట. ఈ విషయాన్ని పుజారానే స్వయంగా తెలిపాడు. తాజాగా ట్విటర్ ఖాతా ద్వారా పుజారా తన భార్యతో కలిసి దిగిన ఫొటోని అభిమానులతో పంచుకున్నాడు. ఈ సందర్భంగా పుజారా చేసిన కామెంట్ ఏంటంటే... "50వ టెస్టు ఎంతో ప్రత్యేకమైనది. ఈ టెస్టులో శతకం సాధించిన సందర్భంగా నన్ను అభినందించిన వారందరికీ ధన్యవాదాలు. ఈ ఫొటోలో ఉన్న నా భార్య నా 50వ టెస్టును ప్రత్యక్షంగా వీక్షించలేకపోయింది"అని పేర్కొన్నాడు. ఇదే మ్యాచ్‌లో రహానె శతకం సాధించిన సమయంలో గ్యాలరీ నుంచి ప్రత్యక్షంగా మ్యాచ్ వీక్షించిన రహానె భార్య ఎంత సందడి చేసిందో అందరికీ తెలిసిందే. అంతకుముందు గాలెలో జరిగిన తొలి టెస్టు బౌలర్ రవిచంద్రన్ అశ్విన్‌కి 50వ మ్యాచ్ కూడా. ఈ మ్యాచులో అశ్విన్ బ్యాటింగ్, బౌలింగ్ చేసే సమయంలో అతని భార్య, కుమార్తెలు గ్యాలరీ నుంచి ప్రత్యక్షంగా తిలకించారు. అశ్విన్ వికెట్ తీసిన సమయంలో సందడి చేశారు.

జడేజా స్థానంలో అక్షర్ పటేల్

12న పల్లెకేలెలో భారత్-శ్రీలంక మూడో టెస్టు



న్యూఢిల్లీ : మూడు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో భాగంగా భారత్-శ్రీలంక చివరి టెస్టు ఈ నెల 12న పల్లె కెలెలో ప్రారంభం కానుంది. అయితే... ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించినందుకు ఐసీసీ సస్పెన్షన్ విధించడంతో శ్రీలంకతో మూడో టెస్టుకు రవీంద్ర జడేజా దూరమైన సంగతి తెలిసిందే. దీంతో జడేజా స్థానంలో తుది జట్టులో స్థానం ఎవరు దక్కించు కుంటారోనని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో ఓ యువ బౌలర్ పేరు ప్రధానంగా వినిపిస్తోంది. అతడే గుజరాత్‌కి చెందిన అక్షర్ పటేల్. 23 ఏళ్ల ఈ యువ బౌలర్ ఇప్పటికే భారత్ తరఫున 30 వన్డేలు, 7 టీ20లు ఆడాడు. వన్డేల్లో 35 వికెట్లు, టీ20ల్లో 7 వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. టెస్టుల్లో మాత్రం ఇంకా ఆడలేదు. సస్పెన్షన్‌కు గురైన జడేజా స్థానంలో అక్షర్ పటేల్‌ని ఎంచుకోవాలని బీసీసీఐ భావిస్తున్నట్లు సమాచారం. ఇదే జరిగితే అక్షర్ పటేల్ దక్షిణాఫ్రికా పర్యటనను మధ్యలోనే వదిలేసి నేరుగా శ్రీలంక చేరుకోవాల్సి ఉంటుంది. దీంతో హార్దిక్ పాండ్యా తరువాత భారత్ తరఫున టెస్టు క్రికెట్‌లో అరంగేట్రం చేసిన ఆట గాడు అక్షర్ అవుతాడు. భారత్-ఎ జట్టు ఆడుతున్న ముక్కోణపు సిరీస్‌లో భాగంగా ప్రస్తుతం అక్షర్ పటేల్ దక్షిణాఫ్రికాలో పర్యటిస్తున్నాడు. దక్షిణాఫ్రికా పర్యటనలో అక్షర్ 3 మ్యాచ్‌ల్లో 6 వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. ఐపీఎల్‌లో ఈ ఆటగాడు కింగ్స్ ఎలెవన్ పంజాబ్, ముంబై ఇండియన్స్‌కి ప్రాతినిధ్యం వహించిన విషయం తెలిసిందే.

జడేజాకు అభినందనలు : కోహ్లీ

కొలంబో: తాజా ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్‌లో రవీంద్ర జడేజా బౌలర్, ఆల్‌రౌండర్ల జాబితాలో అగ్రస్థానంలో నిలిచిన సంగతి తెలిసిందే. దీంతో జడేజాకు సోషల్ మీడియాలో అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా కోహ్లీ తన ట్విటర్ ద్వారా జడేజాకి అభినందనలు తెలుపుతూ తనదైన శైలిలో ట్వీట్ చేశాడు. జడేజా అర్ధ శతకం, శతకం సాధించినప్పుడు తన బ్యాట్‌ని కత్తిలా తిప్పుతూ మైదానంలో అభిమానులను అలరిస్తుంటాడు. దీన్ని దృష్టిలో పెట్టుకుని కోహ్లీ తాజా టెస్టు ర్యాంకింగ్స్‌లో ఆల్‌రౌండర్ల జాబితాలో అగ్రస్థానంలో నిలిచిన కత్తి మాస్టర్, మిస్టర్ జడేజాకి అభినందనలు. వెల్‌డన్ జడ్డూ. మూడో స్థానంలో నిలిచిన అశ్విన్‌కి అభినందనలు అని కోహ్లీ పేర్కొన్నాడు. శ్రీలంకతో ఈ నెల 12న ప్రారంభంకానున్న చివరి టెస్టుకి జడేజా దూరమైన సంగతి తెలిసిందే.

చెలరేగిన శ్రేయాస్

ముక్కోణపు సిరీస్ భారత్-ఎ వశం



- పరుగుల సునామి సృష్టించిన అయ్యార్
- 140 పరుగులతో అజేయంగా నిలిచి...
- భారత్‌ను విజయ తీరాలకు చేర్చిన వైనం
- 7 వికెట్ల తేడాతో భారత్ ఘన విజయం
- ఫైనల్ మ్యాచ్‌లో సౌతాఫ్రికా చిత్తు, చిత్తు
- మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు శ్రేయాస్‌కే
- మ్యాన్ ఆఫ్ ది సిరీస్ మనీష్ పాండే

జొహన్నెస్‌బర్గ్ : దక్షిణాఫ్రికా వేదికగా ఆఫ్గన్, దక్షిణాఫ్రికా, ఇండియా మధ్య జరుగుతున్న ముక్కోణపు వన్డే సిరీస్‌ను భారత జట్టు కైవసం చేసుకుంది. లీగ్ దశలో పసికూన ఆఫ్ఘనిస్తాన్‌ను చిత్తు చేసి చెరో మూడు మ్యాచ్‌లు గెలిచి సమ ఉజ్జీలుగా నిలిచిన భారత్, దక్షిణాఫ్రికా మంగళవారం నాడు ఫైనల్ మ్యాచ్‌లో తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో భారత్-ఎ జట్టు 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి సగర్వంగా టైటిల్‌ను చేజిక్కించుకుంది. అన్ని విభాగాల్లో తనదైన ఆధిపత్యాన్ని ప్రదర్శించిన భారత్ 46.5 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది.

టాస్ గెలిచి ముందుగా ప్రత్యర్థిని బ్యాటింగ్‌కు ఆహ్వానించిన భారత్ భారీ స్కోరు సాధించకుండా సఫారీలను కట్టడి చేసింది. శార్దూల్ ఠాకూర్ (3/52), సిద్ధార్థ కౌల్ (2/55) దెబ్బకు విలవిల్లాడిన ప్రత్యర్థి సఫారీలు నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 267 పరుగులు చేయగలిగారు. ఆరంభంలో ఓపెనర్ రీజా హెన్రిక్స్ (5)తో పాటు ఫస్ట్ డౌన్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన హెన్రిక్ క్లాసిన్ (6) కూడా సింగిల్ డిజిట్ స్కోరుకే పెవిలియన్ బాట పట్టారు. కాగా మరో ఓపెనర్ హెన్రీ డేవిడ్స్ (20) కొంతసేపు క్రీజ్‌లో నిలిచినా... భారీ స్కోరు సాధించడంలో విఫలమయ్యాడు. ఖయా జోండో (39)కి తోడు మడిలార్డర్‌లో క్రీజ్‌లోకి వచ్చిన ఫర్హాన్ బెహర్డిన్ (101; 114 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లు) అద్భుత శతకం సాధించి సఫారీల స్కోరు 200 మార్క్‌ను దాటేయగలిగాడు. ఆ తరువాత డ్వాయన్ ప్రెటోరిస్ (58) సాధించిన అర్ధ శతకానికి తోడు ఆఖర్లో అరోన్ ఫంగిసో (11), డానె పీటర్సన్ (14) తమవంతు సహకారం అందించడంతో భారత్ స్కోరు 267 పరుగులకు చేరింది.



అనంతరం క్రీజ్‌లోకి వచ్చిన భారత్ ఆరంభంలోనే తడబాటుకు గురైంది. ఓపెనర్లు సంజూ శాంసన్ (12), కరణ్ నాయర్ (4) వికెట్లను కేవలం 12 పరుగుల తేడాతో కోల్పోయిన భారత్ పీకల్లోతు కష్టాల్లో పడింది. కాగా... ఆరో ఓవర్‌లో క్రీజ్‌లోకి వచ్చిన శ్రీయాస్ అయ్యర్ ప్రత్యర్థి బౌలర్లపై కళ్లు చెదిరే షాట్స్‌తో చెలరేగి ఆడాడు. కేవలం 131 బంతుల్లో 11 ఫోర్లు, 4 సిక్స్‌ల సాయంతో 140 పరుగులు సాధించి అజేయంగా నిలిచి తాను ప్రాతినిధ్యం వహిస్తున్న భారత్‌కు సునాయాస విక్టరీ సాధించి పెట్టాడు. అయ్యార్‌కు తోడు విజయ్ శంకర్ (72) అర్ధ శతకంతో చెలరేగి ఆడగా... మనీష్ పాండ్యే (32) నాటౌట్‌గా క్రీజ్‌లో ఉన్నాడు. ఈ నేపథ్యంలో నిర్ణీత 50 ఓవర్లకు గాను 46.5 ఓవర్ల పాటు బ్యాటింగ్ చేసిన భారత్ 3 వికెట్ల నష్టానికి 270 పరుగులు చేసి అద్భుతమైన విజయాన్ని కైవసం చేసుకుంది.

స్కోరు వివరాలు – సౌతాఫ్రికా : హెన్రీ డేవిడ్స్ సి ఠాకూర్ బి కౌల్ 20, రీజా హెన్రిక్స్ సి పంత్ బి కౌల్ 5, హెన్రిచ్ క్లాసెన్ సి పంత్ బి ఠాకూర్ 6, ఖయా జొందో సి కౌల్ బి అక్షర్ పటేల్ 39, ఫర్హానా బెహర్డిన్ నాటౌట్ 101, విల్లెమ్ మల్డర్ రనౌట్ (పాండ్యా/పంత్) 1, డ్వాయన్ ప్రిటోరియస్ సి శాంసన్ బి ఠాకూర్ 58, ఆరోన్ సి నాయర్ బి ఠాకూర్ 11, డాన్ పీటర్సన్ నాటౌట్ 14. ***అదనం-12. మొత్తం : (50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి) 267.***

బౌలింగ్ : శార్దూల్ ఠాకూర్ 10-0-52-3, సిద్ధార్థ్ కౌల్ 9-155-2, బసెల్ థంపీ 7-0-53-0, విజయ్ శంకర్ 4-0-18-0, పటేల్ 10-1-47-1, ఛావల్10-0-42-0.

భారత్ : సంజూ శాంసన్ సి ప్రిటోరియస్ బి జూనియర్ డాలా 12, కరణ్ నాయర్ సి క్లాసెన్ బి జూనియర్ డాలా 4, శ్రీయాస్ అయ్యార్ నాటౌట్ 140, విజయ్ సర్కార్ సి హెన్రీ డేవిడ్ బి ప్రీటోరియస్ 72, మినీష్ పాండ్యే నాటౌట్ 32. ***అదనం-10. మొత్తం : (46.5 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి) 270.***

బౌలింగ్ : డాన్ పీటర్సన్ 8-2-42-0, జూనియర్ డాలా 8-0-49-2, డ్వాయన్ ప్రిటోరియస్ 8-0-51-1, విల్లెమ్ ముల్డర్ 5-0-35-0, అరోన్ ఫంగిసో 9.5-0-41-0, శమ్సీ 8-0-52-0.

టెస్టుల్లో మనమే టాప్

- ఆసీస్‌ను వెనక్కి నెట్టేసిన ఇంగ్లండ్
- మూడోస్థానంలో చోటు కైవసం
- తాజా ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్ జాబితా విడుదల
- ఆల్‌రౌండర్ల జాబితాలో జడేజా నం.1
- అభినందించిన కెప్టెన్ విరాట్



దుబాయ్ : ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్‌లో భారత్ అగ్రస్థానంలో నిలిచింది. తాజాగా విడుదలైన ర్యాంకింగ్స్ జాబితాలో అత్యధికంగా 123 రేటింగ్ పాయింట్లు సొంతం చేసుకున్న భారత్ టాప్‌లో నిలిచింది. కాగా దక్షిణాఫ్రికాతో జరిగిన నాలుగు మ్యాచ్ టెస్టుల సిరీస్‌ని 3-1తో గెలిచిన ఇంగ్లాండ్ ఐసీసీ తాజా ర్యాంకింగ్స్‌లో తన స్థానాన్ని మెరుగుపరుచుకుంది. ఆసీస్‌ను వెనక్కినెట్టి మూడో స్థానానికి ఎగబాకింది. సుమారు 19 ఏళ్ల తర్వాత ఇంగ్లాండ్ స్వదేశంలో దక్షిణాఫ్రికాపై టెస్టు సిరీస్‌ను దక్కించుకుంది. తాజా ర్యాంకింగ్స్‌లో టీమిండియా (123) అగ్రస్థానంలో కొనసాగుతుండగా... దక్షిణాఫ్రికా (110), ఇంగ్లాండ్ (105), ఆసీస్ (100), న్యూజిలాండ్(97) తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నాయి. ప్రస్తుతం భారత్-శ్రీలంక మధ్య మూడు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ కొనసాగుతుంది. మరో టెస్టు మిగిలి ఉండగానే భారత్ 2-0తో సిరీస్‌లో ఆధిక్యం దక్కించుకుంది. చివరి టెస్టులోనూ గెలిస్తే భారత్ ఖాతాలో మరికొన్ని పాయింట్లు వచ్చి చేరుతాయి. ఇప్పటికే రెండో స్థానంలో ఉన్న దక్షిణాఫ్రికాకి అగ్రస్థానంలో ఉన్న భారత్‌కి మధ్య 13 పాయింట్ల వ్యత్యాసం ఉంది. దీంతో కోహ్లీ సేన అగ్రస్థా నానికి ఎలాంటి ఢోకా లేదు. గత రెండేళ్ల కాలంలో టీమిండియా 8 టెస్టు సిరీసుల్లో విజయం సాధించిన సంగతి తెలిసిందే.

ఆల్‌రౌండర్ల జాబితాలో జడేజా టాప్

ఐసీసీ టెస్టు బౌలర్ల జాబితాలో అగ్రస్థానంలో కొనసాగు తోన్న జడేజా మరో అరుదైన ఘనతను అందుకున్నాడు. బంగ్లాదేశ్ ఆటగాడు అల్‌హసన్‌ను వెనక్కినెట్టి ఆల్‌రౌండర్‌గా అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. భారత్-శ్రీలంక మధ్య కొలంబోలో జరిగిన రెండో టెస్టులో జడేజా బ్యాట్, బంతితోనూ రాణించిన సంగతి తెలిసిందే. ఈ టెస్టులో జడేజా 70 పరుగులు సాధించడంతో పాటు 7 వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. దీంతో అతడు ఆల్‌రౌండర్ల జాబితాలో అగ్రస్థానంలో నిలిచాడు. భారత్‌కు చెందిన పలువురు ఆటగాళ్లు తమ ర్యాంకులను మెరుగుపరుచు కున్నారు. బ్యాట్స్‌మెన్లలో పుజారా ఒక మెట్టు పైకెక్కి 3వ స్థానాన్ని దక్కించుకున్నాడు. 132 పరుగులు సాధించిన రహానె 11 స్థానాలు ఎగబాకి ఆరోస్థానంలో నిలిచాడు. కోహ్లీ ర్యాంకులో ఎలాంటి మార్పు లేదు. ఐదో ర్యాంకులోనే కొనసాగుతున్నాడు. కేఎల్ రాహుల్ (11), సాహా (44), రవీంద్ర జడేజా (51) కూడా తమ స్థానాలను మెరుగుపరుచుకున్నారు. బౌలర్ల జాబితాలో జడేజా అగ్రస్థానంలో కొనసాగుతుండగా మరో భారత ఆటగాడు రవిచంద్రన్ అశ్విన్ రెండో ర్యాంకును చేజార్చుకున్నాడు. ఇంగ్లాండ్‌కి చెందిన అండర్సన్ రెండో స్థానంలో నిలువగా అశ్విన్ మూడో ర్యాంకుతో సరిపెట్టుకున్నాడు. మహమ్మద్ షమి(20), ఉమేశ్ యాదవ్(22) తమ స్థానాలను మెరుగుపరుచుకున్నారు. ఆల్‌రౌండర్ల జాబితాలో జడేజా అగ్రస్థానంలో కొనసాగుతుండగా అల్‌హసన్, రవిచంద్రన్ అశ్విన్, మొయిన్ అలీ, బెన్ స్టోక్స్ ఆ తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నారు.

కంగారూల రికార్డును తుడిచేస్తాం : రవిశాస్త్రి



కొలంబో : అంతర్జాతీయ టెస్టు క్రికెట్‌లో వరుస విజయాలు సాధించి అందరి మన్ననలు పొందుతున్న టీమిండియా మరో రికార్డుని బద్దలు కొట్టేందుకు సమాయత్తమవుతోంది. ఇప్పటికే ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్ జాబితాలో అగ్రస్థానంలో ఉన్న టీమిండియా... ఆస్ట్రేలియా పేరిట ఉన్న ఘనమైన రికార్డును అధిగమించడమే తాము లక్ష్యంగా పెట్టుకున్నట్లు జట్టు కోచ్ రవి శాస్త్రి వ్యాఖ్యానించారు. టెస్టుల్లో ఎక్కువసార్లు 600పైగా పరుగులు సాధించడం. టెస్టుల్లో ఆస్ట్రేలియా అత్యధికంగా 32 సార్లు 600.. ఆపై పరుగులు సాధించిన ఏకైక జట్టుగా అగ్రస్థానంలో కొనసాగుతోంది. భారత్ 29 సార్లు ఆ ఘనత సాధించి రెండో స్థానంలో ఉంది. ప్రస్తుతం భారత జట్టు శ్రీలంకలో పర్యటిస్తోన్న సంగతి తెలిసిందే. రెండో టెస్టు అనంతరం కోచ్ రవిశాస్త్రి మాట్లాడుతూ... ఈ విషయాన్ని వెల్లడించారు. అదేమిటంటే... ' 'ఆసీస్ రికార్డును బద్దలు కొట్టడమే టీమిండియా లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుత జట్టే ఆ ఘనతను సాధిస్తుందని నాకు పూర్తి నమ్మకం ఉంది. కానీ, అది ఎప్పుడనేది నేను చెప్పలేను. ఈ ఏడాదో, వచ్చే ఏడాదో.. ఎప్పుడైనా కావొచ్చు. నేను కోచ్‌గా ఉన్న సమయంలోనే ఆ ఘనత సాధిస్తే నాకెంతో సంతోషంగా ఉంటుంది "అని శాస్త్రి తెలిపాడు. గత 18 నెలల కాలంలో జరిగిన టెస్టులను పరిగణనలోకి తీసుకుంటే ఏడు సార్లు 600 పైగా స్కోర్లు నమోదు అయ్యాయి. అందులో ఆరుసార్లు టీమిండియానే ఆ ఘనతను సాధించడం విశేషం.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·